ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM


గుంటూరు fb.com/vaartha

13-4-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 72, పేజీలు : 12 వెల : 6.50


సినిమా షూటింగ్‌లో గాయపడిన సంజయ్‌దత్ 9వ

వచ్చే వారమే బైడెన్, సునాక్ భేటీ

## ఎండ ప్రచండం



### పెరిగిన వడగాడ్పులతో అల్లాడుతున్న జనం

**విజయవాడ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ప్రచండ ఎండలతో బెంబేలెత్తిస్తున్న భానుడు ఉదయం 10 గంటలకే నడిరోడ్డు మీద అవసరం ఉంటేనేగాని ప్రజలు తిరగడంలేదు. రానున్న రోజుల్లో 40 డిగ్రీలు పైన ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉండటంతో బయట ఎండలో తిరిగి ఇంటికి వచ్చి 18 డిగ్రీలు అంతకంటే తక్కువ ఉష్ణోగ్రతలు ఉండే ఏసి గదుల్లోకి వెళ్లవద్దని వైద్యులు సూచిస్తున్నారు. అవకాశంలేని వారు స్నానం చేయడం కూడా సరికాదని, ఉష్ణోగ్రతల హెచ్చుతగ్గులు వడదెబ్బకు గురవుతారని అన్నారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే నీడ లేదా చల్లని ప్రదేశానికి రోగిని తరలించాలని, చల్లని తడి నీటి టవల్‌తో నుదురు, మెడ, శరీరాన్ని తుడిచి వెంటనే ఆసుపత్రికి తరలించాలని, లేత రంగు దుస్తులు ధరించాలని ఉదయం 10 నుండి 3 గంటల లోపు అత్యవసరమైతే తప్పితే ఎండలో తిరగకపోవడం, ఉప్పు కలిపిన నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ లాంటి ద్రావణాలు, నీటి శాతం ఎక్కువ ఉన్న పండ్లు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు తీపికబురు

### ప్రత్యేకంగా 5 సాధారణ సెలవులు

**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది.వారికి ఐదు ప్రత్యేక సాధారణ సెలవులను కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర ప్రభుత్వంలో రెగ్యూలర్ మహిళా ఉద్యోగులకు ప్రత్యేక ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా అదనంగా ఐదు ప్రత్యేక సాధారణ సెలవులు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. ఈ సదుపాయాన్ని తమకు కల్పించాలని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ మహిళా ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగుల సంఘం సిఎం జగన్‌ను కలిసి విజ్ఞప్తి చేసింది. ఇందుకు ≫2

## బాలినేని అలక.. బుజ్జగించిన సిఎం జగన్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కోసం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు నేరుగా వాహనంలో వెళ్లేందుకు బాలినేని ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. వాహనం వదిలేసి హెలిప్యాడ్ వద్దకు నడుచుకుంటూ వెళ్లాలని పోలీసులు చెప్పడంతో మనస్థాపానికి గురైన బాలినేని అక్కడి నుంచి వెను తిరిగి ఒంగోలుకు బయలుదేరారు. జిల్లా ఎస్పీ మలికాగర్గ్, రాష్ట్రమంత్రి ఆదిమూలపు సురేష్ నచ్చచెప్పేందుకు ప్రయత్నించినా వినకుండా వెళ్లారు. అయితే సభాస్థలికి చేరుకున్న ≫2

| సిఎంలు | (రూ. కోట్లలో) |
| --- | --- |
| జగన్ | రూ.510 |
| పెమా ఖండు | రూ.163 |
| పట్నాయక్ | రూ.63 |
| కెసిఆర్ | రూ.23 |
| నితీష్‌కుమార్ | రూ.3 |
| కేజ్రీవాల్ | రూ. 3 |
| ఆదిత్యనాథ్ | రూ.1 |
| విజయన్ | రూ.1 |
| మమత | 15 లక్షలు |

## సంపన్న సిఎంలలో జగన్ టాప్!




### దేశంలో 30 మంది సిఎంల ఆస్తులు వెల్లడించిన ఎడిఆర్

### 30లో 29 మంది కోటీశ్వరులు

### 13 మందిపై క్రిమినల్ కేసులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** దేశంలోని అత్యంత సంపనన్న ముఖ్యమంత్రుల్లో ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నంబర్‌వన్‌స్థానంలో నిలిచారు. ఆయన ఆస్తుల విలువ 510 కోట్లుగా ఉంది. అసోసియేషన్ ≫2

## అగ్రవర్ణ పేద మహిళలకు

# ఇబిసి నేస్తం వరం

### రెండోవిడత మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లోకి జమచేసిన సిఎం జగన్

### మార్కాపురంలో ఘనంగా జరిగిన కార్యక్రమం

### రెండు విడతల్లో 4.39 లక్షల మంది లబ్ధి




బుధవారం మార్కాపురంలో ఇబిసి నేస్తం రెండోవిడతను విడుదల చేస్తున్న సిఎం జగన్

**ఒంగోలు, ప్రభాతవార్త ప్రతినిధి:** అగ్రవర్ణ పేద మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు అమలు చేస్తున్న ఇబిసి నేస్తం వరం లాంటిదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. మార్కాపురం పట్టణంలోని ఎస్‌వీకేపీ కళాశాలలో బుధవారం ఉదయం ఇబిసి నేస్తం రెండో విడత పథకాన్ని డిబిటి ద్వారా బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లోకి నగదును జమ చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అగ్రవర్ణం మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈబీసీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో రెండు విడతల్లో 4.39లక్షల మంది నిరుపేద అక్కచెల్లెమ్మలకు రూ.1257కోట్ల రూపాయలను వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించే ఈబీసీ నేస్తం ద్వారా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుని వారికుటుంబం ఆర్థికంగా నిలదొక్కు కునేందుకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. అగ్ర వర్ణ పేద మహిళలకు పేదరికం నుంచి విముక్తి కలిగించే దిశగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. 46నెలల వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.2.7లక్షల కోట్ల రూపాయలు నగదు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.

ఈ నగదులో అక్కచెల్లెమ్మల కోసమే వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, ఇబిసి నేస్తం వంటి పథకాలకు రూ.1.42వేల కోట్ల రూపాయలు అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు. గత ఏ ప్రభుత్వం చేయని విధంగా మీ బిడ్డ ప్రభుత్వం ఈ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. వైఎస్సార్ పెన్షన్ పథకం కింద 41.7లక్షల మంది లబ్దిదారులకు రూ.40.94కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. అమ్మ ఒడి పథకం కింద 4.40లక్షల మంది తల్లుల ఖాతాల్లోకి రూ.19,674 కోట్ల రూపాయలను జమ చేయడం జరిగిందన్నారు. వైఎస్సార్ ఆసరా పథకంద్వారా రూ.19,178వేల కోట్లను ≫2



## ప్రజలకు చేరవయ్యేందుకే బిజెపిలో చేరా

### -మాజీ సిఎం కిరణ్‌కుమార్

**విజయవాడ, ఏప్రిల్12,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు దగ్గర కాగలననే నమ్మకం కుదిరిన తరువాతనే భారతీయ జనతాపార్టీ (బిజెపి)లో చేరానని మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి స్పష్టంచేసారు.అమరావతి రాజధాని అంశంలో పార్టీ నిర్ణయాలు తన శిరోధార్యమన్నారు. క్షేత్ర స్థాయినుంచి భారతీయ జనతాపార్టీని రాష్ట్రంలో బలపర్చేదిశలో పని చేస్తానన్నారు. ఇందు కోసం పార్టీ ఇచ్చే ప్రతిఆదేశాన్ని పాటిస్తానన్నారు. బిజెపిలో చేరిన తరువాత తొలిసారి రాష్ట్రానికి వచ్చిన ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి గ్రామాల స్థాయిలో బలపడే దిశలో పార్టీ కార్యచరణ చేపట్టిందన్నారు.తాను రాష్ట్ర విభజన తరువాత కాంగ్రెస్‌కు దూరంగా ఉన్నానన్నారు. అయితే కాంగ్రెస్‌వలన పెద్దగా ప్రయోజనం లేదని గుర్తించానన్నారు. ప్రజల మధ్యన నేను ఉండాలా?, లేదా? అని ఆలోచించానన్నారు.కాంగ్రెస్ వల్ల ప్రజలకు చేరువ కాలేనని అర్థంఅయిందన్నారు. రాష్ట్రంలో ≫2

# ముందు నీ రాష్ట్రం సరిదిద్దుకో

### హరీష్‌రావుకు వైఎస్సార్సీ నేతల హెచ్చరిక

### ఎపి గురించి మాట్లాడడానికి హరీష్ ఎవరు?: మంత్రి బొత్స

### ధనిక రాష్ట్రాన్ని నాశనం చేశారు : మంత్రి కారుమూరు

### కెసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటోంది: ఎమ్మెల్సీ అప్పిరెడ్డి




మంత్రి బొత్స సత్యనారాయణ



మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

**అమరావతి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త న్యూస్‌నెట్‌వర్క్ :** ఎపిలో జగన్మోహన్‌రెడ్డి పాలనపై విమర్శలు చేసిన తెలంగాణ మంత్రి హరీష్‌రావుపై వైఎస్సార్సీపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అథోగతి చేసింది చాలక ఇప్పుడు ఆంధ్రపై కన్నేస్తున్నారని వారు విమర్శించారు. ఒకసారి ఆంధ్రకు వస్తే ఇక్కడి పరిపాలన ఎంత జనరంజకంగా ఉందో చూడొస్తామని వారు సూచించారు. ఆంధ్ర వలస కార్మికులు తెలంగాణలో ఓటు హక్కు పొందాలని, ఆంధ్రలో ఉన్న దుర్భర పరిస్థితులు తెలంగాణలో లేవని హరీష్‌రావు వ్యాఖ్యానించారు. ఆంధ్ర తెలంగాణకు భూమికి ఆకాశానికిఉన్న వ్యత్యాసం ఉందని హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలు ఆంధ్రలో అధికారపార్టీలో కాకరేపాయి. మంత్రులు బొత్స సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిలు హరీష్‌రావు వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించారు. దేశంలోనే ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కల్వకుంట కుటుంబం దోచుకుంటోందని, చివరకు అప్పులరాష్ట్రంగా మార్చినఘనత మూటకట్టుకున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో చిన్నపాటి వర్షం కురిస్తే ఇళ్లలోకి నీరు చేరి, ప్రజల జీవితాలు అస్తవ్యస్థం అవుతాయని వారు అన్నారు. అక్కడి పాఠశాలలు, ఆంధ్రలో ఉన్న పాఠశాలల పరిస్థితిని స్వయంగా పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయని వారు చెప్పారు. ముందు తెలంగాణ రాష్ట్రం పరిస్థితులు చక్కదిద్దుకోవాలని వారు సూచించారు. ఏపీ కోసం మాట్లాడటానికి హరీష్‌రావు ఎవరని బొత్స ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌ను ఎలా పాలిస్తున్నామో ఇక్కడి ప్రజలకు తెలుసని, అయినా ఇన్నాళ్ల లేనిది ఇప్పుడెందుకు మాట్లాడుతున్నారని ఆయన నిరసన వ్యక్తం చేశారు. తాము రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా పాలించడంతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నామని బొత్స అన్నారు. హరీష్‌రావు దౌర్భాగ్యపు మాటలు మాట్లాడుతున్నారని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే ఏం చేశారో మీకు తెలియదా అని ప్రశ్నించారు. తెలంగాణలో సంక్షేమ పథకాలకు, ఇక్కడి పథకాలకు ఎంత వ్యత్యాసం ఉందో ఒక్కసారి పరిశీలన జరుపుకోవాలని ఆయన హితవు పలికారు. దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్నామని, ఒకసారి తమ రాష్ట్రానికి వస్తే వాస్తవాలు తెలుస్తాయని ఆయన చెప్పారు. ముందు తెలంగాణ రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి పథంలో తీసుకురావాలన్న అంశంపై దృష్టిసారించాలని హరీష్‌రావుకు ≫2



## ఒక్కరోజులో దాదాపు 8వేల కరోనా కేసులు

### మరో 16 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** దేశంలో కరోనా కేసులు భారీ ఎత్తున నమోదయ్యాయి. ఏడునెలలనాటి గరిష్టసంఖ్యలో బుధవారం కొత్తకేసులు వెలుగులోకి వచ్చాయి. గడచిన 24 గంటల్లో 7830 మందికి కరోనాసోకినట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. 223 రోజుల్లో అత్యధిక సంఖ్యలో తొలిసారి మళ్లీ నమోదయ్యాయి. దీనితో దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 40,215కి చేరింది. అలాగే 16 మంది చనిపోవడంతో మొత్తం మృతుల సంఖ్య 5,31,016కి పెరిగింది. ఢిల్లీ, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఇద్దరేసిచొప్పున మృతిచెందితే గుజరాత్; ≫2



బుధవారం విజయవాడ రోడ్‌షోలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

# అసత్యాలతో ప్రజలను మోసగించిన జగన్

### బెదరిస్తే భయపడం..

### రౌడీయిజం తోకలు కత్తిరిస్తాం

### విజయవాడ పర్యటనలో చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ రాష్ట్ర ప్రజలను అసత్యాలతో మోసం చేసారని విపక్షనేత చంద్రబాబు ఆరోపించారు. రాజకీయాలకు అవసరంలేని వ్యక్తులు ప్రజా జీవితంలోకి వచ్చి పిచ్చివేషాలు వేస్తే చూస్తూ ఊరుకోను అన్నారు.ప్రజాస్వామ్యంలో ఇలాంటి వ్యక్తులు ప్రజా జీవితాలతో ఆడుకోవాలని తమాషాలు చేస్తే తోకలు కత్తిరిస్తానన్నారు.చంద్రబాబు విజయవాడ బుధవారం ఎన్టీఆర్, కృష్ణా జిల్లా పర్యటన నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా ఆయన విజయవాడ తూర్పు నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంలో ఆయన ఇదేం కర్మరా బాబు కార్యక్రమంలో మాట్లాడుతూ సిఎం జగన్‌ను తీవ్రపదజాలంలో విమర్శించారు.ఆయన తెలుగు ప్రజల ముద్దుబిడ్డకాదని క్యాన్సర్‌గడ్డని ఆరోపించారు. రాష్ట్రంలో చివరి సంవత్సరంలో జగన్ పాలన ఉందన్నారు.ఇక తిరిగి అధికారంలోకి రాడన్నారు.ఆయన ఆటలు ఇంకొన్ని నెలలే అని వ్యాఖ్యానించారు.

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సైకో పోవడం ఖాయమన్నారు. రాష్ట్రం నుంచి సైకో పోకపోతే,మనమే రాష్ట్రాన్ని వదిలి పోయే పరిస్థితి నెలకొందన్నారు. ఇల్లు మీది, స్టిక్కర్ సైకోది, మధ్యలో సైకో పెత్తనం ఏంటన్నారు. ఇంటి యాజమానిఅనుమతి లేకుండా ఇంటికి స్టిక్కర్లు అతికించడం అనైతికం,చట్ట వ్యతిరేకమన్నారు. వాలంటీర్లుకు ఇచ్చేది ప్రజాధనం కాదా? అన్నారు.జగన్ తాత ముత్తాతల సొమ్ము తెచ్చి ఇస్తున్నాడా?అని నిలదీసారు. నంగి,నంగిగా జగన్ మాట్లాడి మిమ్మల్ని వలలో వేసుకోవాలన కుంటాడు. జగనే మా నమ్మకం ≫2

## చేనేత కార్మికుడు ఆత్మహత్య

**మదనపల్లెక్రైం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** అప్పుల బాధ తాళలేక చేనేత కార్మికుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్న సంఘటన బుధవారం చోటు చేసుకొంది. పోలీసులు కథనం మేరకు వివరాలిలా వున్నాయి. కలకడ మండలం నడించెర్ల పంచాయితీ ఒడ్డిపల్లెకు చెందిన వెంకటరమణ, రెడ్డమ్మల కుమారుడు వెంకటేశ్వర్లు(31) పదేళ్ల క్రితం మదనపల్లెకు వచ్చి నీరుగట్టువారిపల్లెలో చేనేత కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మగ్గం పనులకు వస్తున్నా అతను రెండు రోజులుగా పనికి వెళ్లలేదు. అతను ≫2

# జగన్ పాలనలో రెడ్లకు అవమానాలే



ముఖాముఖి కార్యక్రమంలో లోకేష్

### రెడ్డి సామాజిక వర్గ ప్రతినిధుల ముఖాముఖిలో లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త బ్యూరో :** వైఎస్ జగన్ పాలనలో రెడ్లకు దక్కింది అవమానాలే. కాంట్రాక్టులుచేసి రెడ్లు ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వచ్చారు. జగన్‌పాలనలో కనీసం రెడ్డి సామాజిక వర్గానికి అపాయింట్ మెంట్ కూడా దక్కడం లేదు. ఎన్నికల్లో వైఎస్ జగన్ సిఎం అయ్యేందుకు రెడ్లు ఎంతో కష్టపడినా వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదు. అన్ని సామాజిక వర్గాలను సమానంగా చూసించి టిడిపి ప్రభుత్వమే. టిడిపి ప్రభుత్వం అధికారంలోకివస్తే రెడ్డి సామాజిక వర్గం కోసం ఏర్పాటు చేసిన రెడ్డి కార్పోరేషన్‌కు దామాషా ప్రకారం నిధులు కేటాయించి అన్ని సంక్షేమ కార్యక్రమాలు వారికి అమలు చేస్తామని, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత లోకేష్ వెల్లడించారు. తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండలంలో యువగళం పాదయాత్రలో భాగంగా తూట్రాలపల్లి గ్రామంలో రెడ్డి సామాజిక వర్గం ప్రతినిధులతో యువనేత నారాలోకేష్ ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి సామాజిక వర్గం ప్రతినిధులు వైఎస్సార్సీ ప్రభుత్వంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించుకున్నారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లా ≫2


బుధవారం న్యూఢిల్లీలో డిఫెన్స్ ఫైనాన్స్‌పై జరిగిన సదస్సులో రక్షణమంత్రి రాజ్‌నాథ్ తదితరులు

# ఇబిసి నేస్తం వరం

ఇవ్వడంజరిగిందన్నారు. తాము అదికారంలోకి రాక ముందు గత ప్రభుత్వం రూ.25,574 కోట్ల అప్పు చెల్లించలేదని, ఈ కారణంగా గ్రూపుల గ్రేడ్ గణణీయంగా పడిపోయిందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగు విడతల్లో సున్నా వడ్డీ పథకం కింద రూ.19,178కోట్ల రూపాయలను ఇవ్వడం జరిగిందన్నారు. వైఎస్సార్ జగనన్న కాలనీల్లో 30లక్షల మందికి ఇళ్లు కట్టించే ప్రక్రియ పూర్తి చేస్తున్నామని, పూర్తయిన ఇళ్ల ముందు సెల్ఫీ దిగడం కాదు, సెల్ఫీ అయిన పేదోడి ఇంటి ముందుకు వచ్చి సెల్ఫీ దిగే అర్హత బాబుకు ఉందా అని ప్రశ్నించారు. ప్రభుత్వపాఠశాలల్లో సీబీఎస్‌సీ సిలబస్‌ను అమలు చేస్తూ ఇంగ్లీష్ బోధనను నిర్వహిస్తున్నామని అన్నారు. పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలన్న ఉద్దేశంతో విద్యాదీవెన, విద్యా వసతి, గోరుముద్ద పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించేందుకు దిశ చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. 1.17కోట్ల మంది మహిళలు దిశ యాప్‌ను సద్వినియోగం చేసుకునే విధంగా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. నామినేటెడ్ పదవుల్లో, ఉద్యోగాల్లో మహిళలకు రూ.50శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. రాష్ట్రంలోని 1.50కోట్ల కుటుంబాల ప్రజల జీవనోపాధి గురించి ఆలోచన చేసి 2.07వేల కోట్లు సంక్షేమ పథకాల గుర్తు చేయడం జరిగిందన్నారు. ఏనాడైనా టిడిపి ఆలోచన చేసిందా అని ప్రశ్నించారు. టిడిపి హయాంలో దోచుకో పంచుకో తినుకో నినాదం సాగిందన్నారు. చంద్రబాబు అబద్ధపు ప్రచారాలు నమ్మవద్దని, ప్రజలను వంచించడమే బాబు నైజం అన్నారు. రాష్ట్రంలోని 53లక్షల రైతు కుటుంబాలకు వైఎస్సార్ భరోసా ఎంతో ఊతమిస్తుందని అన్నారు. ప్రతి రైతన్న కుటుంబాలకు నేరుగా ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.

**అక్టోబరు నాటికివెలుగొండ నీరు ఇస్తాః**

ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి అక్టోబరు నాటికి నీరిస్తామని ప్రజల హర్షధ్వానాల మధ్య స్పష్టం చేశారు. తండ్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన వెలుగొండ ప్రాజెక్టును ఆయన తనయుడిగాపూర్తి చేసి పశ్చిమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో కేవలం రెండు కిలోమీటర్లు కూడా సొరంగ నిర్మాణ పనులు పూర్తి చేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత పదకొండున్నర కిలోమీటర్ల మేరకు టన్నెల్ నిర్మాణ పనులను పూర్తి చేశామన్నారు. మొదటి సొరంగం నిర్మాణ పనులు పూర్తయ్యాయని, రెండో టన్నెల్ పనులు కూడా సెప్టెంబరు నాటికి పూర్తి చేసి ప్రాజెక్టు ద్వారా నీరందించే ప్రక్రియ చేపడతామని అన్నారు. తొలుత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూ.50కోట్లతో చేపట్టనున్న పెద్దచెరువు రిజార్వాయర్ శంకుస్థాపన, మార్కాపురం పట్టణంలో రెండో పైపు లైన్‌నిర్మాణానికి రూ.5.29కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికాగర్గ్, జిల్లా ఇంఛార్జీ మంత్రి మేరుగ నాగార్జున, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, జడ్పీచైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, శాసనమండలి సభ్యులు తూమాటి మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.


సింగరేణి అధికారుల బృందం బుధవారం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించిన దృశ్యం

# మోసగించిన జగన్

అంట, జగనే నమ్మకంకాదు,జగనే మన రాష్ట్రానికి పట్టిన దరిద్రం అన్నారు. జగన్ పోతేనే పిల్లల భవిష్యత్తు అన్నారు. జగన్ అధికారంలో ఉంటే రాష్ట్రానికి అంధకారమే అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయన్నారు.కరెంటు చార్జీలు పంచారు.ఇచ్చేది పది రూపాయిలు, గుంజేది వంద రూపాయలన్నారు.బయటి రాష్ట్రాలు ఎపి పరిస్థితి చూసి జాలి పడుతున్నారన్నారు.తమని తమ పార్టీ నేతలు,కార్యకర్తలను బెదిరిస్తే భయపడమన్నారు. చాలా దీటుగా గట్టిగా బుద్ధి చెబుతామన్నారు. రౌడీ యిజాన్ని తుంగలో తొక్కేస్తానన్నారు. రౌతు కొద్ది గుర్రం మాదిరిగా రాష్ట్రంలో పోలీసుల వైఖరి ఉందన్నారు.ప్రశ్నిస్తే చాలు పోలీసులు కేసులు పెడుతున్నారు.దాడులు చేస్తున్నారన్నారు. మహిళల నేది చూడకుండా అమానుషంగా వ్యవహరిస్తు న్నారన్నారు.పోలీసులు తమ ప్రవర్తనకు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విజయవాడ నగరంలో తమ పార్టీ పట్టుగట్టిగా ఉందన్నారు. ఎంఎల్‌ఏ గద్దె రామ్మోహనరావు ఎవరు పిలిచినా పలుకుతారన్నారు.తన పర్యటనల్లో భారీ పాల్గొంటున్న కార్యకర్తలను చూస్తుంటే మనం గెలిచి తీరతామనే నమ్మకం కలిగిందన్నారు. వైకాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు ఈ రోజు మన పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబు విజయవాడ- బందరురోడ్డు మీద మచిలీపట్టణం వరకు పర్యటన నిర్వహిస్తున్నారు. ఆయనకు పెనమలూరు మాజీ ఎంఎల్‌ఏ బోడే ప్రసాద్ నేతృత్వంలో మహిళలు,పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికారు.పలు చోట్ల ఆయన మాట్లాడుతూ కార్యకర్తలను ఉత్తేజ పరిచారు.

## తీపి కబురు

ఆయన స్పందించి ఆ దిశలో చర్యలు తీసుకుంటామని ఇటీవల ప్రకటించారు. మాట ఇచ్చినట్లుగా సిఎం జగన్ ఆ దిశలో చర్యలకు ఉన్నత అధికారయంత్రాంగాన్ని ఆదేశించారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు అయిదు ప్రత్యేక సాధారణ సెలవులను వర్తింప చేస్తూ ప్రభుత్వం జీవో నెంబరు 39ని జారీ చేసింది. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేసారు.

## బుజ్జగించిన సిఎం జగన్

సిఎంకు విషయం తెలియడంతో ఫోన్ ద్వారా బాలినేనిని బుజ్జ గించినట్లు తెలిసింది. దీంతో సిఎం ప్రసంగిస్తున్న సమయంలో ఒంగోలు బయలుదేరిన బాలినేని తిరిగి సభావేదికపైకి వచ్చారు. సిఎం ప్రసంగం అనంతరం ఇబిసి నేస్తం పథకం ప్రారంభించేందుకు డిపిటి ద్వారా నేరుగా ఖాతలలోకి నొక్కే సమయంలో బాలినేనిని దగ్గరకు లాక్కొని బాలినేని చేతిని తీసుకుని సిఎం బటన్ నొక్కించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# 8వేల కరోనా కేసులు

హర్యానా, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున మృతిచెందారు. కేరళలో ఐదుగురుచొప్పున మృతిచెందారు. దేశంలోప్రస్తుతం కరోనా బాధితులు 4.47 కోట్లకుపైగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. ఒక్కరోజులోనే కేసులు 7946కి పెరిగాయి. గత ఏడాది సెప్టెంబరు ఒకటవ తేదీ ఇదే సంఖ్యలోకేసులు నమోదయ్యాయి. మొత్తం క్రియాశీల కేసులు మొత్తం బాధితుల్లో 0.09శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.72 శాతంగా ఉందని ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది. ఇప్పటివరకూ 4,42,04,771 మంది కోలుకున్నట్లు వెల్లడికాగా మరణాల రేటు మొత్తం కేసుల్లో 1.19 శాతంగా ఉంది. మంత్రిత్వశాఖ అంచనాలప్రకారం ఇప్పటివరకూ 22.0.66 కోట్ల కరోనా టీకాలువేసినట్లు వెల్లడి అయింది. గత 24గంటల్లో 4692 మందికోలుకున్నట్లు తేలింది. రోజువారి పాజిటివిటీరేటు 3.65 శాతం కాగా వారం ప్రాతిపదికనచూస్తే 3.83శాతంగా ఉంది. ఇప్పటివరకూ 92.32 కోట్లమందికి పరీక్షలు నిర్వహించారు. ఒక్కరోజులోనే 2,14,242 మందికి పరీక్షలునిర్వహిస్తే 7830 మందికి వైరస్ పాజిటివ్ వచ్చింది. ఢిల్లీలో కూడా 980 కొత్తకేసులు గడచిన 24 గంటల్లో నమోదయ్యాయి. ఢిల్లీ పాజిటివిటీరేటు 25.98శాతంగా ఉంది. దేశవ్యాప్తంగా కొవిడ్ అప్రమత్తతను తెలియజేస్తూ 35 రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహించారు. దేశంలో మొత్తం 724 జిల్లాల్లో ఈ మాక్‌డ్రిల్ నిర్వహించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది.

# సంపన్న సిఎంలలో జగన్ టాప్!

ఫర్‌ఖడెమొక్రటిక్ రిఫామ్స్ విడుదలచేసిన నివేదికలో దేశవ్యాప్తంగా 30 మంది సిఎంల ఆస్తుల వివరాలను అధ్యయనం చేసి నివేదిక విడుదలచేసింది. ఇపుడున్న 30 మంది ముఖ్యమంత్రుల్లో 29 మంది కోటీశ్వరులేనని వీరిలో వైఎస్‌జగన్ టాప్‌లో ఉంటే పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చివరి స్థానంలో ఉన్నారు. ఆమె ఆస్తులు కేవలం రూ.15 లక్షలే అని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక(ఏడిఆర్), ఎన్ఇ డబ్ల్యులు వెల్లడించాయి. దేశంలోని 30 మంది ముఖ్యమంత్రుల్లో 97శాతం అంటే 29 మంది కోటీశ్వరులున్నారు. ఒక్కొక్క ముఖ్యమంత్రి సగటు ఆస్తి రూ.33.96 కోట్లుగా ఉంది. రూ.510 కోట్లతో జగన్ మొదటిస్థానంలోను, రూ.163 కోట్లతో అరుణాచల్‌ప్రదేశ్‌ముఖ్యమంత్రిపెమా ఖండూ రెండోస్థానంలోను, రూ.63 కోట్లతో ఒడిశాముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ మూడోస్థానంలో ఉన్నారు. ఇక తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆస్థులు రూ.23 కోట్లు అని ఏడిఆర్, ఎన్ఇడబ్ల్యులు వెల్లడించాయి. బెంగాల్ ముఖ్యమంత్రి, టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ఆస్థులు కేవలం 15 లక్షలుమాత్రమేనని తేల్చింది.కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆస్థికోటిరూపాయలు, హర్యానాముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ఆస్థికోటిరూపాయల పైనే ఉందని, ఏడిఆర్,ఎన్ఇడబ్ల్యు నివేదికలు వెల్లడించాయి.బీహార్‌సిఎం నితీష్‌కుమార్ ఆస్తులు రూ.3 కోట్లు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆస్తులు మూడు కోట్లకుపైగా ఉన్నట్లు ఏడిఆర్ వెల్లడించింది. దేశంలోని అత్యంత పెద్దరాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్‌ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆస్తులు కోటిరూపాయలకుపైగా మాత్రమే ఉన్నట్లు ఏడిఆర్ఎన్యీడబ్యులు వెల్లడించాయి. జమ్ముకాశ్మీర్‌కు ప్రస్తుతం ముఖ్యమంత్రి లేకపోవడంవల్ల కేవలం 29 రాష్ట్రాల్లోనే అధ్యయనంచేసారు. ఢిల్లీ,పుదుచ్చేరి రెండు కేంద్రపాలితప్రాంతాలుగా ఉన్న సంగతి తెలిసిందే. 30 మందిలో 13 మంది తమపై క్రిమినల్‌కేసులు కూడా ఉన్నట్లు వెల్లడించారు. వాటిలో హత్య, హత్యాయత్నం, కిడ్నాపింగ్, దౌర్జన్యందాడితో భయభ్రాంతులనుచేయడం వంటికేసులున్నాయి. తీవ్రస్థాయి నేరాలు అంటే ఐదేళ్లకుపైబడి జైలుశిక్ష, బెయిల్‌కు పరిధిలోకి రాని కేసులున్నవారు కూడా ఉన్నారు.

## సరిదిద్దుకో

కారుమూరి హితవు పలికారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ హరీష్‌రావు వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయని ఎద్దేవా చేశారు. అల్లుడు, కూతురు అందరూ కలిసి తెలంగాణను దోచుకుంటున్నారని, ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలుచేసి తాము మాత్రం కోట్లు వెనకేసుకున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణలో ప్రతి పక్షాలను ఎదుర్కొనే దమ్ములేక ఎపి గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. చిన్న చినుకులు పడితేచాలు హైదరాబాద్ నగరంలోని రోడ్లపై పడవల్లో తిరగాల్సిన పరిస్థితి ఉందని ఆయన అన్నారు. లాభాల్లో ఉన్న సింగరేణిని సర్వనాశనం చేశారని, మేము మౌనంగా ఉన్నామని తక్కువ అంచనా వేస్తున్నారని, అది సరికాదని ఎమ్మెల్సీ హెచ్చరించారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:12/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 657498
2nd Prize Rs.7000/- 95902
3rd Prize Rs.3500/-
00167 21224 21430 32000 43417
43707 43854 61747 96866 97001
4th Prize Rs.200/-
0370 0384 0748 1834 2050 5521 6885
9002 9161 9918
5th Prize Rs.100/-
0466 0852 1183 2386 2534 5294 5316
8842 9133 9153
6th Prize Rs.50/-
0170 2371 3799 4823 5883 7538 9199
0188 2660 3812 4912 6032 7637 9252
0290 2680 3907 5006 6292 8000 9441
0483 2739 3968 5058 6412 8127 9624
0492 2757 4128 5088 6645 8207 9652
0998 2876 4199 5308 6911 8228 9715
1266 3046 4216 5347 7011 8313 9857
1502 3256 4221 5459 7021 8373 9965
1618 3260 4238 5473 7065 8411 9976
1816 3278 4270 5486 7175 8490 9991
1892 3293 4488 5502 7249 8633
2029 3305 4491 5548 7252 8646
2074 3327 4546 5552 7412 8701
2075 3592 4638 5688 7458 8768
2084 3750 4791 5880 7534 9160

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 438953
2nd Prize Rs.7000/- 77672
3rd Prize Rs.3500/-
11982 18014 27395 45408 46593
49758 61800 61934 66308 91057
4th Prize Rs.200/-
0331 2745 3282 3503 5896 6388 8836
9069 9384 9677
5th Prize Rs.100/-
1105 1805 1898 3531 6038 6370 6815
7748 9449 9488
6th Prize Rs.50/-
0055 2587 4399 5966 7312 8139 9265
0093 2720 4491 6032 7332 8161 9284
0265 2845 4563 6093 7341 8210 9324
0276 3019 4568 6283 7389 8426 9465
0354 3040 4731 6287 7477 8485 9530
0502 3043 4750 6343 7493 8605 9609
0836 3263 4761 6376 7643 8678 9617
0893 3604 4819 6469 7817 8683 9679
1153 3697 4919 6548 7845 8817 9731
1562 3869 5177 6763 7848 8966 9917
1660 3936 5283 6800 7856 8995
2036 4036 5369 6854 7889 9022
2350 4080 5581 6909 7909 9119
2442 4204 5642 6921 8018 9210
2556 4262 5860 7035 8060 9245

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:12/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 286561
2nd Prize Rs.7000/- 55398
3rd Prize Rs.3500/-
12548 21596 51597 55215 62268
65296 69019 73337 81579 89175
4th Prize Rs.200/-
0262 3229 3441 4305 4618 5872 6406
8006 8303 9251
5th Prize Rs.100/-
0785 1567 1689 3280 4081 4089 4651
6387 7613 9371
6th Prize Rs.50/-
0442 1830 2847 4373 6212 7590 9432
0472 1900 2921 4403 6308 7648 9468
0748 1922 2981 4593 6324 7656 9580
0755 1938 3070 4826 6395 7755 9590
0899 2093 3147 4873 6592 7797 9633
0993 2149 3329 5017 6611 7843 9678
1064 2168 3331 5179 6667 7919 9719
1182 2170 3472 5310 6704 7979 9833
1252 2186 3603 5637 6805 7984 9909
1473 2444 3719 5699 6817 8076 9964
1520 2495 3790 5721 6964 8078
1562 2661 3792 5860 7031 8118
1680 2693 3940 5903 7039 8280
1730 2792 4191 5947 7351 8568
1788 2828 4196 5971 7373 8721

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 168237
2nd Prize Rs.7000/- 88241
3rd Prize Rs.3500/-
06606 19053 27336 42440 48139
58604 61406 68496 68542 92722
4th Prize Rs.200/-
0930 2293 2445 4040 4562 4568 5600
8386 8464 9145
5th Prize Rs.100/-
0105 0355 1447 5827 6926 7458 7781
8757 8802 9176
6th Prize Rs.50/-
0050 1510 3153 4756 6503 7725 9171
0166 1644 3258 4809 6538 7826 9355
0291 1748 3470 4826 6750 8000 9357
0317 1786 3833 4875 7039 8038 9379
0666 1952 3869 4880 7079 8170 9434
0729 2087 4103 4918 7241 8234 9451
0731 2094 4145 4921 7244 8322 9706
0734 2100 4167 4958 7300 8375 9856
0884 2154 4190 5144 7341 8462 9902
1022 2180 4305 5481 7374 8474 9979
1198 2297 4469 5713 7382 8629
1246 2462 4525 5849 7540 8697
1299 2718 4561 6045 7582 8738
1358 2788 4662 6062 7661 8894
1485 3152 4748 6287 7707 9026

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:12/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 656749
2nd Prize Rs.7000/- 22318
3rd Prize Rs.3500/-
10370 12882 27600 39447 43441
44156 74667 75821 82462 85857
4th Prize Rs.200/-
0349 2205 3720 3962 4447 7313 7854
8010 8103 8932
5th Prize Rs.100/-
0264 0836 2789 3259 5502 5974 7299
7453 8204 9006
6th Prize Rs.50/-
0029 1319 3290 4465 5803 7546 9293
0041 1345 3322 4547 5871 7553 9304
0143 1459 3348 4605 5944 7769 9369
0229 1613 3382 4636 6041 7975 9705
0352 1747 3388 4714 6043 7990 9732
0358 2053 3506 4732 6265 8239 9818
0439 2092 3685 4931 6273 8433 9883
0497 2613 3755 4949 6447 8560 9925
0578 2641 3793 5099 6551 8562 9963
0635 2647 3830 5206 6552 8572 9990
0758 2723 3948 5422 6985 8940
0778 2744 4024 5630 7081 8976
0940 3093 4104 5632 7243 8997
0970 3154 4107 5656 7432 9167
1222 3160 4401 5700 7517 9281

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 823572
2nd Prize Rs.7000/- 24074
3rd Prize Rs.3500/-
01300 02247 17154 27932 37451
43362 53616 59113 62525 67794
4th Prize Rs.200/-
0651 1017 2911 3339 3617 4007 4217
6404 9366 9954
5th Prize Rs.100/-
3512 4222 5300 5462 5721 6686 7367
7376 9854 9995
6th Prize Rs.50/-
0114 1166 2343 3817 5018 6677 7905
0227 1194 2512 3934 5115 6926 8165
0291 1240 2539 3938 5151 6945 8635
0421 1348 2794 4033 5248 6969 8670
0445 1436 2885 4118 5378 7010 8773
0464 1485 2891 4153 5385 7226 8985
0479 1508 2944 4289 5507 7230 9165
0513 1563 3090 4315 5710 7246 9167
0597 1651 3156 4513 5718 7424 9241
0676 1714 3235 4514 5895 7502 9901
0850 1878 3396 4643 5924 7567
0874 1888 3435 4671 6332 7574
0922 2174 3503 4694 6409 7758
1095 2286 3540 4791 6558 7780
1147 2321 3758 5015 6588 7826

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:12/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 463263
2nd Prize Rs.7000/- 05615
3rd Prize Rs.3500/-
12216 17831 22423 47029 53620
55289 55642 58775 82654 86319
4th Prize Rs.200/-
0459 0827 1412 4255 5857 6389 6975
8153 8443 8799
5th Prize Rs.100/-
1491 1566 3721 4302 7474 7891 8111
8750 9403 9770
6th Prize Rs.50/-
0009 1329 3305 5663 7016 8304 9415
0110 1366 3893 5811 7273 8391 9509
0185 1638 3931 5817 7409 8411 9522
0318 1943 3972 5909 7451 8485 9550
0538 1995 4086 5925 7496 8519 9590
0547 2009 4114 6002 7503 8537 9608
0559 2097 4173 6022 7518 8771 9638
0668 2180 4427 6032 7755 8846 9657
0981 2562 4434 6263 7942 8874 9777
1002 2689 4799 6316 7944 8902 9849
1100 2878 4850 6459 7957 8952
1210 2886 4932 6564 8029 9000
1259 2977 5062 6646 8265 9119
1288 3055 5181 6692 8271 9342
1319 3086 5404 6976 8291 9387

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 249484
2nd Prize Rs.7000/- 68974
3rd Prize Rs.3500/-
02409 11170 28568 31308 34307
40182 48439 51709 51841 92213
4th Prize Rs.200/-
3682 4874 5604 5896 6274 6912 7304
8608 9105 9574
5th Prize Rs.100/-
0480 1953 4043 4429 5043 5235 9289
9317 9716 9809
6th Prize Rs.50/-
0071 1685 2969 4203 6076 7186 9243
0322 1760 2975 4296 6077 7220 9259
0328 1773 3192 4478 6129 7486 9404
0339 1853 3203 4497 6135 7497 9568
0489 1949 3271 4730 6192 7605 9691
0580 1985 3355 4750 6212 7760 9706
0810 1991 3560 4939 6287 7860 9764
0838 2229 3602 4963 6393 7869 9906
0880 2328 3639 5182 6460 7941 9965
0979 2340 3826 5228 6515 7997 9978
1123 2417 3863 5466 6941 8278
1164 2497 3943 5676 6990 8409
1323 2725 3985 5688 7008 8833
1366 2875 4036 5808 7087 8871
1543 2897 4093 5880 7153 9102

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:12/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 449926
2nd Prize Rs.7000/- 29335
3rd Prize Rs.3500/-
03074 09568 16964 19109 41645
46087 47683 67213 70314 74024
4th Prize Rs.200/-
1870 2001 3356 3843 5620 6462 6679
6945 7345 9573
5th Prize Rs.100/-
0303 0339 1290 2890 5070 5891 7315
9066 9438 9887
6th Prize Rs.50/-
0114 1643 3410 5039 6926 8254 9153
0215 1689 3468 5265 6936 8285 9234
0248 1830 3606 5314 7053 8406 9236
0285 1895 3778 5441 7180 8416 9339
0645 1938 3996 5463 7228 8509 9402
0702 2074 4122 5621 7240 8510 9437
0842 2356 4183 6209 7289 8525 9469
0894 2498 4222 6356 7334 8617 9475
1033 2603 4469 6450 7519 8647 9768
1041 2730 4495 6507 7667 8709 9849
1127 3002 4513 6807 7891 8738
1256 3261 4524 6847 7894 8765
1273 3279 4546 6891 7994 8944
1478 3345 4695 6894 8101 9117
1583 3399 4976 6924 8151 9127

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 558256
2nd Prize Rs.7000/- 38127
3rd Prize Rs.3500/-
07630 21826 23010 23286 40561
51771 57974 63287 81689 99727
4th Prize Rs.200/-
0179 0546 1102 1449 2007 2928 6021
6451 7496 8325
5th Prize Rs.100/-
0201 1228 1286 3202 5206 6256 6543
6694 7268 9174
6th Prize Rs.50/-
0141 1124 2968 3980 5127 7091 8418
0168 1141 2969 4217 5321 7115 8538
0177 1345 2999 4324 5518 7118 8843
0266 1406 3174 4438 5561 7261 9036
0446 1614 3197 4442 5571 7335 9154
0447 1893 3280 4533 5574 7380 9211
0451 1910 3342 4616 5946 7472 9403
0535 2076 3430 4618 5950 7539 9553
0641 2141 3588 4644 6173 7944 9920
0748 2696 3631 4718 6518 7990 9944
0929 2753 3813 4763 6642 8200
1045 2761 3843 4839 6700 8255
1056 2839 3881 4902 6946 8351
1096 2858 3919 4980 7018 8374
1113 2917 3944 5039 7077 8408

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:12/04/23

SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 417942
2nd Prize Rs.7000/- 41535
3rd Prize Rs.3500/-
17420 28502 39644 41959 52711
63528 74134 74348 85602 96219
4th Prize Rs.200/-
0279 0848 2478 3298 3793 3875 7277
8105 9039 9049
5th Prize Rs.100/-
0659 1022 1693 2806 6078 6557 7872
8730 8836 9946
6th Prize Rs.50/-
0123 1691 2862 4344 5135 7001 8596
0266 1803 2898 4404 5258 7157 8605
0280 1954 2953 4530 5501 7275 9028
0379 2033 3063 4626 5523 7299 9054
0424 2077 3120 4694 5903 7451 9243
0705 2105 3287 4723 5995 7561 9314
0740 2163 3312 4761 6102 7578 9645
0937 2211 3333 4779 6338 7624 9708
0939 2520 3457 4790 6517 7767 9793
0983 2579 3560 4799 6518 7931 9847
1165 2633 3829 4856 6596 8156
1261 2766 4015 4972 6668 8201
1396 2795 4028 5006 6785 8238
1471 2804 4187 5054 6829 8290
1510 2857 4313 5069 6896 8574

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 795308
2nd Prize Rs.7000/- 16136
3rd Prize Rs.3500/-
16481 27387 38591 49797 51299
51704 62292 73297 84606 95597
4th Prize Rs.200/-
0109 0588 2539 2923 6695 7965 8044
8304 9269 9928
5th Prize Rs.100/-
0676 0908 1466 3838 4820 5701 7188
9354 9486 9824
6th Prize Rs.50/-
0086 1583 2735 4259 5934 8071 9308
0200 1676 3136 4582 6091 8092 9443
0314 1679 3268 4632 6137 8108 9530
0469 1734 3304 4690 6152 8323 9604
0628 1748 3324 4775 6158 8465 9620
0682 1782 3638 4780 6600 8496 9634
0764 1895 3659 4814 6627 8602 9709
0820 2156 3662 4829 6744 8654 9952
0830 2242 3698 4945 7028 8719 9966
1062 2271 3759 5402 7066 8851 9980
1192 2372 3924 5503 7096 8881
1227 2394 3972 5771 7502 8970
1258 2511 4114 5848 7725 9096
1444 2568 4163 5898 7843 9124
1472 2636 4233 5912 7980 9228

# శాసన పరిషత్ సభ్యులుగా 9మంది ప్రమాణం

**సచివాలయం, ఏప్రిల్12, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్‌కు నూతనంగా ఎంపికైన 9 మంది సభ్యులు బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. వెలగపూడిలోని ఎపి శాసనసభ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర శాసన పరిషత్ అధ్యక్షులు కొయ్యే మోషేన్‌రాజు తొమ్మిది మంది సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. శాసన సభ్యుల కోటాలో ఎన్నికైన మర్రి రాజశేఖర్, చంద్రగిరి ఏసురత్నం, పోతుల సునీత, పివివి సత్యనారాయణ, బొమ్మి ఇజ్రాయిల్, జయమంగళ వెంకటరమణ, కడప-అనంతపురం-కర్నూలు ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నికైన ఎంవీ రామచంద్రారెడ్డి, ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నికైన పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, అనంతపూర్ స్థానిక సంస్థల నియోజకవర్గానికి ఎన్నికైన మంగమ్మ ప్రమాణ స్వీకారం చేశారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న మర్రి రాజశేఖర్

మంత్రులు అంబటి రాంబాబు, కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, శాసన పరిషత్ సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య

అద్దెకు ఉంటున్న గది నుంచి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు గుర్తించి అతను పని చేస్తున్న మగ్గాల యజమానికి సమాచారం ఇచ్చారు. యజమాని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సిఐ మురళీక్రిష్ణ ఆదేశాల మేరకు ఏఎస్ఐ రమణ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

## వారం - వర్జ్యం

13-4-2023 గురువారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
అష్టమి రా.12-16; పూర్వాషాఢ ఉ.09-42
వర్జ్యం సా.05-10 ల 06-39
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

# రెడ్లకు అవమానాలే

దుతూ.. మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి ఎన్టీ రామారావుపైనే పోటీ చేశారు. అయితే మేము జేసి ప్రభాకర్‌రెడ్డిని రాజకీయ ప్రత్యర్థిగానే చూశామని, ఏనాడూ వ్యక్తిగత కక్ష సాధింపులకు పాల్పడలేదన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి నారా చంద్రబాబునాయుడులు కూడా ఏనాడూ వ్యక్తిగత దూషణలకు పోలేదు.జగన్ పాలనలో రెడ్డి సామాజిక వర్గం కూడా బాధతులుగా మారారు. 2019 ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించేందుకు రెడ్లు ఎంతో కష్టపడ్డారు. ఆస్తులు కూడా కోల్పోయారు. కానీ వారికి ఈ ప్రభుత్వంలో న్యాయం జరగలేదని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్పోరేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేశారు. రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేసినా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, మేము అధికారంలోకి వస్తే దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తామని ఆయన వెల్లడించారు. రెడ్డి సామాజిక వర్గంప్రతినిదులంతా టిడిపి హయాంలో ఏం జరిగింది.. వైకాపా హయాంలో ఏం జరిగిందో గమనిచాలన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర పరువును ఏనాడూ దిగజార్చలేదన్నారు. వైఎస్సార్సీ పాలనలో కనీసం గౌరవం దక్కలేదని, రెడ్డి సామాజిక వర్గం బాధపడుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు రెడ్డి సామాజిక వర్గం ప్రతినిధులు టిడిపి అధికారంలోకి వస్తే ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు ఆదారంగా చేసుకుని రెడ్లకు కూడా 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని వైఎస్సార్సీ పాలనలో రెడ్లు బాగా నష్టపోయారని, టిడిపి అధికారంలోకి వచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. అక్రమ కేసులు తొలగించాలని తదితర సమస్యలను విన్నవించుకున్నారు.

# బిజెపిలో చేరా

ప్రస్తుతం ఉన్న పరిస్థితులు తీవ్ర ఆందోళన కలిగించేవిగా ఉన్నాయన్నారు. దాడులు చేసిన సంస్కృతి తాను సిఎంగా ఉన్నప్పుడు లేవన్నారు. ఈ విషయంలో తాను ఏ రాజకీయ పార్టీని విమర్శించడంలేదన్నారు.అన్ని ప్రాంతీయ పార్టీలు ఒకేలా ఉన్నాయన్నారు. తాను బిజెపిలో ఎందుకు చేరానో ఇప్పటికే స్పష్టంగా తెలిపానన్నారు. భారతీయ జనతపార్టీలో తాను ఆ పార్టీ గ్రామాభివృద్ధికి చేపట్టిన, చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితుడినై చేరానన్నారు.ఆరవై సంవత్సరాలు పైన తమ కుటుంబం కాంగ్రెస్‌లోనే కొనసాగించామన్నారు. వివిధ పరిణామాలు వల్ల రాష్ట్ర విభజన వ్యతిరేకించి కాంగ్రెస్‌నుంచి బయటకు వచ్చానని పునరుద్ఘాటించారు. విభజన తరువాత రెండు తెలుగు రాష్ట్రాలకు అనుగుణంగా నడవాలన్నారు. రాజకీయాలకు దూరంగా ఉన్న సమయంలో మళ్లీ కాంగ్రెస్‌లోనే చేరానని పునరుద్ఘాటించారు. నాయకులు నిర్ణయం తీసుకునే ముందు ఆలోచన చేయాలన్నారు. కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి పని చేయాలని చూసానన్నారు. అక్కడ నిర్ణయాలు ఒక్కో రాష్ట్రంలో పార్టీ దెబ్బతీనే పరిస్థితి ఉందన్నారు.తనకు రాహుల్ గాంధీకి మధ్య కొన్ని అంశాలపై చర్చ జరిగిందని గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబం తననాన్న అమర్‌నాథ్‌రెడ్డి సమయం నుంచి కాంగ్రెస్‌లో ఉందన్నారు. కాంగ్రెస్‌కు ఇందిరాగాంధీ సమయంలో ఎదురైన పరిస్థితులను వివరించి,పార్టీని తిరిగి ఎలా అధికారంలోకి తెచ్చారో చెప్పానన్నారు. అయితే తన మాట వినలేదన్నారు. ఆ పార్టీ అగ్రనేతలు తనకు పిసి అధ్యక్షుడు ఇస్తామన్నా, తాను వద్దని చెప్పానన్నారు. నీళ్ల బాటిల్ నుంచి పడకముందే జాగ్రత్తగా ఉండాలన్నారు. కిందపడిన తరువాత మళ్లీ ఆ నీళ్లను సీసాలో పోయలేమన్నారు.ఈ విషయం వాళ్లకు చెప్పామన్నారు.ఐనప్పటికి అందరం కలిసి పనిచేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు శాతం పెంచామన్నారు. కాంగ్రెస్ బలోపేతం అవుతున్న సమయంలో టిడిపితో పొత్తుకు వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేసారు.పార్టీని దారుణంగా దిగజార్చారన్నారు.కాంగ్రెస్ బలోపేతం అవుతున్న అధిష్టానమే టిడిపితో కలిసి పార్టీని బలహీన పర్చిందన్నారు. ఎవరిని అడకుండా, చర్చించకుండా నిర్ణయాలు తీసుకోవడం వల్లే తాను బయటకి వచ్చానని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ పాలన తనకు నచ్చిందన్నారు.ప్రజలకు మంచి చేయాలని తాను బిజెపిలోకి వచ్చానన్నారు.రాజకీయంగా తాను క్రియాశీలకంగా పని చేస్తానన్నారు.

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**వృషభం:** సంతోషంగా గడుపుతారు. ప్రశాంతత లభిస్తుంది.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. కుటుంబ సౌఖ్యం.

**కర్కాటకం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**సింహం:** సామాన్య ధన లాభం. మానసికంగా అలసటకు లోనవుతారు.

**కన్య:** ఆకస్మిక ధన ప్రాప్తి. బంధు, మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు.

**తుల:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ప్రముఖులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**ధనుస్సు:** అదనపు ఆదాయ మార్గాలకై అన్వేషిస్తారు. ఉద్యోగులకు పనివత్తిడి.

**మకరం:** రుణాలు తీరుస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కుంభం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. స్వల్ప ధన లాభం.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో మీదే విజయం. క్రయ-విక్రయాలు సామాన్యం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కళాకారుల 'మొర' వినేదెవరు 'గోవిందా'!

## జీతాలు రాక అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల ఆవేదన




**పభాతవార్తప్రతినిధి-తిరుమల:** "కొండలలో నెల కొన్న కోనేటిరాయుడు వాడు...అంతర్యామి అలసితి సొలసితి....అలర చంచలమైన ఆత్మలందుండ నీ యలవాటు చేసే నీ ఉయ్యాల...హరినామము కడు ఆనందకరము"వంటి ఆధ్యాత్మిక సంకీర్తనలతో సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామిని మెప్పించిన తొలి తెలుగువాగ్గేయకారుడు "తాళ్ళపాక అన్నమాచార్య పేరుతో నెలకొల్పిన ప్రాజెక్టు" కళాకారులు చాలీచాలని జీతంతో కొట్టు మిట్టాడుతున్నారు. ఏళ్లతరబడి ఆ దేవదేవునిపై భక్తివిశ్వాసాలతో కళాకారులు సేవలందిస్తున్నా నెలనెలా చెల్లించాల్సిన అరకొర జీతాలు కూడా సక్రమంగా ఇవ్వకపోతుండటంతో మా మొర వినే దెవరు "గోవిందా"అంటూ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత మూడునెలలుగా ప్రాజెక్టు కళాకారులకు జీతాలు లేవని వాపోతున్నారు. కనీస సదుపాయాలు కూడా నోచుకోలేక పోతున్నామని అంతర్మథనం చెందుతు న్నారు. తమ కన్నీటిగాథలపై అధికారులకు మొర పెట్టుకుంటే తమ ఉనికికే ప్రమాదకరంగా మారు తుందని చెబుతున్నారు. కడపజిల్లా తాళ్ళపాకకు చెందిన తొలి తెలుగువాగ్గేయకారుడు అన్నమాచా ర్యులు కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిపై 32వేల సంకీర్తనలు రచించారు. కాలిబాటన నడచుకుంటూ శేషాచలాన్ని అధిరోహించి స్వామిసన్నిధికి చేరాడు. అంతటి మహానుభావుడు తాళ్ళపాక అన్నమాచార్య పేరున 1978లో తిరుపతిలో అన్నమాచార్యప్రాజెక్టును తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాటు చేసింది. తత్త్వం.. మహత్యం.. మధురభక్తి శరణాగతి విషయాలు తెలియజేసేలా కళాకారులు ముందుకు వచ్చారు. అన్నమాచార్యరచించిన 32వేల సంకీర్త నలలో కొన్నిటిని కళాకారులు నేటికీ దేశవ్యాప్తంగా అనేకఆధ్యాత్మిక భక్తికార్యక్రమాల్లో వీనుల సొంపుగా ఆలపించి ప్రజల మన్ననలు అందుకుం టున్నారు. సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తి సంకీర్తనలు ఆలపించే కళాకారుల అవసరం టిటిడి ధార్మిక ప్రాజెక్టు,అన్నమాచార్య ప్రాజెక్టుకు ఉంది. గత మూడు దశాబ్దాలుగా ఈ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సుమారు 350మంది కళాకారులు పనిచేస్తున్నారు. ఈ కళాకారులను ఏ+,ఏ,బి,సి గ్రేడ్‌లుగా విభజించి కార్యక్రమాలకు పంపుతారు. ఒక్కో కళాకారునికి నెలకు 15ప్రోగ్రామ్‌లు కేటాయిస్తే ఒక్కో ప్రోగ్రామ్‌కు రవాణాభత్యంతో కలిపి 1,430రూపాయలు లెక్కన 16వేల రూపాయల నుండి 25వేల రూపాయల వరకు జీతం చెల్లిస్తారు. ఏ కళాకారుడికైనా నెలకు 15 ప్రోగ్రామ్‌లు తక్కువ చేస్తే 10వేల రూపాయలు కూడా చేతికి అందదు. అలాంటిది చాలీచాలని జీతా లకు పనిచేస్తున్న కళాకారులకు గత మూడు నెల లుగా జీతాలు చెల్లించడంలేదనే ఆవేదన వ్యక్తం చేశారు.గత ఆరుసంవత్సరాల నుంచి కళాకారులకు జీతాలు పెంచిన దాఖలాలు కూడా లేవు. తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న ఆల యాల్లో జరిగే ప్రతి కార్యక్రమంలోనూ, ఆలయాల్లో నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాల్లోనూ, తెప్పోత్స వాలు, వసంతోత్సవాల్లో అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనలు మాధుర్యంగా ఆలపించడం, హరికథ తదితర ప్రోగ్రామ్‌లుఇస్తుంటారు. చిత్తూరు జిల్లా వెలుపలకు వెళ్ళే కళాకారులకు చెల్లించే టిఎ, డిఏ అలవెన్స్‌లు చాలా తక్కువని చెబుతున్నారు. ఇప్పటికే పలు దఫాలుగా అన్నమాచార్యప్రాజెక్టు కళాకారులు సమస్యలపై పాలకమండలికి, టిటిడి అధికారులకు మొరవినిపించారు. అయినా తమ బాధ అర్థంచేసుకోవడం లేదని ఆవేదన వెలిబుస్తు న్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల దుస్థి తిని మానవతా దృక్పథంతో పరిశీలించి ప్రోగ్రా మ్స్‌కు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పిం చాలని కళాకారుల వైపు రాయలసీమ పోరాట సమితికన్వీనర్ పి.నవీన్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కళాకారులు ప్రోగ్రామ్స్ చేయడానికి కూడా సౌకర్యాలు లేక వెళ్లడానికి ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు.



## జూన్ 15లోపు శ్రీనివాససేతు
# అందుబాటులోకి తేవాలి

### మేనెలాఖరుకు ప్రాజెక్టు పనులు పూర్తికావాలి: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 12 ప్రభాతవార్తప్రతినిధి:** దేవ దేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుంచి తిరుమలకు వచ్చే యాత్రికుల సౌకర్యార్థం తిరుపతినగరంలో నిర్మాణంలో ఉన్న "శ్రీనివాస సేతు" ఫ్లయిఓవర్ (సీతకోకచిలుక నమూనాలో) పనులు మేనెలాఖరుకు పూర్తిచేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశా లిచ్చారు. ఈ పనులు పూర్తయితే జూన్ 15వ తేదీలోపు వాహనదారులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ధేశం చేశారు.

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి లక్షమంది కిపైగా రోజువారీగా వస్తున్న యాత్రికుల సౌకర్యార్థం దాదాపు684కోట్ల రూపాయలు బడ్జెట్‌తో సుమారు 6కిలోమీటర్ల పొడవున ఈ వారధి పనులు చేపడు తున్న విషయం విదితమే. ఈ పనులు ఇప్పటికే మొదటి దశ, రెండవదశ పూర్తయ్యి యాత్రికులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. మూడోదశ పనులు సాగుతున్నాయి.

ఈపనుల పురోగతిపై బుధవారం తిరుపతి టిటిడి పరిపాలన భవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి జెఇఒలు సదా భార్గవి,వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, తిరుపతి నగరపాలక కమిషనర్ హరిత, ఎస్ఇ మోహన్, స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చంద్రమౌళి, ఆప్కాన్‌సంస్థ ప్రతి నిధులతో సమీక్షించారు.

శ్రీనివాససేతు ఫ్లైఓవర్ మూడవదశ పనులు ఇంకా సాగుతున్నాయి. నిత్యం వేలాదిమంది యాత్రికు లతో కిటకిటలాడే రైల్వేస్టేషన్, ఆర్టీసి బస్టాండ్ వద్ద నుంచి రేణిగుంట వెళ్లే మార్గంలో, తిరుచానూరు వైపు వెళ్లే మార్గంలో శ్రీనివాససేతు పనులు జరుగు తున్నాయి. ఈపనుల పురోగతిపై ఇఒ ధర్మారెడ్డి సమీక్షించారు.

ప్రాజెక్టు పనులు మొత్తం పూర్తిచేసి జూన్ 15నాటికి భక్తులకు అందుబాటులోకి తేవాలన్నారు. రోడ్ల మధ్యలో మీడియన్స్ అభివృద్ధికోసం అవసరమైన స్థలాన్ని వెంటనే కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైల్వేఓవర్ బ్రిడ్జి వద్ద గ్రిడ్డర్స్ పనులను త్వరగా చేపట్టాలని సూచించారు. ఇప్పటికీ పూర్తయిన 92శాతం పనుల పురోగతిని 15వతేదీ టిటిడి పాలకమండలి సమావేశంలో సమాచారం తెలిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.



రాజగోపురం వద్ద మంత్రికి స్వాగతం పలుకుతున్న అధికారులు

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న
## మంత్రి ఉషాశ్రీచరణ్

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్ 12 , ప్రభాతవార్త:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను బుధవారం నాడు మహిళ అభివృద్ధి, చిన్నపిల్లల సంక్షేమశాఖ మంత్రి కె.వి.ఉషాశ్రీచరణ్ కుటుంబ సమేతంగా శ్రీశైలంకు చేరుకున్నారు. ఆలయ దర్శనార్థం చేరు కున్న వారికి రాజగోపురం వద్ద సహాయ కార్య నిర్వహణాధికారులు, మొహన్, హరిదాసు, అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం రత్నగర్భగణపతిస్వామి వారిని దర్శించుకున్నారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయా లను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు,వేదపండింతులు వేదశీర్వాచనాలు వల్లించి తీర్థప్రసాదాలను అందజేసారు.తదుపరి ఇఒ లవన్న శేషవస్త్రలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## భారతదేశ ప్రజాస్వామ్య దిక్సూచి బాబాసాహెబ్ అంబేద్కర్



సభలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వల్లవన్

### రాజ్యాంగ హక్కుల సాధనలో ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం అవసరం

### ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వల్లవన్

### ఎఎన్‌యులో డా॥అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్12, ప్రభాతవార్త:** ఆధునిక భారత ప్రజాస్వామ్య దిక్సూచిగా భారతరత్న డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ నిలిచారని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్. కరికాల్ వల్లవన్ పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సెంటర్ ఫర్ డా॥అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ 132వ ముందస్తు జయంతి వేడుకలు అట్టహాసంగాజరిగాయి. వేడుకలకు ముఖ్యఅతిధిగా కీలకోపన్యాసం చేసిన కరికాల్ వలివేన్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా వెలుగొందుతున్న అంబేద్కర్‌ను ఒక వర్గానికి కేటాయించకూడదన్నారు. ఆయన అందరివాడ న్నారు. ఆయన రాసిన రాజ్యాంగం నేడు ప్రపంచ వ్యాప్తంగా అందరి మన్ననలు పొందుతుందన్నారు. రాజ్యాంగ పీఠికలో పొందుపర్చిన విధంగా ప్రతీ ఒక్కరికి సామాజిక ప్రజాస్వామ్యం, రాజకీయ స్వాతంత్ర్యం, ఆర్థిక సమానత్వం, సమన్యాయం దక్కినపుడే అంబేద్కర్ ఆశించిన సమసమాజ స్థాపన సాధ్య మౌతుందన్నారు. పీఠికను నేటితరం యువత అధ్యయనం చేయాలని సూచిం చారు. దేశ భవిష్యత్ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువత చేతుల్లో ఉందని సామాజిక స్వేచ్ఛా, ప్రజాస్వామ్యంకై నడుంబిగించాలని తద్వార సామాజిక మార్పుకు నాంది పలకాలని పేర్కొన్నారు. గౌరవఅతిధిగా పాల్గొన్న వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్‌ను అధ్యయనం చేస్తే దేశాన్ని, ప్రపంచాన్ని అధ్యయనం చేసినట్లేనని అన్నారు. ప్రత్యేకవక్తగా పాల్గొన్న మద్రాస్ యూనివర్సిటీ ఇంగ్లీష్ విభాగం ప్రొఫెసర్ ఎస్.ఆర్మ్‌స్ట్రాంగ్ మాట్లా డుతూ అంబేద్కర్ ఆశించిన ఆధునిక భారత సమాజస్థాపనకు విద్య ఒక్కటే ఆయుధమన్నారు.

ముఖ్యంగా అంబేద్కర్ ఆశించిన హిందూకోడ్ బిల్ నేటికి కార్యరూపం దాల్చలేదన్నారు. కులం, మతం, వర్గం, వర్ణంలేని సమాజాన్ని స్థాపించడంలో నేటితరం చొరవ చూపాలన్నారు. ఈ వేడుకల్లో రెక్టార్ ఆచార్య వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఓఎస్‌డి సునీత, ప్రిన్సిపాల్స్ స్వరూపరాణి, గంగాధరరావు, సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, డీన్‌లు, సిడిసి డీన్ మధుబాబు, సిడిఇ డైరెక్టర్ బట్టు నాగరాజు, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥కనపర్తి అబ్రహాం లింకన్‌లు ప్రసంగించారు. అంబేద్కర్ చైర్ నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, డిబేట్ పోటీల విజేతలకు బహుమతులు అందచేశారు.



## ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు రూ.10 లక్షలు విరాళం

**తిరుమల,ఏప్రిల్ 12 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు దాతలు విరాళాలందిస్తూనే ఉన్నారు. బుధవారం ఉదయం భువనేశ్వర్‌కు చెందిన శివం కాండెవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు 10లక్షల రూపాయలు విరాళం అందిం చారు. ఈ విరాళాలడిడిని ప్రతినిధి వై.రాఘవేంద్ర టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.

## డిఎస్సీ98 అభ్యర్థులకు న్యాయం చేయాలి

### సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేసిన ఇరువురు అభ్యర్థులు



**మంగళగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** డీఎస్సీ 98 అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ ఆ బ్యాచ్‌కు చెందిన ఇరువురు అభ్యర్థులు సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేసిన ఘటన గుంటూరు జిల్లా మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకానిలో బుధవారం చోటుచేసుకుంది. పులివెందులకు చెందిన రమేష్,నెల్లూరు జిల్లాకు చెందిన శ్రీనివాస్ అనే ఇద్దరు డిఎస్సీ అభ్యర్థులు సెల్‌టవర్ ఎక్కి నిరసన చేపట్టారు.గత అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ టీచర్లు 5887మందికి ఉద్యోగాలు ఇస్తున్నట్లు ప్రకటించారు.కానీ ఈనెల 7వ తేదిన 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ టీచర్ల షెడ్యూల్,కౌన్సిలింగ్ తేదీల్లో 4072ఉద్యోగాలు మాత్రమే ప్రకటించారు.దీంతో దాదాపు 1800 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు రానిపరిస్థితి నెల కొంది. గత ఏడాది జూన్ నెల 17వ తేదిన సర్టిఫి కేట్లు పరిశీలన పూర్తి చేసుకున్న 6852మందిలో ప్రతి ఒక్క అభ్యర్థికి ఉద్యోగం ఇస్తానన్న సిఎం జగన్మోహనరెడ్డి చివరకు 4072పోస్టులు కేటా యించారు. కడపలో 540అభ్యర్థులకుగాను 172 మందికి,కర్నూల్‌లో 579మందికిగాను 209 మందికి, గుంటూరులో 700మందికిగాను 229 మందికి,కృష్ణాజిల్లాలో 480మందికిగాను 196 మందికి, ప్రకాశంలో 730 మందికిగాను 165 మందికి, నెల్లూరులో 440మందికిగాను 239 మందికి, ఈస్ట్ గోదావరిలో 486మందికిగాను 285 మందికి,వెస్ట్ గోదావరి 437మందికి గాను 254మంది అభ్యర్థులను ఎంపిక చేశారు.దీంతో 2853మంది ఉద్యోగ అవకాశాలు కోల్పోయారు. మాటిచ్చి మడమ తిప్పని సీఎం జగన్ ఇలా కొందరి అభ్యర్థులను తొలగించడాన్ని 1998 డిఎస్సీ క్వాలి ఫైడ్ అభ్యర్థులు జీర్ణించుకోలేకపోతున్నారు. అప్పటి నుండి సీఎం జగన్మోహనరెడ్డికి పలుమార్లు విన్నవిం చినా ఫలితం లేకుండా పోయింది.ఈ నేపథ్యంలో నిరసనచేపట్టి అయినా తమ సమస్యను పరిష్కరిం చుకోవాలనే ఉద్దేశ్యంతో పులివెం దులకు చెందిన రమేష్,నెల్లూరుకు చెందిన శ్రీనివాస్ అనే ఇరువురు అభ్యర్థులు బుధవారం చినకాకాని వద్ద ఉన్న సెల్ టవర్ పైకి ఎక్కి ముఖ్యమంత్రి జగనో మ్హనరెడ్డి ఫ్లెక్సీని చేతబట్టుకొని నిరసనకు దిగారు.రోస్టర్ పద్దతి ప్రకారం పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థు లను ఎంపిక చేయాలని,ఆర్డర్ ఆఫ్ మెరిట్‌వల్ల ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ వర్గాలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు.

## 2024 ఎన్నికల్లో రిజర్వుడ్ స్థానాల్లో మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### రాయలసీమ జెఏసి డిమాండ్



**తిరుపతి,ఏప్రిల్ 12 ప్రభాతవార్తప్రతినిధి:** దళితులకు కేటాయించిన రిజర్వుడ్ స్థానాల్లో మాదిగలకు ప్రాధాన్యతనివ్వాలని రాయలసీమ మాదిగ రాజకీయ జెఏసి అధ్యక్షుడు పిసి స్వామి డిమాండ్ చేశారు. తిరుపతిలోని అంబేద్కర్ భవన్‌లో బుధవారం జరిగిన రాయలసీమ జెఏసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులలోని అన్ని కులాలకు రాజకీయాలలో సముచిత ప్రాధాన్యత కల్పించాలని అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేశారు. దళితుల సమగ్ర అభివృద్ధి జరిగినపుడే అంబేద్కర్ ఆశయం నెరవేరుతుందని చెప్పారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మాదిగలకు ఏమాత్రం ప్రాధాన్యతలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో అన్ని పార్టీలు జిల్లాలో ఉన్న 3 అసెంబ్లీ, 2లోక్‌సభ స్థానాలలో మాల సామాజిక వర్గానికి టిక్కెట్లు ఇచ్చారని తెలిపారు. దీంతో తమ వర్గానికి మొండి చేయి చూపారని అన్నారు. 2024 ఎన్నికల్లో తమ వర్గానికి కనీసం ఒక ఎమ్మెల్యే, ఒక లోక్‌సభ స్థానం కేటాయించాలని పిసి స్వామి కోరారు. రాయలసీమ జిల్లాల్లో 10 ఎమ్మెల్యే, రెండు లోక్‌సభ స్థానాలు ఉన్నాయని చెప్పారు. ఇందులో తమ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఇద్దరు మాత్రమే ఉన్నారని తెలిపారు. ఈ సారి రాయలసీమలోని రిజర్వుడు స్థానాలలో సగం తమ వర్గానికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. తమ వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించిన పార్టీలకే తాము ఓట్లు వేస్తామని స్పష్టంగా చెప్పారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు వైసి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి టి.దాసు, నల్లారి బాబు, బి.కుమార్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.నాగలక్ష్మి



**విజయనగరం, ఏప్రిల్12 (ప్రభాత వార్త) :** జిల్లా కలెక్టర్‌గా ఎస్.నాగలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీకాంత్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. కలెక్టర్‌గా తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం నాగలక్ష్మికి జిల్లా అధికారులు, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు, ఎన్‌జీఓలు, వివిధ శాఖల సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

**సమన్వయంతో ముందుకు వెళ్తాం :**
ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని సమన్వయంతో పని చేసి, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామ న్నారు. తమను నేరుగా కలిసి సమస్యలు ఏవైనా చెప్పుకోవచ్చని సూచించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపేందుకు ప్రతీ ఒక్కరూ సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

## అర్ధనారీశ్వరాలయ పరిసరాలు ఆధ్యాత్మిక
# వనంలా మారాలి: ఎమ్మెల్యే బియ్యపు



అర్ధనారీశ్వరాలయం ఆవరణలో నక్షత్రవనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పురాతన కాలంలో వెలసిన ప్రతి ఆలయాన్ని ఓ ఆధ్మాత్మిక దివ్యక్షేత్రంగా మార్చాలని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అధికారులను సూచించారు. బుధవారం ఆయన ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుతో కలసి పట్టణానికి సమీపంలోని స్వర్ణముఖి నదీ తీరాన వెలసిన అర్ధనారీశ్వరాలయాన్ని సందర్శించారు.

**పురాతన ఆలయం అభివృద్ధికి చర్యలు:**
శ్రీకాళహస్తి దేవస్థానంకు ఉత్తరాన వెలసిన దివ్యక్షేత్రం పూడి విశాలా పురం.ఇక్కడ స్వర్ణముఖి నదీ తీరాన అర్ధనారీశ్వరాలయం వెలసింది. ఇక్కడి ఆలయంలో స్వయంభువుగా వెలసిన దివ్యాలయంలో స్వామి అమ్మవార్ల విగ్రహం రెండు రంగుల్లో వెలసింది. ఈ ఆలయానికి పూర్వం నుంచి నిర్వహణకు మడిమాన్యాలును ఈ ప్రాంతాలను పరిపాలించినరాజులు ఏర్పాటు చేసారు. నదీ తీరాన వెలసిన ఈ దివ్యక్షేత్రంలోని స్వామి అమ్మవార్లను పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు దర్శించుకొని పూజలుజరిపించుకునే వారు. అయితే గత నాలుగేళ్లుగా స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి ప్రతి రోజూ స్వామి అమ్మవార్లను దర్శించుకునేవారు. దర్శనంతో పాటు ఆలయాభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటు న్నారు. మొదటిదశగా నాయుడుపేట: తిరుపతి ప్రధానరహదారి నుంచి చక్కటి రోడ్డును నిర్మింపజే సారు. దాంతో ఆలయానికి భక్తుల సంఖ్యతో పాటు ఈ దారిన వెళ్లే వారు కూడా దర్శనం చేసుకుంటు న్నారు. నదీ తీరాన ఉన్న ఈ ఆలయాన్ని ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారి చేసారు. అయితే ఈ ఆలయాన్ని తొలగించటానికి వీల్లేదని స్థానిక భక్తులు పట్టుబట్టి ఎంఎల్ఏ దృష్టికి తెచ్చారు. ఆయన అధికారులతో చర్చించారు. అభివృద్ధికి పూనుకున్నారు.

**నవగ్రహాలు, నక్షత్రవనం**
స్వర్ణముఖి నదీ తీరాన వెలసిన అర్ధనారీశ్వరా లయం అభివృద్ధికి సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయాధికారులు, ఇరిగేషన్ అధికారులకు కలసి పర్యటించారు. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న దృష్ట్యా ఒక సారికి 200 నుంచి 300 మంది భక్తులు కూర్చొని అభిషేకాలు తిలకించే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మండపాలను నిర్మించాలని సూచించారు. కాగా ఆలయాన్ని విస్తృతం చేయటానికి సంబంధించి మ్యాపింగ్‌ను చూసి స్థలం సేకరించాలని అధికారు లకు ఆదేశించారు. అలాగే ఆలయం పరిసరాల్లో 'దేవతా మూర్తుల' వృక్షాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయం పరిసరాల్లో సప్త గోశాలను ఏర్పాటు చేసి దానికి స్థలాన్ని కూడా పరిశీలించి శ్రీకాళహస్తీశ్వరాలయం చేపట్టాలని ఆదేశించారు.

**నక్షత్రవనాన్ని ప్రారంభించిన ఎంఎల్ఏ:**
ఇక్కడ ఏర్పాటు చేసిన నక్షత్రవనానికి, నవగ్రహాల చెట్ల పేర్లను తెలిపే విధంగాసూచిక బోర్డులను ఎంఎల్ఏ ప్రారంభించారు. ఈ బోర్డుల ఏర్పాటులో ఇరిగేషన్ ఇఇ మదనగోపాల్, దేవస్థానం ఇఇ మురళీధర్‌రెడ్డి,ఇంజనీరింగ్ విభాగానికి చెందిన శ్రీనివాసులురెడ్డి, శోభారాణి, ప్రసాద్, స్తపతి కుమార్, పాలకమండలి సభ్యులు పసల సుమతి, పసల రమణయ్య, పసల కుమారస్వామి, పులి రామచంద్రయ్య, నరసింహులు, రమేష్, రవి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం హైవే ప్రసాదం కౌంటర్‌లో ..
# ఇద్దరు ఉద్యోగులు సస్పెన్షన్

### ఇఒ ఆజాద్ ఉత్తర్వులు జారీ



**అన్నవరం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** అన్నవరం దేవస్థానంలో ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఇఒ ఆజాద్ ఆర్డర్ జారీ చేశారు. హైవే ప్రసాదం కౌంటర్‌లో డ్యూటీ చేస్తున్న సుబ్బారావు విధులకు సరిగ్గా హాజరు కాకుండా వేరే వ్యక్తితో డ్యూటీ చేస్తున్నాడు. ఇలా విధులకు నిర్లక్ష్యం చేసిన సుబ్బారావును సస్పెండ్ చేశారు. అక్కడ కౌంటర్‌లో మరో ఉద్యోగి చలపతి ప్రసాదం విక్రయం నగదు సకాలంలో జమచేయని కారణంగా సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఇదే హైవే ప్రసాదం కౌంటర్‌లో అవకతవకలకు పాల్పడిన మరో వ్యక్తిని 15 రోజులు క్రితం సస్పెండ్ చేసినట్లు తెలిసింది. ఏది ఏమైనా ఈ సస్పెండ్లు పర్వం ఆలయ ఉద్యోగుల్లో వణుకు పుడుతోంది. పాలన ప్రక్షాళన పట్ల భక్తులు, పలువురు గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వార్త

తన ఆర్థికస్థితిని మించి జీవించేవాడు ఆటుపోట్లకు గురవుతాడు.

-అడిసన్

# ఆర్భాటమే తప్ప ఆరాటమేది?

మాతృభాషను సంరక్షించుకోవాల్సిన అవసరం,ఆవశ్యకత గురించి అందరు పెద్దలు పదేపదే చెబుతూనే ఉంటారు.అమ్మ భాషలోని ఆత్మీయత, ఆనందం మరెందులోనూ లభించదనే విషయం తెలియనివారు లేరు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో భాషలకు లిపి లేకపోవడం, విద్యా రూపంలో అందించే ప్రయత్నాలు చేయకపోవడంతో కాలగర్భంలో కలిసిపోతున్నాయి. రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన తెలుగుభాష పరిస్థితి కూడా అంత ఆశాజనకంగా లేదు. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్శీ, ఉర్దూ, పోర్చుగీస్, ఆంగ్లంతోసహా అనేక భాషల ప్రభావాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగు ప్రస్తుతం నిరాదరణకు లోనవుతున్నదేమోననిపిస్తున్నది. మాతృభాష అయిన తెలుగుపై రెండు రాష్ట్రాల్లోనూ పాలకులకు అభిమానం, ప్రేమ, వాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకు ఉన్న ప్రాముఖ్యతను చాటి చెప్పేందుకు ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ప్రపంచ మహాసభల గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. భాషకోసం ఒక మహాసభను ఏర్పాటు చేయడం దేశంలోనూ మొదటిసారిగా 1975లో తెలుగుకోసమే ప్రారంభమైంది. ఆ తర్వాతనే పొరుగునున్న తమిళులు తమ భాష కోసం సభలు ఏర్పాటు చేయడం ఆరంభించారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2017 తెలుగు మహాసభలను పెద్దఎత్తున నిర్వహించింది. ఇదంతా తెలుగు భాషపై ఉన్న మక్కువను చాటేందుకు తెలుగువెలుగులను నలుదిశలా వ్యాప్తి చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలే. మరొకపక్క తెలుగురాష్ట్రాల్లోనూ క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులోపడి తెలుగుకు అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం.తెలుగుభాషకు జరుగుతున్న ద్రోహం, అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందుల గూర్చి పరిశీలిస్తే ఆవేదన కలగకతప్పదు. ఇదంతా పరాయిప్రభువులో మరెవరో చేస్తున్నది కాదు. ఉభయ రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారినమాట వాస్తవమే కావచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు,తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారున్నారు. అభివృద్ధివైపు పరుగులీడాల్సిందే. అందుకు అనుకూలమైన, అవసరమైన భాష నేర్చుకోవాల్సిందే. అన్యభాషలను ద్వేషించమని చెప్పడం లేదు. కానీ మాతృభాషపై అభిమానాన్ని పెంచుకోవడం తప్పుకాదు. మాతృభాషగా విశేషస్థానాన్ని కలిగిన తెలుగును బలిపెట్టి మరోభాషకు అగ్రతాంబూలం ఇవ్వడం క్షమించరాని నేరం. ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాల్లో అధికశాతం దేశాలు ఉన్నత విద్యతోసహా సాంకేతిక విద్యతోపాటు అన్ని తమతమ మాతృభాషల్లోనే బోధన చేస్తున్నారు. సాంకేతిక శాస్త్రం, వైద్యవిద్యశాస్త్రంతోపాటు అన్నీ తమతమ భాషల్లో తర్జుమా చేసుకుంటున్నారు. కానీ భారత్‌లో ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ఆంగ్లభాష మోజులో పడి తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. ఇంగ్లీషు చదివించడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరిపాటి అయింది.ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది పాలకులనే. తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలుచేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. పేరుకు అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేశారు. రెండు రాష్ట్రాల్లో ఏర్పడిన తర్వాత రెండు అధికార భాషా సంఘాలు ఏర్పడ్డాయి. ఏదోనామమాత్రపు అధికారాలు తప్ప కనీసం కార్యాలయాల్లో తెలుగును అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారాలనైనా కట్టబెట్టలేదు. గతంలో పనిచేసిన అధికారభాషా సంఘం అధ్యక్షులు జిల్లాల్లో పర్యటించి ఏమేరకు అమలు చేస్తున్నారో, చేయకపోతే ఎందుకు చేయలేదంటూ సమీక్షలు,సమావేశాలు పెట్టి అధికారులకు నోటీసులు ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి కూడా లేదు. అవి అలంకారప్రాయంగా తయారైపోయాయి. ఇక ఎట్టకేలకు దశాబ్దాల పోరాటం తర్వాత తెలుగుభాషకు ప్రాచీనహోదా వచ్చింది. తెలుగుభాషాభిమానులు న్యాయస్థానాలను ఆశ్రయించి పొరుగునున్న తమిళనాడులో తమిళ భాష గుర్తింపుపొందిన తర్వాత కొన్నేళ్లకు కానీ తెలుగుకు ప్రాచీన హోదా లభించలేదు. వాస్తవంగా చూస్తే తెలుగు భాషకు సుదీర్ఘచరిత్ర ఉంది. క్రీ.పూ కూడా తెలుగుజాతి ఉన్నట్లు ఆధారాలు స్పష్టంగా ఉన్నాయి. క్రీ.పూ రెండు వందల సంవత్సరాల నుంచి తెలుగు ఉనికినిచాటే ఎన్నో శాసనాలున్నాయని మన పరిశోధకుల వాదన.ఆంధ్రప్రదేశ్‌లోని కడపజిల్లా, కులమల్ల, ఎర్రగుడిపాడువద్ద లభించిన శాసనాలు క్రీ.శ 575కు సంబంధించినవి. వీటిని చోళవంశానికి చెందిన రాజు ఎరికల్ ముదిరాజ్ ధనుంజయుడు చెక్కించారని చరిత్ర చెబుతున్నది. అంతకుముందు శాతవాహన రాజుహాలుడు క్రీ.శ ఒకటో శతాబ్దంలో సేకరించిన గాథా, సప్తశతిలోఎన్నో తెలుగుపదాలున్నట్లు చరిత్రకారులు స్పష్టం చేస్తు న్నారు. అలాగే తెలంగాణలోని ఆదిలాబాద్,కరీంనగర్, వరంగల్ తదితర జిల్లాల్లో ఎన్నో ఆధారాలు లభించాయి. ఏ కోణంలో చూసినా తెలుగు భాషకు రెండువేల ఏళ్లకుపైగా చరిత్రఉన్నట్లు తెలుస్తున్నది. మాతృభాష పరిరక్షణ కు ఇంటినుంచే శ్రీకారం చుట్టాలి. ఆ తర్వాత బడిలో, గుడిలో ప్రాధాన్యత పెంచాలి. అందుకు పార్టీలకు అతీ తంగా నేతలు త్రికరణ శుద్ధిగా కృషిజరగాలి. అన్నింటికంటే ముందుగా ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తే సామాన్యులకు ఎంతో మేలవుతుంది.

# దక్షిణ రాష్ట్రాలపై ఉత్తరాది కుట్ర

**పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గకుండా ఉండేందుకు దక్షిణాది రాష్ట్రాలంతా ఒక్కటై కేంద్రంతో పోరాడాల్సిన అవశ్యకత ఏర్పడింది. పోరాడకుంటే ఉత్తరాది పార్టీ ఆధిపత్యం కలిగిన కేంద్ర ప్రభుత్వం వినిపించుకునే పరిస్థితి లేదు. నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమించినట్లు ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడినట్లు ప్రత్యేక కార్యాచరణను రూపొందించుకోవాల్సిన అవసరమున్నది. దీనికోసం ముందుగా ప్రాంతీయపార్టీలను బతికించుకోవాల్సిన అవసరమున్నది. దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ఉత్తరాది పార్టీలు పాగావేస్తే హైకమాండ్ అంటూ ఇక్కడి నేతలు నోరువిప్పే అవకాశముండదు. అందుకు ప్రధాన జాతీయ పార్టీలను సమాన దూరంలో ఉంచుతూ ప్రాంతీయపార్టీలను ఆదరించాల్సిన అవసరమున్నది. అప్పుడేకేంద్రాన్ని ప్రశ్నించే, నిలదీసే అవకాశముంటుంది.**


ఫిరోజ్‌ఖాన్

నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై చూపుతున్న వివక్ష స్పష్టంగా అర్థమవుతున్నది. దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి చెల్లిస్తున్న పన్నుల్లో 20 నుంచి 50 శాతం మాత్రమే తిరిగి పొందుతుండగా, అదే బీహార్, యూపి వంటి ఉత్తరాది రాష్ట్రాలు తాము చెల్లించిన పన్నుల్లో ఐదు నుంచి పదిహేనురెట్లు ఎక్కువగా పొందుతున్నాయి. ఈ అన్యాయంపై దక్షిణాది రాష్ట్రాలు గళమెత్తుతున్నా, కేంద్రంలో పట్టించుకునే వారు లేరు. అయితే ఇప్పుడు ఆ గళాన్ని కూడా అణచివేసే కుట్ర జరుగుతున్నది. 2026లో జరిగే పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించే ప్రమాదముంది. 2011 లేదా 2021 జనాభా లెక్కల పునర్విభజన జరిగితే సీట్లసంఖ్య 888 నుంచి వెయ్యి వరకు పెరగొచ్చు. అయితే ఈ ప్రక్రియలో ఉత్తరాది రాష్ట్రాలు ఎంతో లాభపడుతుండగా, దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదమున్నది.ఈ అన్యాయాన్ని ఎలా సరిచేస్తామో చెప్పేందుకు సైతం కేంద్రం సిద్ధంకావడం లేదు. జనాభా నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించి, అభివృద్ధిలో దూసుకెళ్లడమే దక్షిణాది రాష్ట్రాలకు శిక్షగా మారుతున్నది. దేశంలో ప్రస్తుతం 545 పార్లమెంటు నియోజకవర్గాలు (లోక్‌సభ) ఉన్నాయి. వీటిలో 543 మంది ప్రత్యక్షంగా ఎన్నికల ద్వారా లోక్‌సభలో అడుగుపెడతారు. అయితే 1951-52లో దేశ జనాభా 36కోట్లు. అప్పుడు లోక్‌సభ సీట్లు 489. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగిన 1971లో దేశజనాభా 54 కోట్లు.అప్పుడు సీట్ల సంఖ్యను 545కు పెంచారు. 1976లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం జోరుగా సాగుతున్నది. తాము జనాభాను నియంత్రిస్తే లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గే ప్రమాదముందని అప్పట్లోనే దక్షిణాది రాష్ట్రాలు అనుమానం వ్యక్తం చేశాయి. దీంతో 1976లో ఎమర్జెన్సీ సమయంలో లోక్‌సభ సీట్లసంఖ్యకు మరో 25ఏళ్లపాటు 1971 జనాభాలెక్కలనే పరిగణనలోకి తీసుకోవాలని 42వ రాజ్యాంగ సవరణ చేశారు. 2001లో నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉన్నా అప్పట్లో ప్రధానిగా ఉన్నా వాజ్‌పేయి 84వ రాజ్యాంగ సవరణ చేశారు. లోక్‌సభ స్థానాల సంఖ్యనుపెంచకుండా పునర్ వ్యవస్థీకరణచేశారు. కొన్ని జనరల్ స్థానాలను ఎస్సీ,ఎస్టీ వర్గాలకు కేటాయించి వారి ప్రాతినిధ్యం పెంచారు. లోక్‌సభ సీట్ల సంఖ్య పెంపు అంశాన్ని 2026కి వాయిదా వేశారు. దీంతో మరోసారి అధికారంలోకి వస్తే 2026లో ఎలాగైనా నియోజకవర్గాలను పునర్విభజించాలని బిజెపి భావిస్తున్నది.కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వచ్చినా ఆ పని చేయక తప్పే పరిస్థితులులేవు. ప్రస్తుతం 2011 సెన్సెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కరోనా కారణంగా 2021 జనగణనను వాయిదా వేశారు. నియోజకవర్గాల పునర్విభజనకు ఇంకా మూడేళ్ల సమయం ఉన్నందున 2021లో చేపట్టాల్సిన జనగణనను పూర్తి చేసి నియోజకవర్గాలను పునర్విభజిస్తారా? లేదా 2011 డేటాను పరిగణనలోకి తీసుకొని పునర్విభజన చేస్తారా అనేది అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్నపార్టీ నిర్ణయం తీసుకోనున్నది. ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం సీట్లసంఖ్య 80, పునర్విభజనతో ఆ రాష్ట్రంలో సీట్లసంఖ్య 160కిపైగా పెరిగే అవకాశముంది. అంటే సీట్ల సంఖ్య దాదాపు రెట్టింపు అవుతుంది. ఆ రాష్ట్ర ప్రాతినిధ్యం 14.7 శాతం నుంచి 16 శాతానికి పెరుగుతుంది. రాజస్థాన్‌లో ప్రస్తుతం 25 ఎంపి సీట్లు ఉండగా, అవికూడా 52కి పెరుగుతాయని అంచనా. ఇక్కడకూడా సీట్లు రెట్టింపు అవుతున్నాయి. అలాగే బీహార్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లోసీట్లు కూడా గణనీయంగా పెరిగే అవకాశాలున్నాయి. తెలంగాణ లోక్‌సభ సీట్ల సంఖ్య 17 నుంచి 39కి పెరిగే అవకాశముంది. దీనిద్వారా పార్లమెంటులో తెలంగాణ ప్రాతినిధ్యం 3.1శాతం నుంచి 3.3 శాతానికి చేరుకుంటుంది. అదే ఆంధ్రప్రదేశ్‌ను తీసుకుంటే సీట్లసంఖ్య 25నుంచి 52కు పెరుగుతుండగా ఎపి వాటామాత్రం 4.6 శాతంనుంచి 4.3 శాతానికి పడిపోయింది.



తమిళనాడులో 28శాతం సీట్లు పెరగనుండగా కేరళలో కేవలం ఒక్క శాతం మాత్రమే సీట్లు పెరిగే అవకాశం ఉంది. ఇలా అయితే పార్లమెంటులో తమిళనాడు ప్రాతినిధ్యం 7.2 శాతం నుంచి 6.4 శాతానికి, కేరళ ప్రాతినిధ్యం3.7శాతం నుంచి 2.9 శాతానికి పడిపోతుంది. 1967లో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టినప్పుడు దక్షిణ భారత రాష్ట్రాలు కొన్ని లోక్‌సభ స్థానాలను కోల్పోయాయి. 1962లో తీసుకొచ్చిన నియోజకవర్గాల పునర్విభజన చట్టం కింద లోక్‌సభ స్థానాల సంఖ్య 505 నుంచి 502కి పెరిగింది. అయితే సభలో తమిళనాడు స్థానాలసంఖ్యను 41నుంచి 39కి తగ్గించారు. ఉమ్మడి ఎపి సీట్లు కూడా 43 నుంచి 41కి తగ్గాయి.(1977లో 42కి పెరిగాయి).విభిన్న ప్రాంతాలు,రాష్ట్రాలు ఉన్న మన దేశంలో సభ్యుల సంఖ్య పెంచడంలో ఏమాత్రం తేడావచ్చినా రాజకీయంగా తీవ్ర గందరగోళానికి దారితీస్తుంది.జనాభా తక్కువ ఉన్న రాష్ట్రాలు పార్లమెంటులో తమ ప్రాతినిధ్యం తగ్గడానికి ఏమాత్రంఒప్పుకోవు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల సీట్లసంఖ్యపరంగా చాలా నష్టపోతాయి.అంతేకాకుండా బిజెపి, కాంగ్రెస్ వంటి పార్టీలు బలంగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో సీట్లు పెరుగుతాయి. దీంతో కేవలం నాలుగైదు రాష్ట్రాల్లో సత్తా చాటగలిగిన పార్టీలు కేంద్రంలో అధికారాన్ని చేజిక్కించుకునే అవకాశాలున్నాయి. సమాఖ్యవ్యవస్థ కలిగిన భారతదేశంలో పన్నులవ్యవస్థ అటు కేంద్రం, ఇటు రాష్ట్రం రెండింటి చేతిలో ఉంది. జిఎస్టీ అనంతరం ఏ పన్ను అయినా సగం నేరుగా కేంద్రానికి వెళ్లనుంది. పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గితే రాబోయే రోజుల్లో దక్షిణాది నుంచి కేంద్రానికి వెళ్లిన ఆ డబ్బులు ఇక తిరిగిరాకపోవచ్చనే భయం దక్షిణాది రాష్ట్రాల నుంచి వ్యక్తమవుతున్నది.అంతేకాకుండా దేశంలో మొదటి నుంచి ఉత్తరాది ఆధిపత్యమే ఎక్కువ. ఇప్పటికే జాతీయ భాష అంటూ హిందీని నెత్తిన రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. హిందీరాని వారిని అంటే దక్షిణాది వారిని దేశంలో రెండో తరగతి పౌరులుగా చూస్తున్నారనే విమర్శలు ఎప్పటి నుంచో ఉన్నాయి. పార్లమెంటులో దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గితే కేంద్రం నుంచి ఇలాంటి ఒత్తిళ్లు మరింత పెరిగే ప్రమాదముంది. దక్షిణాది రాష్ట్రాలకు చెందిన సీట్లతో అవసరం లేకుండా ఉత్తరాది వారే ప్రధానికావచ్చు. దక్షిణరాష్ట్రాల ప్రజల నిరసనలకు, వినతులకు విలువిచ్చే అవకాశముండదు. 2026లో లేటెస్ట్ సెన్సెస్ ప్రకారం నియోజకవర్గాల విభజన జరిగితే దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం శాశ్వతం అయ్యే ప్రమాదముంది. ఇది రాజకీయంగా, భాష, సంస్కృతిపరంగా, నిధులపంపకం. ఇలా అన్ని రంగాల్లో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుంది. నియోజకవర్గాల పునర్విభజనకు ముందు కేంద్ర ప్రభుత్వం చాలా కసరత్తు చేయాల్సిన అవసరమున్నదని రాజకీయ విశ్లేషకులు, మేధావులు అభిప్రాయపడుతున్నారు. ముందుగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలని పేర్కొంటున్నారు. ప్రజాభిప్రాయాన్ని సేకరించాకే, దానికి అనుగుణంగా నియోజకవర్గాల పునర్విభజనకు ముందడుగులు వేయాల్సి ఉన్నది. అంతేకాకుండా తమిళనాడులో గతంలో నియోజకవర్గాలను తగ్గించడంపై మద్రాస్ హైకోర్టు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు పంపింది. రాష్ట్రాలకు ప్రాతినిధ్యం పునరుద్ధరించాలని, లేకుంటే తగిన ద్రవ్య పరిహారం చెల్లించాలని స్పష్టం చేసింది. లేదా సీట్ల సంఖ్య తగ్గినా రెండు రాష్ట్రాలకు అధిక రాజ్యసభ స్థానాలను ఇవ్వడం ద్వారా ఆ నష్టం ఎందుకు పూడ్చకూడదని ప్రశ్నించింది. జనాభా మార్పుతో సంబంధం లేకుండా అదే సంఖ్యలో లోక్‌సభ నియోజకవర్గాలను ప్రకటించేందుకు అవసరమైతే రాజ్యాంగంలోని 81వ అధికరణను సవరించడానికి వీలుందోలేదో కేంద్రం పరిశీలించాలని సూచించింది. మద్రాస్ హైకోర్టుతోపాటు రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్న పరిష్కార మార్గాలను కేంద్రం పరిగణనలోకి తీసుకుంటే బాగుంటుంది. అంతేకాకుండా ప్రత్యేక కమిటీవేసి అన్నిరాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి ఆ తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన గురించి ఆలోచిస్తే అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం లభించే అవకాశముంటుంది. పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గకుండా ఉండేందుకు దక్షిణాది రాష్ట్రాలంతా ఒక్కటై కేంద్రంతో పోరాడాల్సిన అవశ్యకత ఏర్పడింది. పోరాడకుంటే ఉత్తరాది పార్టీ ఆధిపత్యం కలిగిన కేంద్ర ప్రభుత్వం వినిపించుకునే పరిస్థితి లేదు. నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమించినట్లు ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడినట్లు ప్రత్యేక కార్యాచరణను రూపొందించుకోవాల్సిన అవసరమున్నది. దీనికోసం ముందుగా ప్రాంతీయపార్టీలను బతికించుకోవాల్సిన అవసరమున్నది. దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ఉత్తరాది పార్టీలు పాగా వేస్తే హైకమాండ్ అంటూ ఇక్కడి నేతలు నోరువిప్పే అవకాశముండదు. అందుకు ప్రధాన జాతీయ పార్టీలను సమాన దూరంలో ఉంచుతూ ప్రాంతీయపార్టీలను ఆదరించాల్సిన అవసరమున్నది.అప్పుడేకేంద్రాన్ని ప్రశ్నించే,నిలదీసే అవకాశముంటుంది. ఉద్యమాలను నిర్మించేందుకు ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన అవశ్యకత ఉన్నది. లేకుంటే భారతదేశంలో దక్షిణాది ప్రజలు రెండో శ్రేణిపౌరులుగా మిగిలిపోయే ప్రమాదముంది.●


> గుణానికి మనకంటే ఎక్కువ వాళ్లతోనూ, ధనానికి మనకంటే తక్కువ వాళ్లతోనూ పోల్చుకోవాలి.


మాతృశ్రీ అనసూయాదేవి

> గడ్డిపోచలోని గాంభీర్యాన్నిగాని, పుష్పంలోని సౌందర్యాన్ని గాని తిరిగి తీసుకురాలేము. అందుకే ఆవేదన అనవసరం.


వర్డ్స్‌వర్త్

# ప్రజావాక్కు



## పెరిగిన పులుల సంఖ్య

**ఇటీవల** ప్రధానమంత్రి దేశంలోని పులుల గణాంకాలను విడుదల చేశారు. దేశంలో ఐదేళ్ల క్రితం 2,226గా ఉన్న పులుల సంఖ్య 3,167కు పెరిగింది. జీవ వైవిధ్యాన్ని కాపాడడంలో పర్యావరణాన్ని పరిరక్షించడంలో జంతుజాలం ఎనలేని ప్రాధాన్యతను కలిగిఉంది. పులుల సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ద్వారా పులుల సంఖ్య పెరిగిందనడంలో సందేహం లేదు. అయితే యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించిన పడమటి కనుమలలో పులుల సంఖ్య 981 నుంచి 824కితగ్గడం ఆందోళన కలిగిస్తుంది. దేశంలో పులుల సంఖ్య పెరగడానికి టైగర్ ప్రాజెక్టు పథకం ఎంతగానో దోహదం చేసింది. ప్రపంచంలోని పులులలో 70 శాతం మనదేశంలోనే ఉండడం సంతోషకరమే అయినా వేటగాళ్ల బారి నుంచి పులులను పరిరక్షించడం ఎంతో అవసరం. అలాగే అభివృద్ధి పేరిట అడవులను నాశనం చేయడం ఎన్నో జీవజాతుల మనుగడకు ఆటంకంగా మారింది.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఇది మరీ విడ్డూరం

**తాను** కోర్టుకు వస్తే ట్రాఫిక్ సమస్య వస్తుందని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరంగా ఉంది. ట్రాఫిక్ సమస్య వస్తుందని ఏ కార్యక్రమమైనామానుకున్నారా?అధికారిక కార్యక్రమాలే కాకుండా వివాహాలు, మరణించిన వారి నేతల కుటుంబాలను పరామర్శించడానికి, చివరకు పీఠాధిపతుల దగ్గరకు పోవడానికి రాని ట్రాఫిక్‌సమస్యలు కోర్టువాయిదాకు వస్తుందా? న్యాయ వ్యవస్థ అంటే అంత చులకన భావనా? అసలు ఆ కోడికత్తి కేసు మీదే ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయి. నిందితుని ప్రాణాలకు కూడా ముప్పు ఉందని సామాజిక మాధ్యమాల్లో కథనాలు వస్తున్నాయి. ఇప్పటికే కేసు విచారణ చాలా ఆలస్యం అయింది. త్వరగా పరిష్కారం కావడానికి అందరూ సహకరించాల్సిన అవసరం ఉంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## రుణాల ఉచ్చులో యువత

**తెలుగు** రాష్ట్రాలలో సులభ లోన్‌యాప్‌లహవా యధేచ్ఛగా సాగుతోంది. తక్కువ వడ్డీ, ఎలాంటి షూరిటీ అవసరం లేకుండా సులభతర విధానంలో క్షణాలలో రుణాల మంజూరువంటికారణాల వలన యువతసులభంగా ఈ యాప్‌ల ఉచ్చులో పడిపోతున్నారు. మొబైల్‌ల ద్వారా కనీసం నిబంధనలు, షరతులు చదవకుండా అంగీకారం తెలపడంతో యువత మరీ తొందరపాటు ప్రదర్శిస్తున్నారు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

## డిఎస్సీ నియామకాల్లో రిజర్వేషన్లు!

**ఇటీవల** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ టీచర్లను మినిమమ్ టైం స్కేల్ కింద తీసుకుంటూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా సీనియారిటీ జాబితాలను తయారు చేసి అభ్యర్థుల నియామకాలు చేపట్టడానికి సిద్ధమైంది. దీని కారణంగా ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనారిటీ అభ్యర్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఇప్పటికే రిజర్వేషన్స్ పాటించకుండా ఎంపిక జాబితాలను తయారు చేసిన నేపథ్యంలో ఆ జాబితాలను రిజర్వేషన్లు పాటిస్తూ సవరించాల్సినదిగా కోరుతూ విద్యాశాఖ అధికారులను పలుఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.కాబట్టిరాష్ట్రవ్యాప్తంగా ఇవ్వబోతున్న 1998 డిఎస్సీ నియామకాల్లో రాజ్యాంగపరంగా అమలు చేయాల్సిన ఎస్సీ,ఎస్టీ, బిసి,వికలాంగుల రిజర్వేషన్లు అమలుచేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఇవ్వనున్న 4072పోస్టులలో ఎస్సీ15శాతం, ఎస్టీ ఆరు శాతం, బిసి 27 శాతం, వికలాంగులు నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే డిఎస్సీ 1998 నియామకాలు చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు

## తెలంగాణకు అప్రతిష్ట

**పదవ** తరతి పరీక్ష పేపర్ల లీకేజీలో బిజెపి నాయకుల పాత్ర ఉందేమో. తెరవెనుక ఉండి ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నారనే అనుమానంకలుగుతోంది.ఎందుకంటే ఇదంతా ఒకపథకం ప్రకారం కావాలని ఎవరో చేస్తున్నట్టుగా ఉంది. వారు బిజెపి నాయకులే కావచ్చు. అనుమానించకపోవడానికి బిజెపి నాయకులు సచరితులు నిజాయితీపరులుకాదు.రౌడీయిజం, గుండా యిజం చేసి జైలుశిక్షలు అనుభవించినవారు అధికారం కోసం ఎంతకైనా తెగించేవారు. ఇంటివారు సమస్యలను సృష్టించగల రు.వీటిని తీవ్రతరం చేయగలరు. తెలంగాణ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసి ఎన్నికల్లో లబ్ధిపొందాలన్నదే వారి ముందున్న లక్ష్యం.

-కౌండిన్య, హైదరాబాద్

## కుల సంఘాలు వద్దు

**ఇటీవల**మనదేశంలో కుల సంఘాలు ఎక్కువైపోయినాయి. కొన్ని రాజకీయపార్టీలు వీటికి వంతపాడుతున్నారు. కులం కూడుపెట్టదు, మతం మంచినీళ్లు పోయదు. అనే సామెత మనం గుర్తుంచుకోవాలి. మనదేశంలో అన్ని కులాలు, మతాలు సమానమే.ఒకరినొకరు సహకరించుకోవాలి. అంతేకాని ఇలా కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టే కొన్ని రాజకీయ పార్టీలు కొంతమంది వ్యక్తులున్నారు. వారి విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తైవాన్‌పై డ్రాగన్ పంజా,ఆందోళనలో ప్రపంచ దేశాలు


పిన్నింటి బాలాజీరావు

చైనా-తైవాన్ మధ్య యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. తైవాన్ అధ్యక్షురాలి అమెరికా పర్యటనపై కన్నెర్ర చేసిన చైనా ఆ దేశాన్ని అన్నివైపుల నుంచి దిగ్బంధం చేస్తోంది. భారీగా యుద్ధనౌకలు, ఫైటర్ జెట్లను తైవాన్ వైపు మోహరించింది. డ్రాగన్ మోహరింపు యుద్ధానికి ముందస్తు చర్యలుగా కనిపిస్తున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఉక్రెయిన్-రష్యా యుద్ధంతో ఆర్థిక మాంద్యం అంచున నిలిచిన ప్రపంచ దేశాలకు ఇప్పుడు తైవాన్, చైనా రణవివాదం మరింత ఆందోళనకు గురిచేస్తోంది. తైవాన్ ఐక్యరాజ్యసమితి గుర్తింపుపొందని, చైనాలోని అంతర్భాగంగా ప్రపంచంలో గుర్తించబడుతున్న పసిఫిక్ మహాసముద్రంలోని ఒక దీవి. తైవాన్ చైనా నుండి స్వాతంత్ర్యం ప్రకటించుకుంది. వాస్తవ నియంత్రణాధికారం దీనిపై చైనాకు లేదు. ప్రజల భాష చైనీసు. చైనా ముందు నుంచి తైవాన్‌ను తమదేశం నుంచి విడిపోయిన ప్రావిన్స్‌గానే పరిగణిస్తోంది.చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ సైతం పలు సందర్భాల్లో చైనాలో తైవాన్ విలీనం జరిగి తీరుతుందని ఉద్ఘాటించారు. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా 100వ వార్షికోత్సవం జరగనున్న 2049నాటికి ప్రపంచంలోనే చైనాను అతిపెద్ద శక్తిగా నిలిపేందుకు జిన్‌పింగ్ ప్రణాళికలు రూపొందించారు. టిబెట్ హాంకాంగ్‌ను విలీనం చేసుకున్న చైనాకు తైవాన్ ఇప్పటికీ కొరకురాని కొయ్యగా మిగిలిపోయింది.ఆ ఒక్కటీ కలిస్తే గ్రేటర్ చైనాగా దేశాన్ని విస్తరించవచ్చనేది జిన్‌పింగ్ వ్యూహంగా తెలుస్తోంది. ఒకవేళ తైవాన్‌పై పట్టు సాధించుకుంటే టిబెట్, షిన్జియాంగ్ ప్రాంతాలో వేర్పాటు ఉద్యమాలు పెరిగే ప్రమాదముందని చైనా ఆందోళన చెందుతోంది. తైవాన్ ప్రత్యేక దేశంగా మనుగడ సాగించగలిగితే చైనా అధ్యక్షుడు బలహీనడవుతారు. ఇప్పటికే ఆర్థికంగా అమెరికా తరువాతి స్థానాన్ని అందుకున్న చైనా అంతర్జాతీయ ప్రతిష్ట మసకబారుతుంది. దాన్ని నివారించ డానికై చైనా తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. తైవాన్ సమీపంలో యుద్ధ విన్యాసాలు జరుపుతోంది. కానీ దుందుడుకు చర్యలతో చేటు జరిగే అవకాశం ఉంది. వన్ చైనా విధానంలో తైవాన్ భాగం అని చైనా సార్వభౌమాధికారం కిందకు తైవాన్ వస్తుందని డ్రాగన్ కంట్రీ వాదిస్తోంది. అయితే తైవాన్ మాత్రం తాము స్వతంత్ర దేశం అని చెబుతోంది. ఈ నేపథ్యంలో చైనా తన సైనిక శక్తితో తైవాన్‌ను భయపెట్టి లొంగదీసుకోవాలని చూస్తోంది.1993లో చైనా, తైవాన్‌పై మూడో శ్వేతపత్రంలో, 2012లో అధ్యక్షుడిగా షి జిన్‌పింగ్ పగ్గాలు చేపట్టిన తర్వాత తైవాన్ ద్వీపాన్ని తమ ఆధీనంలోకి తీసుకునేందుకు సైనిక చర్యలకు కూడా వెనుకాడనని ప్రకటించారు. అయితే చైనాకు వ్యతిరేకంగా తైవాన్‌కు అమెరికా అండగా నిలుస్తోంది. చైనాలో 1949 అంతర్యుద్ధంలో ఓడిపోయిన కొమింటాంగ్ పార్టీ సమీపంలోని ఫార్మోజా దీవికు పారిపోయి రిపబ్లిక్ ఆఫ్ చైనా పేరుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. చైనా ప్రధాన భూభాగంలో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాను కమ్యూనిస్టుపార్టీ స్థాపించింది.చైనా,తైవాన్ వేరుకావని, అవి ఒకే దేశమని కమ్యూనిస్టుపార్టీ చెబుతోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 15 రాజ్యాలే తైవాన్‌ను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నాయి. ఒకే చైనా విధానాన్ని భారత్, అమెరికాలతోసహా అత్యధిక దేశాలు ఆమోదిస్తున్నాయి. చైనా, తైవాన్‌ల ఏకీకరణల బలప్రయోగంతో కాకుండా పరస్పర అంగీకారంతో జరగాలని అగ్రరాజ్యం స్పష్టం చేస్తోంది. ●

# మరచిపోలేని చీకటి దినం జలియన్‌వాలాబాగ్


రామకిష్టయ్య సంగన భట్ల

పంతొమ్మిది వందల పంతొమ్మిది ఏప్రిల్ 13 భారత దేశ చరిత్రలో దుర్దినం. బ్రిటిష్ పాలకుల దమనకాండకు పరాకాష్ఠగా చరిత్ర సాక్ష్యంగా నిలిచిన చీకటి దినం. భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో అత్యంత దురదృష్టమైన, హేయమైన సంఘటన జలియన్ వాలాబాగ్ ఉదంతం. నాటి బ్రిటిష్ పాలకుల చర్యలు వందలాది మంది అమాయకుల ప్రాణాలు కోల్పోయిన నేపథ్యం. శతాబ్ద కాలం గడిచినా చెరగని నెత్తుటి మరకల జ్ఞాపకం. పంజాబ్, బెంగాల్‌లో నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులుతున్న అసంతృప్తి మొదలైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి ఎస్ సిడ్నీరౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు. రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుసరించి బ్రిటిష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది.ఈ చట్టం ద్వారా తిరుగుబాట్లను అణచివేయడానికి వైస్రాయ్‌లకు విశేష అధికారాలను కట్టబెట్టారు. ప్రెస్‌నోళ్లను కట్టేయడానికి, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగుబాటుదారులుగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశమైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టంపై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. జలియన్ వాలాబాగ్ దురంతం భారత స్వాతంత్ర సంగ్రామ సమయంలో జరిగిన అత్యంత దురదృష్టమైన సంఘటన. 1919 ఏప్రిల్ 13వ పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్‌లోగల స్వర్ణదేవాలయం పక్కనే ఉన్న జలియన్‌వాలాబాగ్ తోటలో దాదాపు 20వేల మంది ప్రజలు సమావేశమయ్యారు. అది వైశాఖ మాసం. సిక్కులకు ఆధ్యాత్మిక నూతన సంవత్సరం. వారు అక్కడ సమావేశమవడానికి ముఖ్య కారణం ప్రముఖ నేతలు ఆంగ్లేయ పాలనను వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉపన్యాసాలను వినడం, అనేక విమర్శలకు గురైన రౌలట్ చట్టం కింద సత్యపాల్, సైపుద్దీన్, కిచ్లూలను అక్రమంగా నిర్బంధించడాన్ని వారికి ప్రాంత బహిష్కరణ శిక్ష విధించడానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసి సార్వజనీన సమావేశం. వివిధ విభాగాలకు చెందిన 90మంది సైనికులు (ఇండియన్ ఆర్మీ) వారితోబాటు రెండు ఆయుధాలతో కూడిన సురక్షిత వాహనాలు అక్కడికి వచ్చాయి. ఇరుకైన సందుల కారణంగా వాహనాలు బాగ్ లోపలికి రాలేకపోయాయి. జలియన్‌వాలా బాగ్ అన్ని పక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాల



తోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసి ఉన్నాయి.ఏప్రిల్ 13, 1919న బ్రిటిష్ సైనికుల జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశమైన నిరాయుధలైన స్త్రీ, పురుషులు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు.ఈ కాల్పులు పదినిమిషాల పాటు కొనసాగాయి. కాల్పుల కారణంగా వందలాది మంది మరణించారు. అప్పటి ఆంగ్ల ప్రభుత్వం లెక్కల ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది బాలురు, 6వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ వెయ్యికిపైగా మరణించారు. రెండువేల మందికిపైగా గాయపడ్డారు. అక్కడ స్మారక చిహ్నంపైన రాసిన సమాచారం ప్రకారం అక్కడి బావిలోంచి 120 శవాలను బయటకు తీశారు. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడిన వారిని ఆస్పత్రులకు తీసుకొని వెళ్లడం సాధ్యంకాలేదు. పంజాబ్, అమృత్‌సర్‌లోని 1919 ఏప్రిల్ 3న జలియన్‌వాలా బాగ్‌లో శాంతియుతంగా వేలమంది సామాన్యపౌరులు సమావేశమై ఉండగా పోలీసులతో చుట్టుముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. తన ఆఫీసులో బ్రిగేడియర్ జనరల్ రెజినాల్డ్ డయ్యర్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం అతనికి తిరుగుబాటు విప్లవకారుల సేన ఎదురైనందున కాల్పులు జరపవలసి వచ్చింది. డయ్యర్‌కు పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ మైకేల్ ఓడ్వాయర్ ఇచ్చిన టెలిగ్రామ్‌లో 'నీ చర్య సరైనదే' దానిని లెఫ్టినెంట్ గవర్నర్ సమర్థిస్తున్నాడు అని రాసి ఉంది. ఈ ఉదంతంపై విచారణ జరపడానికి 1919లో హంటర్ కమిషన్ ఏర్పరచారు. ఆ కమిషన్ సమక్షంలో డయ్యర్ తనకు ఆ మీటింగ్ గురించి 12.40 తెలిసిందనీ, దానిని నిలపడానికి తానేవిధమైన ప్రయత్నం చేయలేదనీ, అక్కడ సమావేశమైన గుంపు కనుక కనిపిస్తే కాల్పులు జరపాలనే ఉద్దేశంతోనే తాను అక్కడికి వెళ్లాననీ చెప్పాడు. బహుశా కాల్పులు జరపకుండా గుంపును చెదరగొట్టడం సాధ్యం అయ్యుండవచ్చునని నేను భావిస్తున్నాను. కానీవాళ్లంతా మళ్లీ తిరిగి వచ్చి నన్ను అవహేళన చేసేవారు. నేను చేతగాని వాడినయ్యుండేవాడిని' అని హంటర్ కమిషన్ సమక్షంలో డయ్యర్ పేర్కొన్నాడు. అంతేకాకుండా ఆ స్థలంలోనికి వాహనాలు వెళ్లగలిగితే తాను మెషిన్ గన్లతో కాల్పులు జరిపించి ఉండేవాడినని, కాని ఇరుకైన సందులలోకి సాయుధ వాహనాలు వెళ్లడం కుదరలేదని చెప్పాడు.జనం చెల్లాచెదురైనా గాని కాల్పులు ఆపలేదని, కొద్దిపాటి కాల్పుల వల్ల ప్రయోజనం లేదని జనం అంతా వెళ్లిపోయేదాకా కాల్పులు జరపడం తన బాధ్యత అని చెప్పాడు. గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించడం తన బాధ్యత కాదు. గనుక అలాంటి ప్రయత్నమేమీ చేయలేదని,ఆస్పత్రులు తెరచి ఉన్నందున వారే వెళ్లవచ్చునని కూడా అన్నాడు. భారతదేశంలో దీనికి ప్రతీగ తీవ్రమైన ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి.పంజాబ్‌లో జరుగుతున్న స్వాతంత్ర్యోద్యమానికి మరింత ఆజ్యంపోసింది. 1920లో గాంధీజీ ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించడానికి నాంది పలికింది. భగత్ సింగ్ విప్లవకారుడిగా మారడానికి కూడా ఈ సంఘటనే కారణం.విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్, బ్రిటిష్ ప్రభుత్వం తనకిచ్చిన సర్ బిరుదును ఇంగ్లాండు ప్రభువుకు తిరిగి ఇచ్చివేశాడు. మొత్తంమీద ఈ సంఘటన స్వాతంత్ర్యోద్యమానికి మరింత స్ఫూర్తినిచ్చి వేగవంతం చేసింది. ●

# గుంటూరు వార్త

ఆక్వారైతుల 'పోరుబాట'లో పాల్గొన్నందుకు 'ప్రత్తిపాటి'కి పోలీసు నోటీసులు

మెయిన్‌లో



బుధవారం మాజీమంత్రి ప్రత్తిపాటికి నోటీసులు అందిస్తున్న పోలీసులు



అభివృద్ధి సంక్షేమకార్యక్రమాలపై వీడియో కాన్ఫరేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి

## పెండింగ్ పనులపై శ్రద్ధ పెట్టాలి

**- జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి**

**పొన్నూరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన, మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి బుధవారం జరిగిన వీడియో కాన్ఫరెన్సులో ఆయన ప్రతి మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను, పెండింగ్ పనులను అడిగి తెలుసుకొన్నారు. ముఖ్యంగా పొన్నూరు



నియోజకవర్గంలో ఎక్కువ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా సంబంధిత శాఖాధికారులు శ్రద్ధ పెట్టాలన్నారు. జగనన్న కాలనీలలో చేపట్టాల్సిన ఇంటి నిర్మాణాలపై సమీక్షించారు. పట్టా పొందిన ప్రతి ఒక్క లబ్దిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు చైతన్యపరచాలన్నారు. వ్యవసాయశాఖకు సంబంధించిన పలు అర్జీలు స్పందనలో వస్తున్నాయని, వాటి పరిష్కారంలో అర్జీదారులు అసంతృప్తిగా ఉంటున్నారని, అలాంటి అసంతృప్తులకు కారణాలను అన్వేషించి పరిష్కరానికి శ్రద్ధ పెట్టాలన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రక్తహీనత వున్న వారిని గుర్తించి వారికి పౌష్టికాహారం అందించే విధంగా చూడాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యానికి సంబంధించి ప్రత్యేకశ్రద్ధ పెట్టాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, ఎడిఎ సిహెచ్ తిరుమలాదేవి, పంచాయితీరాజ్ డిఇ కేశవరావు, ఐసిడిఎస్ సీడిపిఓ ఎస్.వెంకటరమణ, మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, హార్టికల్చర్ ఆఫీసర్ పీట ఉష ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అలరిస్తున్న సాంఘీక సందేశాత్మక నాటికలు

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** స్థానిక కైకాల సత్యనారాయణ,తమ్మారెడ్డి చలపతిరావు కళాప్రాంగణం,ఎల్‌విఆర్ క్లబ్ మరియు రీడింగ్‌రూమ్ వేదికగా వైష్ణవి ఫిలిమ్స్,కళావిపంచి,హైదరాబాద్,గుమ్మడి శ్రీమన్నారాయణ కళాసమితి,గుంటూరు,ఎన్టీఆర్ కళాపరిషత్ గుంటూరు వారి సంయుక్త నిర్వహణలో ఏప్రిల్ 11నుంచి 17వ తేది వరకు నిర్వహిస్తున్న అనేక విశేష కార్యక్రమాల్లో భాగంగా బుధవారం వైకే నాగేశ్వరరావు ద్వితీయ నాటకోత్సవాల్లో మొదటిగా సింహప్రసాద్ రచన,బిఎం రెడ్డి దర్శకత్వంలో విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్,హైదరాబాద్ వారి గ్రహణం నాటిక,అనంతరం యల్లాప్రగఢ భాస్కర్‌రావు రచించి, వైఎస్ కృష్ణేశ్వరరావు దర్శకత్వం వహించిన,రసఝురి పొన్నూరు వారి కాపలా నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.తొలుత ప్రగతి కళామండలి అధ్యక్షులు నూతలపాటి సాంబయ్య,ఆంధ్ర నాటక కళాపరిషత్ అధ్యక్షులు అన్నమనేని ప్రసాద్,కళావిపంచి గౌరవాధ్యక్షులు రామరాజు శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి





కార్యక్రమాలను ప్రారంభించారు.కళావిపంచి అధ్యక్షులు బొప్పన నరసింహారావు,రామకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో కళాకారులను,అతిధులును సన్మానించారు.ఈ సందర్భంగా బొప్పన మాట్లాడుతూ గురువారం పాలకొల్లు కళాపరిషత్ అధ్యక్షులు మేడికొండ శ్రీనివాసరావు చౌదరికి వైకే నాగేశ్వరరావు ఆత్మీయ పురస్కారం,రైతే రాజు నాటిక ప్రదర్శితమవుతాయని ప్రేక్షకులు విశేషంగా పాల్గొని తమ అభినందన మందారాలను అందించాలన్నారు.డి.తిరుమలేశ్వరరావు,జివిజి శంకర్,జి.మల్లికార్జునరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## 30 కి మించి పేపర్స్ వాల్యూయేషన్ చేస్తున్నారనేది అవాస్తవం

**గుంటూరు విద్య, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** గుంటూరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో క్యాంప్6 నందు జరుగుతున్న ఇంటర్మీడియట్ జవాబు పత్రాల మూల్యాంకనంలో కొంతమంది ఎగ్జామినర్లు 30కి మించి వాల్యూయేషన్ చేస్తున్నారనేది అవాస్తవమని క్యాంప్ ఆఫీసర్ ఒక ప్రకటనలో బుధవారం వెల్లడించారు.స్పాట్ వాల్యూయేషన్ కేంద్రంలో ప్రతి ఒక్క ఎగ్జామినర్‌కి నిర్ధేశించిన విధంగా ప్రతిరోజు 30పేపర్లు మాత్రమే వ్యాల్యూయేషన్ చేస్తున్నారని క్యాంప్ ఆఫీసర్ స్పష్టంచేశారు.స్పాట్ వాల్యూయేషన్ కేంద్రంలో సుమారు 2వేల మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లను అనుగుణంగా చేశామని తెలిపారు.

## పిఎస్ కాలేజీలో వైద్యశిబిరం నిర్వహించిన కాటూరి హాస్పటల్ బృందం

**పెదనందిపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతమైన పెదనందిపాడులోని కాటూరి మెడికల్ కళాశాల మెడికల్ క్యాంపు నిర్వహించి పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించడం హర్షణీయమని విజ్ఞాన సంస్థల అధినేత పిఎస్ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ లావు రత్తయ్య అన్నారు.బుధవారం పెదనందిపాడు కళాశాలలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపును డాక్టర్ లావు రత్తయ్య ప్రారంభించారు.అనంతరం



రోటరీ క్లబ్ జిల్లా సభ్యులు పోపూరి లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు.డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలందిస్తున కాటూరి మెడికల్ కాలేజి అండ్ హాస్పటల్ సేవలను కొనియాడారు.క్యాంపులో అనుభవం గల డాక్టర్లు మూడువేల మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఆపరేషన్ అవసరమైన వారికి తమ ఆస్పత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేస్తామన్నారు.కార్యక్రమంలో హాస్పటల్ ఎండి స్వైరారావు,సూపరింటెండెంట్ డాక్టర్ చల్లా మోహనరావు,మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ జి.సుబ్బారావు,డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు,క్యాంపు పర్యవేక్షకులు కాటూరి హరిబాబు,దాసరి శేషగిరిరావు,నర్రా బాలకృష్ణ,ముద్దన రాఘవయ్య,నాగరాజకుమారి,శ్రీనివాస్ పాల్గొన్నారు.అనంతరం హాస్పటల్ ఎండి కాటూరి సుబ్బారావు జన్మదినోత్సవ సందర్భంగా కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సామాజిక స్వేచ్ఛకు అంబేద్కర్ నిరంతరం కృషి

- వీసి ప్రొఫెసర్ రాజశేఖర్
- పౌరుని నైతికాభివృద్ధికి అంబేద్కర్ బీజం
- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వలివేన్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్12, ప్రభాతవార్త:** సామాజిక స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం నేర్పించే మతాన్ని ఇష్టపడే అంబేద్కర్ సామాజిక స్వేచ్ఛ కోసం నిరంతరం కృషి చేశారని ఏఎన్‌యు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డా॥అంబేద్కర్ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ 132వ ముందస్తు జయంతివేడుకల్లో నిరాడంబరంగా జరిగాయి. ఈ వేడుకలకు అంబేద్కర్ ఛైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్ అధ్యక్షత వహించారు. వీసి రాజశేఖర్ మాట్లాడుతూ భారతీయ సామాజిక వ్యవస్థను మార్చడం కోసం జీవితాంతం కృషిచేశారన్నారు. ప్రపంచంలోని ప్రభావశీలురైన వారిలో అంబేద్కర్ ముందువరసలో ఉంటారన్నారు. అంబేద్కర్ సామాజిక ప్రజాస్వామ్యం అంటే ఈ దేశ ప్రజల జీవనవిధానంలో మార్పులు రావాలని ఆకాంక్షించినట్లు పేర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావాలను ఒక్కటిగా చేస్తేనే ఆయన ఆశించిన ప్రజాస్వామ్యం సాకారమౌతుందన్నారు. అంబేద్కర్‌ను తెలుసుకోవాలంటే ఆయన్ను అధ్యయనం చేయాలన్నారు. అప్పుడే ప్రపంచం, దేశం అర్థమౌతాయన్నారు. అంబేద్కర్‌ను అధ్యయనం చేయడం ప్రారంబిస్తే దానికి ముగింపు



ఉండదని సూచించారు. ప్రపంచం అంబేద్కర్‌ను ఎంతో ఉన్నతంగా గౌరవిస్తుందన్నారు. అంబేద్కర్ నుంచి స్ఫూర్తిపొంది కులం, మతం వదిలేయాలన్నారు. అంబేద్కర్ అనే పదం ఒక ఉన్నతంగా ఎదిగిందని పేర్కొన్నారు. ముఖ్యఅతిథి, కీలకోపన్యాసకులుగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (కామర్స్ అండ్ ఇండస్ట్రీ) ఆర్.కరికాల్ వలివేన్ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అంబేద్కర్ అని అన్నారు. దేశం అభివృద్ధి చెందడమంటే పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధిగా పేర్కొన్నారు. సామాజిక స్వేచ్ఛను సాధించనంతకాలం చట్టం ద్వారా ఏ స్వేచ్ఛను అందించినా ప్రయోజనం ఉండదని అంబేద్కర్ చెప్పేవారని గుర్తుచేశారు. రాజ్యాంగ పీఠికను యువత అధ్యయనం చేయాలన్నారు. ప్రత్యేకవక్తగా పాల్గొన్న మద్రాస్ యూనివర్సిటీ ఇంగ్లీష్ విభాగం ప్రొఫెసర్ ఎస్.ఆర్మ్‌స్ట్రాంగ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశించిన ఆధునిక భారత సమాజస్థాపనకు విద్య ఒక్కటే ఆయుధమన్నారు. ముక్యంగా అంబేద్కర్ ఆశించిన హిందూకోడ్ బిల్ నేటికి కార్యరూపం దాల్చలేదన్నారు. కులం, మతం, వర్గం, వర్ణంలేని సమాజాన్ని స్థాపించడంలో నేటితరం చొరవ చూపాలన్నారు. ఈ వేడుకల్లో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఓఎస్‌డి సునీత, ప్రిన్సిపాల్స్ స్వరూపరాణి, గంగాధరరావు, సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, డీన్‌లు, సిడిసి డీన్ మధుబాబు, సిడిఇ డైరెక్టర్ బట్టు నాగరాజు, అంబేద్కర్ ఛైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥కనపర్తి అబ్రహాం లింకన్‌లు ప్రసంగించారు. అంబేద్కర్ ఛైర్ నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, డిబేట్ పోటీల విజేతలకు బహుమతులు అందచేశారు.

### జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట

## 1998 అభ్యర్థులు ఆందోళన

**గుంటూరు విద్య, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** రాష్ట్రంలో చేపట్టిన 1998 ఉపాధ్యాయ (ఎస్జీటి) ఉద్యోగాల భర్తీలో అవకతవకలు జరిగాయని ఉద్యోగాలకు ఎంపికకానీ అభ్యర్థులు ఆరోపిస్తున్నారు.గుంటూరులో సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద 1998 ఉద్యోగాలకు ఎంపిక కానీ అభ్యర్థులు సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి 1998 డిఎస్సీలో క్వాలిఫై అయిన చివరి



ర్యాంకు అభ్యర్థి వరకు ఉద్యోగం ఇస్తామని తొలుత ప్రకటించారు.రాష్ట్రవ్యాప్తంగా 1998 డిఎస్సీకి చెందిన 6800మంది అభ్యర్థులు ఉద్యోగాల్లో చేరుతామని ప్రభుత్వానికి అంగీకారం తెలిపారు.కానీ ముఖ్యమంత్రి ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో 5887మంది అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రకటన చేశారు.ఆ తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మంత్రి మండలి సమావేశంలో 4534మంది డిఎస్సీ 1998అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామంటూ ఆమోదం తెలిపారు.కానీ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా 4072 ఉద్యోగాలను మంజూరు చేస్తూ ఆయా జిల్లాల విద్యాశాఖాధికారులకు జీవో నెంబర 27ను ఈనెల 7న జారీ చేసింది.గుంటూరు జిల్లానుండి డిఎస్సీ1998 అభ్యర్థులు 788మంది సర్టిఫికేట్ల పరిశీలనకు హాజరై ఉద్యోగాల్లో చేరుతామంటూ అంగీకారం తెలపగా,రాష్ట్ర ప్రభుత్వం గుంటూరు జిల్లాకు కేవలం 229ఉద్యోగాలను మంజూరు చేయడం దారుణమని అభ్యర్థులు వాపోయారు.రాష్ట్ర ప్రభుత్వం తొలుత ఇచ్చిన హామీ మేరకు గుంటూరు జిల్లా నుంచి సర్టిఫికేట్లు పరిశీలనకు హాజరైన 788మంది అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ధర్మాచరణే ప్రధానం

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** సర్వమతాలు ధర్మాన్ని ఆచరించాలి అందిగా చెబుతున్నాయని ధర్మాచరణ ప్రతిఒక్కరికి ప్రధానమైందని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి పేర్కొన్నారు.బుధవారం బృందావన్ గార్డెన్స్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఇండియన్ ముస్లీం లీగ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బషీర్ అహ్మద్ తన అనుచరులతో జగద్గురువును కలిశారు.తాము



త్వరలో నిర్వహించనున్న శాంతి సామరస్య సదస్సుకు విశిష్ట అతిథిగా రావాల్సిందిగా స్వామిజీని ఆయన ఆహ్వానించారు.స్వామిజీ తన అంగీకారాన్ని తెలుపుతూ వివిధ నామాలతో భగవంతుడ్ని ప్రజలు కొలుస్తున్నారని పేర్కొన్నారు.బషీర్ అహ్మద్‌ను స్వామిజీ దుశ్శాలువాతో సత్కరించి ఆశీస్సులు అందించారు.పార్టీ పల్నాడు,గుంటూరు జిల్లాల అధ్యక్షులతోపాటు ఆలయ కమిటీ అధ్యక్షులు మస్తానయ్య,భారతీ ధార్మిక విజ్ఞానపరిషత్ వ్యవస్థాపకులు బొల్లేపల్లి సత్యనారాయణ,ఊటుకూరి నాగేశ్వరరావు,ఉమామహేశ్వరరావు,కంభంపాటి నాగేశ్వరరావు ,ప్రభాకర్‌రావు,అచ్యుతరామయ్య, సూర్యనారాయణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజకీయాలకు అనుగుణంగా చరిత్రను తిరగ రాయాలనుకోవడం హేయమైన చర్య

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఎక్కడికక్కడ జనాన్ని విభజించి పాలించే తమ రాజకీయాలకు అనుగుణంగా చరిత్రను తిరగ రాయడానికి తెగబడటం దారుణమని,మంచి చెడుల చరిత్ర చేరిపేస్తే చెరిగిపోదని,హేతుబద్ధీకరణ పేరుతో కొన్ని పాఠ్యాంశాలను తొలగించడం హేయమైన చర్య అని అవగహన సంస్థ ఖండిస్తుంది.సిలబస్ హేతుబద్దీకరణ పేరిట కేంద్ర విద్యా,పరిశోధన శిక్షణా మండలి ఎన్‌సిఈఆర్‌టి ఇటీవల పాఠ్యపుస్తకాల్లో పలు మార్పులు చేయటాన్ని చరిత్రకారులు తీవ్రంగా నిరసిస్తున్నారని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.దేశ చరిత్రను సరిగా అవగాహన చేసుకోకుండా పాఠ్యాంశాలను తొలగించడం పాలకుల విచ్ఛిన్నకర మత,కుల ఎజెండాను బహిర్గతం చేస్తుందని అవగాహన సంస్థ ఖండిస్తుంది.పాఠ్యపుస్తకాల్లో ఈ విధంగా కొన్ని చాప్టర్లను తొలగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని అవగాహన సంస్థ డిమాండ్ చేస్తుంది.

## ఎరుకల సమాజాభివృద్ధికి ఏపి సంక్షేమ సంఘం కృషి

**-ఏపి ఎరుకల సంక్షేమ సంఘం ఛైర్మన్ పాలపర్తి శ్రీనివాసరావు**

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఇతిహాసాల నుండి స్ఫూర్తిదాయకమైన సుదీర్ఘ చరిత్ర కల్గిన ఎరుకల సమాజం స్వాతంత్ర్యం అనంతరం,విద్యాపరంగా, సామాజికంగా,రాజకీయపరంగా అత్యంత వెనుకబడ్డ జాతిగా ఉందని ఏపి ఎరుకల సంక్షేమ సంఘం లోని విద్యావంతులు సమాజ జాగృతికి దశాబ్ధకాలంగా కృషిచేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ఛైర్మన్ పాలపర్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు.సంఘ అధ్యక్షులుగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మేడా గోపితోపాటు 40మంది ఇతర కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారసభ స్థానిక బ్రాడీపేటలోని ఓ హోటల్లో నిర్వహించారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న రాష్ట్ర ఛైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 8లక్షల మందికి పైగా ఉన్న కులదైవం ఏకలవ్యుని వారసులుగా ఎరుకల సమాజం విద్య ద్వారానే కుటుంబాల ఎదుగుదలతోపాటు సామాజిక రాజకీయ ఎదుగుదల సాధ్యమని గ్రహించాలన్నారు.2023-25సంవత్సరాలకు మూడోసారి ఎంపికైన నూతన అధ్యక్షులు మేడా గోపి మాట్లాడుతూ గతంలోనే ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎరుకల సమాజం ఎదుర్కొంటున్న ఎదుర్కొన్న అనేక సమస్యలపై పోరాడి ప్రభుత్వం,రాజకీయ నాయకుల దృష్టికి తీసుకొచ్చి సమస్యల పరిష్కారానికి కృషిచేశామని ఆదే స్ఫూర్తితో నూతన అధ్యక్షులుగా జిల్లాలోని ఎరుకల సమాజాభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని వాగ్ధానం చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజనీర్ పి.శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసులు,రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ జయలక్ష్మి,కోశాధికారి యాద ఎ. జాలగిరి లీలాశంకర్,జిల్లా గౌరవాధ్యక్షులు అమాసు శ్రీరాములు,ప్రధాన కార్యదర్శి ఎం.వేంకటకృష్ణ,ఏడుకొండలు,టైగర్ శ్యాంప్రసాద్,రాష్ట్ర నాయకులు జిల్లా అన్ని మండలాల నుండి తరలివచ్చిన ఎరుకల సమాజ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల హక్కుల ఉద్యమ ప్రధాత ఫూలే

**-బిసి బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు**

**గుంటూరు విద్య, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** దేశంలో స్త్రీల బానిసత్వానికి వ్యతిరేకంగా మనువాదులకు వ్యతిరేకంగా సమ న్యాయం కోసం సామాజిక న్యాయం కోసం ధనికవర్గ పెత్తందారులకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం సాగించిన హక్కుల ఉద్యమ ప్రధాత మహాత్మా జ్యోతిరావు ఫూలే అని జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ నాయీబ్రాహ్మణ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు అన్నారు.ఫూలే 196వ జయంతి సందర్భంగా ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం నరసింహారావు మాట్లాడుతూ మనువాద సంస్కృతికి వ్యతిరేకంగా బీద వర్గాల హక్కులు ఆత్మగౌరవం కోసం పోరాడిన సాధకుడు ఫూలే అని కొనియాడారు.మహిళల విద్యకోసం మొట్టమొదటిగా ఈ దేశంలో స్కూలు ఏర్పాటుచేసి సావిత్రిబాయి ఫూలేకి విద్య నేర్పి ఉపాధ్యాయులుగా చేసిన గొప్ప విద్యాప్రధాత మహాత్మా జ్యోతిరావు ఫూలే అని పేర్కొన్నారు.ఫూలే జయంతి సందర్భంగా హిందూ కళాశాల కూడలి నందు గల ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో బిసి బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు నాయీబ్రాహ్మణ జేఏసి గుంటూరు నగర కన్వీనర్ తాళ్ళూరు శ్రీను,జేఏసి జిల్లా నాయకులు ఎలమంచి లక్ష్మీనారాయణ,నాయీబ్రాహ్మణ సౌందర్య సేవల సంక్షేమ సంఘం నగర ఉపాధ్యక్షుడు పెద్దప్రోలు శ్రీమన్నారాయణ,నిడుముక్కల రాంబాబు,నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు తుళ్ళూరి సూరిబాబు,టి.హరినాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## హిందూ ఫార్మసీ కళాశాలకు రూ.లక్ష చెక్కు అందజేత

**గుంటూరు విద్య, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల ఫార్మకాలజీ విభాగంలో ఉత్తమ ర్యాంక్ పొందిన విద్యార్థులకు బంగార పతకం బహుకరించటానికి వజ్జా భార్గవి నాగలక్ష్మి మెమోరియల్ ట్రస్టు ఛైర్మన్,ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ వజ్జా రంగరావు,కార్యదర్శి శేషారత్నం, తమ కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజుకు మరియు కార్యదర్శి డాక్టర్ ఎస్,మధుసూదనరావుకు లక్ష రూపాయల చెక్కును అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ వజ్జా రంగారావు మాట్లాడుతూ 1999లో తమ కుమార్తె భార్గవి నాగలక్ష్మి విజయవాడలోని కెవిఎస్ఆర్ సిద్ధార్థ కళాశాలలో బి.ఫార్మసీ, 2001లో ఆంధ్ర యూనివర్సిటీలో ఎం.ఫార్మసీ లో ప్రధమస్థానం సాధించి హైదరాబాద్‌లోని ప్రముఖ ఔషద సంస్థ డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్‌లో 2001 నుంచి 2004వరకు సైంటిస్టుగా పనిచేస్తూ స్వర్గస్తురాలైనందున ఆమె జ్ఞాపకార్థం విరాళం ఇస్తున్నట్లు తెలిపారు.కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు,కార్యదర్శి డాక్టర్ మధుసూదనరావులు తమ కళాశాల విద్యార్థులను ప్రోత్సహించడానికి విరాళం అందజేసిన ట్రస్టు ప్రతినిధులకు తమ అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్,ఫార్మాస్యూటికల్స్ హెచ్‌ఓడి డాక్టర్ ఎ.సీతాదేవి,ఫార్మా డి. డైరెక్టర్ వి.సీతారామయ్య పాల్గొన్నారు.



# క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌చార్జిల అవగాహన సదస్సు

**కొల్లూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్లూరులోని ఎంప్లాయిస్ రిక్రియేషన్‌క్లబ్‌నందు తెలుగుదేశం పార్టీ కొల్లూరు మండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిల అవగాహన సదస్సు బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు పాల్గొని మాట్లాడుతూ వైకాపా వైఫల్యాలను ప్రజల్లోకి విరివిగా తీసుకువెళ్ళి టిడిపి బలోపేతానికి కృషిచేయాలన్నారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సదస్సులో మండల టిడిపి అద్యక్షుడు మైనేనిమురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కనగాల మధుసూధనప్రసాద్, మండలంలోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.



# ఏ గడపని అడిగినా జగనన్నే మా భవిష్యత్ అంటున్నారు

**కత్తెర సురేష్‌కుమార్ వెల్లడి**

**తెనాలి, ఏఫ్రియల్ 12, ప్రభాత వార్త :** ఏ గడపకు వెళ్ళినా ప్రజల కళ్ళల్లో ఆనందం వెల్లివిరిస్తుందని జగనన్నే మా భవిష్యత్ అంటున్నారని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తాడికొండ మండలం పొన్నేకల్లి గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కత్తెర సురేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పదకాల వల్ల ప్రతి ఇంటిలో లబ్ధిపొందుతున్నారని, అందువల్లే ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పట్ల విశ్వాసం ప్రకటిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎవరూ చేపట్టలేదన్నారు. మరలా జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రతి గడప గడపకు తిరుగుతూ సంక్షేమ పథకాల గురించి వివరించి ప్రజాభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి గుడిమెట్ల జ్యోతి, వైఎస్ఆర్‌సిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు కె.సీతారామిరెడ్డి, గ్రామ సర్పంచ్ నూకతోటి మేరిమ్మ, మాజీ ఎంపిటిసి షేక్ ఖాశిం సాహేబ్, మందపాడు గ్రామ సర్పంచ్ సంజీవరెడ్డి, వెంకటేశ్వర్లు, సరోజని, నరసింహారావు, జెసిఎస్ కన్వీనర్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, తాళ్ళ శివనాగరాజు, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, మాజీ ఎంపిపి కొమ్మినేని రామచంద్రరావు, వెంకటేశ్వరరావు, బత్తుల బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ సాదర స్వాగతం

**తెనాలి, ఏఫ్రియల్ 12, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 25వ వార్డులోని వాటర్ ట్యాంక్ సెంటర్ నుండి బుధవారం స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, 25వ వార్డు కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు పాల్గొని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పధకాల అమలు తీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అర్హులైన పేదలందరికి సంక్షేమ ఫలాలు అందించే విషయంలో ఎటువంటి లోపాయికారి విధానం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి నగదు చేరే విధంగా బటన్‌నొక్కి సంక్షేమ ఫలాలను అర్హులకు చేరువ చేస్తున్న విధానం పట్ల వార్డులోని పలువురు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆయా కుటుంబాల్లో లబ్ధిపొందుతున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, కృతనిశ్చయంతో పని చేస్తున్నారని ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు, గృహసారధులు, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



# మర్కస్ మసీదుకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం

**తెనాలి, ఏఫ్రియల్ 12, ప్రభాత వార్త :** పట్టణంలోని 18వ వార్డులో ముస్లిం, మైనార్టీల ప్రయోజనం నిమిత్తం మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆ వార్డులోని మర్కస్ మసీదుకు లక్ష రూపాయల చెక్కును బుధవారం స్వయంగా మసీదుకు వెళ్ళి అందజేశారు. గత 15సంవత్సరాలుగా మర్కస్ మసీదుకు ప్రతి ఏటా లక్ష రూపాయల ఆర్థిక చేయూతను మాజీ మంత్రి ఆలపాటి రాజా ద్వారా పొందుతున్న మసీదు పెద్దలు ఆలపాటికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. రంజాన్ మాసంలో పేద ముస్లింలు ఎక్కువగా ఉండే ఇస్లాంపేటలో మర్కస్ మసీదు ద్వారా తన వంతు సహకారాన్ని అందిస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందని మాజీ మంత్రి ఆలపాటి సేవా దక్పదాన్ని ముస్లిం మైనార్టీ నాయకులు శ్లాఘించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఖుద్దూస్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు నాసర్, సిల్వర్ జిలాని, రహంతుల్లా, జిలాని, మొహిద్దీన్, ఇస్మాయిల్, రబ్బాని, ఖాశిం, సయ్యద్ సుభాని, షేక్ సుభాని, ఫిరోజ్, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.



# పోలేరమ్మ తిరునాళ్ళలో భక్తులకు అన్నప్రసాద వితరణ

**తెనాలి, ఏఫ్రియల్ 12, ప్రభాత వార్త :** స్థానిక వైకుంఠపురం సమీపంలో వేంచేసియున్న పోలేరమ్మ అమ్మవారి ఆలయం 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తిరునాళ్ళ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ గ్రామదేవత తిరునాళ్ళ ప్రాదాన్యతను వివరించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం ద్వారా వనగూరే ప్రయోజనాలను ప్రస్తావిస్తూ పోలేరమ్మతల్లి ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో నిర్వాహకులు తిరునాళ్ళలు నిర్వహించడం ముదావహమన్నారు. ఈ సందర్భంగా తొలుత ఆలయంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి.వీరయ్య, శనగపల్లి నాగేశ్వరరావు, వెంకట్, టిడిపి నాయకులు షేక్ షరీఫ్, ఖుద్దూస్, 16వ వార్డు కౌన్సిలర్ దివి అనిత, పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, జొన్నాదుల మహేష్, కురదవల్లి శ్రీనివాసరావు,భక్తులు పాల్గొన్నారు.



# హోంగార్డు దేవకుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**తెనాలి, ఏఫ్రియల్ 12, ప్రభాత వార్త :** స్థానిక ఐతానగర్‌లో నివాసం ఉంటూ హోంగార్డుగా సేవలు అందిస్తున్న దేవకుమార్ ఇటీవల గుండెపోటుతో ఆకస్మిక మరణం చెందిన క్రమంలో తెనాలి ఒన్‌టౌన్ పోలీస్టేషన్ పరిధిలో అధికారులు, సిబ్బంది దేవకుమార్ కుటుంబానికి తమ వంతుగా రూ.64వేలు సేకరించి బుధవారం డిఎస్పీ స్రవంతిరాయ్ చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ స్రవంతిరాయ్ మాట్లాడుతూ హోంగార్డు దేవకుమార్ ఆకస్మిక మరణం ఆ కుటుంబానికి తీరనిలోటని అనుకోని విధంగా చోటు చేసుకున్న ఈ పరిణామం అత్యంత బాధాకరమన్నారు. ఈ సమయంలో ఆ కుటుంబానికి తోడ్పాటును అందించే విషయంలో ఒన్‌టౌన్ పోలీసు అధికారులు చూపిన చొరవను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# రైతులను దగా చేస్తున్న వైకాపా ప్రభుత్వం

**పొన్నూరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టించి రైతులు పండించిన పంటలను అమ్ముకొనేందుకు అష్టకష్టాలు పడుతున్నారని టిడిపి నాయకులు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకొనే జగన్మోహనరెడ్డి రైతులను దగా చేస్తుందన్నారు. వరి,మినుము, పెసర, మొక్కజొన్న, తెల్లజొన్న వంటి పంటల కొనుగోలు చేసే దిక్కులేకుండా పోయిందన్నారు. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యహరిస్తుందన్నారు. దీంతో మార్కెట్లో దళారులు రైతులను దోచుకొంటున్నారన్నారు. ఖరీఫ్‌లో పండించిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ధాన్యం నూర్పిళ్ళు పూర్తియిన తర్వాత రూ.వెయ్యి నుంచి రూ.12వందలకు దళారులు కొనుగోలు చేయడంతో రైతులు ఎంతో నష్టపోయారన్నారు. వర్షం వల్ల పాడైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొంటామని చెప్పిన ప్రభుత్వ పెద్దలు మొఖం చాటేశారన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైత దగా కేంద్రాలుగా మారాయన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేసిన ఘనత నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడకే దక్కుతుందన్నారు. కొనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చేసి రైతులు పండించిన అన్ని ఉత్పత్తులను కొనుగోలు చేశారన్నారు. రబీ సీజన్‌లో సాగునీరు సరిగ్గా అందక మొక్కజొన్న పంటలకు తడులు లేక దిగుబడి కోల్పోయారన్నారు. రైతుల సమస్యలపై ప్రభుత్వాలు దిగిరాని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఆకుల సాంబశివరావు,మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, బండ్లమూడి బాబూరావు, బుడ్డా బీరయ్య, గరిగంటి సాయిబాబు, చలమశెట్టి సీతారామయ్య, సుశీలరావు, మంగపతి, పులి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- అగ్నిమాపకశాఖాధికారి ప్రసాదరావు**

**పొన్నూరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** వేసవి కాలంలో అజాగ్రత్తల వల్ల జరిగే అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపకశాఖాధికారి కొండపల్లి ప్రసాదరావు కోరారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో ప్రమాదల నివారణకు ప్రజల్లో అవగాహన కలిగించేందుకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అవగాహనలో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, అపార్టుమెంట్లు, సినిమాహాళ్ళు, పెట్రోలు బంకులు తదితర కూడళ్ళలో డెమోలు కూడా నిర్వహిస్తామన్నారు. మొదటి రోజు అయిన 14వ తేదీన అగ్నిమాపకశాఖ కార్యాలయం వద్ద అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించడం, పతాకాన్ని ఆవిష్కరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అదే రోజు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరిస్తామన్నారు. అగ్ని ప్రమాదం జరిగి వెంటనే ఫోన్ చేసి ఖచ్చితమైన వివరాలు అందిస్తే సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపుచేసి ప్రమాదాన్ని నివారించవచ్చన్నారు. ప్రమాదం జరిగినప్పుడు దేని ద్వారా సంభవించింది...?అపార్టుమెంటా..? పూరి గుడిసెనా..? తదితర వివరాలను తెలియజేయాలన్నారు. వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలంతా సహకరించాలని, తద్వారా ప్రమాదాల నివారణకు మాతో కలిసి రావాలని కోరారు.



# రామరాజు మృతి తీరని లోటు

**పొన్నూరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గాయంవారి పాలెం గ్రామానికి చెందిన గొరిపర్తి రామరాజు అనారోగ్యంతో మృతి చెందారు. టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీకి విశేషమైన సేవలందించారని నరేంద్ర చెప్పారు. రామరాజు మృతి పార్టీకి తీరనిలోటన్నారు. రామరాజు ఆత్మకు సద్గతులు కలగాలని ప్రార్ధించారు. కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షుడు పఠాన్ అహమ్మద్‌ఖాన్, బండ్లమూడి బాబూరావు, ఎఎంసి మాజీ ఛైర్మన్ మాదల వెంకటేశ్వరరావు, మున్నంగి సుబ్బారెడ్డి, ఈమని సుధాకరరెడ్డి, గొరిపర్తి వెంకటేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు.



# ఎయిడ్స్ వ్యాధిపట్ల అవగాహన అవసరం

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్‌బాబు**

**పొన్నూరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఎయిడ్స్ అంటువ్యాధి కాదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్‌బాబు సూచించారు. పాతపొన్నూరులోని అంబేద్కర్ పరివర్తన భవన్‌లో ఫ్రైజ్ అడోనియా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి గ్రస్థులకు పది రకాల నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వైద్యాధికారి శ్రావణ్‌బాబు మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకొని రోగనిరోధక శక్తిని పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వ్యాధి గ్రస్తులకు ఫ్రైజ్ అడోనియాసంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బొద్దులూరి రంగారావు, గూడవల్లి గంగాధరరావు, గేరా సంజీవ్, ట్రస్ట్ ఛైర్మన్ బూసా సూరిబాబు, డాక్టర్ అమృత, పల్లెక విజయభాస్కర్, వేణు, సిద్దంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# ప్రజా మద్దతు జగన్‌కే

**- జెసిఎస్ పట్టణ కన్వీనర్ అమరినేని**

**పొన్నూరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ప్రజా మద్దతు పుష్కలంగా లభిస్తోందని కార్యక్రమం జెసిఎస్ పట్టణ కన్వీనర్ అమిరినేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని 6,13,14వార్డులో బుధవారం జరిగిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అమిరినేని మాట్లాడుతూ ప్రతి ఇంటికి జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టి నవరత్నాలు అందాయన్నారు. ఆ పార్టీ, ఈ పార్టీ అని కాకుండా అన్ని పార్టీల సానుభూతి పరులకు పథకాలు అందాయన్నారు. నవరత్నాలు ప్రజల్లోకి వెళ్ళడంతో అన్ని వర్గాల నుంచి జగన్‌కు మద్దతు లభిస్తుందన్నారు. ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఇచ్చిన ఇన్ని హామీలను నెరవేర్చలేదన్నారు. జగన్మోహనరెడ్డి తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఇంటింటికి తిరిగి పథకాలను తెలియజేశారు. గత ప్రభుత్వాలు ఏ విధంగా ప్రజలను మోసం చేశారో వివరించారు. ఈ కార్యక్రమంలో గూడవల్లి గంగాధరరావు, ఆరేటి మధుసూధనరావు, వేముల మూర్తిరాజు, నల్లూరి సరళకుమారి, గృహసారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



# విజ్ఞాన్స్ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

**పొన్నూరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కన్వెన్షనల్ ఇంజనీరింగ్ విభాగంలోని డిపార్టుమెంట్ ఆఫ్ మెకానికల్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎండి ఫయాజ్ అహ్మద్‌కు అలహాబాద్‌లోని మోతిలాల్ నెహ్రూ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పీహెచ్‌డీ పట్టా అందజేసిందని వర్సిటీ వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డెవలప్‌మెంట్ ఆఫ్ స్మార్ట్ క్వాడ్‌కాప్టర్ ఫర్ ఇనెస్పెక్షన్ ఆఫ్ ఓవర్‌హెడ్ పవర్ ట్రాన్స్‌మిషన్ లైన్స్ అనే అంశంపై పరిశోధన చేశారని తెలిపారు. ఈయనకు ఎన్ఐటి అలహాబాద్‌లోని మెకానికల్ డిపార్టుమెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ జేసి మొహంతా గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. పీహెచ్‌డీ పట్టా పొందిన ఎండి ఫయాజ్ అహ్మద్‌ను వీసి నాగభూషణ్‌తోపాటు ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.



# మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌ను కలిసిన వడ్రాణం

**పొన్నూరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** రాష్ట్ర మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.కోటేశ్వరరావును రైతు విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వడ్రాణం ప్రసాదరావు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి మంచి పేరు తెచ్చే విధంగా పురపాలక సంఘాలను తీర్చిదిద్దాలని కమిషనర్‌కు వడ్రాణం సూచించారు.



# సెబ్ సిఐగా సుకన్య

**పొన్నూరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** పొన్నూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.సుకన్య బుధవారం విధుల్లో చేరారు. గురజాల నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. 2005బ్యాచ్‌కి చెందిన సుకన్య ఎస్సైగా పలు స్టేషన్లలో విధులు నిర్వర్తించారు. 2010లో సిఐగా పదోన్నతి పొంది నెల్లూరు జిల్లాలో పలు స్టేషన్లలో గుంటూరు జిల్లాలో గురజాల, ప్రత్తిపాడులలో విధులు నిర్వహించారు. ఇతర రాష్ట్రాలపై తరలించే అక్రమ మద్యంపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. అక్రమ ఇసుక, గంజాయి తదితరాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ప్రజలు సహకరించి అసాంఘిక కార్యక్రమాలు ఎక్కడా జరుగుతున్నట్లు దృష్టికి వస్తే మాకు తెలియజేయాలని కోరారు.



# అమ్మవారి ఆశీస్సులు అందుకొన్న ఎమ్మెల్యే కిలారి

**పొన్నూరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందూరు గ్రామ దేవత పోలేరమ్మ అమ్మవారికి తిరునాళ్ళ మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారి దేవాలయాన్ని వివిధ రకాల రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఏడాది పాడి పంటలు పుష్కలంగా పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంటిలో సిరులు కురిపించాలని అమ్మవారిని వేడుకొన్నారు. కిలారి వెంట వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, నాయకులు అమిరినేని సాంబశివరావు, దేగల శ్రీరామమూర్తి, యర్రంశెట్టి రామకృష్ణ, వట్టిప్రోలు రంగారావు, అంబటి వెంకటేశ్వరరావు, సర్పంచులు అక్కి నాగరాజు, భవనం వంశీరెడ్డి, వీరయ్య, ఇక్కుర్తి మల్లిఖార్జునరావు, ఎంపిసిటిసి నాగరాజు, అంబటి రాఘవయ్య తదితరులున్నారు.



# పౌరాణిక కళాకారుడు అనిశెట్టికి ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, ఏఫ్రియల్ 12, ప్రభాత వార్త :** శకపురుషుడు శత జయంతి మహోత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో పెమ్మసాని ధియేటర్‌లో ప్రత్యేకంగా ఉదయం ఎన్టీఆర్ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శిస్తున్న క్రమంలో బుధవారం ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎస్‌వి రంగారావు, సావిత్రి వంటి మహానటులు నటించిన మాయబజార్ చిత్రాన్ని ప్రదర్శించారు. తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న పౌరాణిక చిత్రరాజం మాయబజార్‌ను చిత్రాన్ని తిలకించేందుకు ప్రేక్షకులు విశేషంగా హాజరయ్యారు. ఈ క్రమంలో శత జయంతి సత్కారాల పండుగలో భాగంగా ప్రముఖ పౌరాణిక, నాటక కళాకారుడు, రేడియో ఆరిస్టు అనిశెట్టి సత్యనారాయణను ఎన్టీఆర్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఖగ్గా గోపి, దాసరి సాంబశివరావు, బూరా మల్లేష్, తాడిపర్తి మహేష్, గంగా మణికంఠ, కాఠం రవికుమార్, సిహెచ్ శ్రీనివాసరావులు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, పెమ్మసాని పోతురాజు, ఎస్.సాంబశివరావు, ఎన్టీఆర్ జగన్, దేవిశెట్టి భాస్కర్, ఎం.రాఘవరావు, నల్లూరి శ్రీనివాస్, దాసరి నరసయ్య, రమణరావు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల మెనూలో పౌష్టికాహారానికి ప్రాధాన్యత

**మండల విద్యాశాఖాధికారి ఎం.లక్ష్మీనారాయణ**

**తెనాలి, ఏఫ్రియల్ 12, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న ఆహారంలో పోషక విలువలున్న ఆహారానికి తగు ప్రాధాన్యత కల్పిస్తుందని ఆ దిశగా రాగిజావను విద్యార్థులకు అందించడం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి ఎం.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో రాగిజావ సరఫరా చేసేందుకు గాను 12,800గ్లాసులు వచ్చాయని, వీటిని ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులకు అందించడం జరిగిందన్నారు. జగనన్న గోరుముద్దలో భాగంగా కోడిగ్రుడ్డుతో పాటుగా రాగిజావను కూడా అధనంగా విద్యార్థులకు అందించడం జరుగుతుందని, వారంలో మూడు రోజుల పాటు రాగిజావను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎండత్రీవత పెరుగుతున్నందన దాతల సహకారం లభిస్తే విద్యార్థులకు చల్లని మజ్జిగ కూడా పంపిణీ చేసేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. సహకరించాలనుకున్న దాతలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని కోరారు. అదే విధంగా 10వ తరగతి పరీక్షలు నిర్వహించే సెంటర్స్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి జగనన్న విద్యాకానుక కిట్లు పాఠశాలకే చేర్చడం జరుగుతుందన్నారు. స్టాకు పాయింట్లను గుర్తించి అధికారులతో కలసి పరిశీలించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న అత్యున్నత విద్యా ప్రమాణాలతో కూడిన విద్య తదనుగుణంగా ట్యాబ్స్ పంపిణీ, జగనన్న విద్యాకానుక, అమ్మవడి వంటి పథకాల పట్ల విద్యార్థులు తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్త పరుస్తున్నారని, వచ్చే విద్యా సంవ్సరంలో ప్రభుత్వ పాఠశాలల ఎన్‌రోల్‌మెంట్ గణనీయంగా పెరిగే అవకాశం ఉందని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్‌సిలు, సిబ్బంది పాల్గొన్నారు.



# పొన్నేకల్లులో నా నమ్మకం నువ్వే జగనన్న

**తెనాలి, ఏఫ్రియల్ 12, ప్రభాత వార్త :** తాడికొండ నియోజకవర్గం తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామంలో గురువారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్, ప్రభుత్వ సలహాదారు తాడికొండ నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, జెసిఎస్ కన్వీనర్లు తాళ్ళ శ్రీనివాసరెడ్డి, గ్రామ కన్వీనర్లు, గృహసారధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారి అనుమతితో తలుపలపై జగనన్న స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పేద మహిళకు నాలుగు చక్రాల బండి అందజేత

**సత్తెనపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** కలాం చేయూతలో భాగంగా కౌన్సిలర్ కాకుమాను రవి ఆధ్వర్యంలో 21వ వార్డులో బుధవారం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు హాజరయ్యారు. పేద మహిళ పుట్టా సామ్రాజ్యంకు నాలుగు చక్రాల ట్రైర్ల బండిని అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఆయన అభినందనలు తెలిపారు. వెలుగూరి శరత్‌బాబు తన మిత్రులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషమని మంత్రి అంబటి రాంబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగూరి శరత్‌బాబు, బి.నరసింహారావు, మౌలాలి, మహబీబుల్లా, శిరిగిరి వెంకట్రావు, దేవదాసు, జానీ తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాది సయ్యద్ అబ్దుల్ రహీంకు జన్మదిన శుభాకాంక్షలు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన సీనియర్ న్యాయవాది సయ్యద్ అబ్దుల్ రహీంకు జన్మదిన శుభాకాంక్షలను బుధవారం పలువురు తెలియజేశారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చిన్నం మణిబాబు, జై భీమ్ భారత్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నలగడ్డ విజయ్‌కుమార్ అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.



## ట్రాఫిక్ రూల్స్‌ను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

**సత్తెనపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ట్రాఫిక్ రూల్స్‌ను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచంద్రస్వామిజీ అన్నారు. బుధవారం సాయి గాయత్రీ ధ్యాన మందిరంలో అభయ ఫౌండేషన్, జనచైతన్య సమితి భవానీ డ్రైవింగ్ స్కూల్ ద్వారా ఉచిత కారు డ్రైవింగ్ శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలచంద్రస్వామిజీ మాట్లాడుతూ ఉచిత డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో డ్రైవింగ్‌లో మంచి నైపుణ్యం సంపాదిస్తే ఉపాధి అవకాశాలు అనేకం ఉన్నాయని బాలచంద్రస్వామిజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి విజయ్‌బెన్నిబాబు, సాంబశివరావు, అనీల్‌కుమార్, రాజేశ్వరరావు, శివప్రకాష్, విజయభాస్కర్ పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో హెడ్‌కానిస్టేబుల్ మృతి

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో బుధవారం స్థానిక గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సూర్యనారాయణ మృతిచెందారు. విధుల నిర్వహణలో భాగంగా గుంటూరు కోర్టు పనిపై ఆయన వెళ్తున్నారు. ఆయన వాహనాన్ని నుదురుపాడు రైల్వేస్టేషన్ సమీపంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జిపై టాటాఏసి వాహనం ఢీ కొట్టింది. ఈ సంఘటనపై బ్రిడ్జి పై నుండి క్రిందపడిన సూర్యనారాయణ అక్కడికక్కడే మృతిచెందాడు. కానిస్టేబుల్‌తో పాటు మరొకరు కూడా మృతిచెందినట్లు రూరల్ సి.ఐ. భక్తవత్సలరెడ్డి తెలిపారు.

## ఈబిసి నేస్తం పథకం ఎంతో మేలు చేస్తుంది

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ఈబిసి నేస్తం పథకం ద్వారా అగ్రవర్ణాలకు చెందిన మహిళలకు, వారి కుటుంబాలకు ఎంతో మేలు కలుగుతుందని ఏపి బొందిలి సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, ఏపి బిసి వెల్ఫేర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి శ్రీనివాససింగ్ బుధవారం తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఏటా రూ.15 వేల చొప్పున మహిళల ఖాతాలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నేరుగా జమ చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా బిసి కుల గణనకు ప్రభుత్వం ముందుకు రావడం ఎంతో సంతోషమన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సహకారంతో బిసి భవన్ ఏర్పాటు ఆనందంగా ఉందన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి రూ.30 లక్షలు ఈ భవనానికి కేటాయించారని బొందిలి శ్రీనివాససింగ్ తెలియజేశారు.

## స్మార్ట్ బ్రెయిన్ సంస్థలో వాగ్దేవి విద్యార్థులకు ఉద్యోగాలు

**నరసరావుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** బహుళజాతి సంస్థ అయిన స్మార్ట్ బ్రెయిన్ ఇంజనీర్స్ అండ్ టెక్నాలజీస్ నోయిడ సంస్థలో వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల యాజమాన్యం రాయల శ్రీనివాసరావు, కె.రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, సూదా సురేష్‌బాబు, మద్దుల కోటేశ్వరరావు, ఇస్కేపల్లి కృష్ణకిషోర్ లు తెలియజేశారు. బుధవారం మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మొత్తం తమ కళాశాలలో ఫైనల్‌ఇయర్ చదువుతున్న 31 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు తెలియజేశారు. రిటన్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, హెచ్‌ఆర్ రౌండ్స్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. వారికి ఏడాదికి రూ.2.70 లక్షల వార్షిక వేతనం అందుతుందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు వివరించారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది.



## మేజర్ బిఎస్ఆర్‌కె రాజుకు అత్యుత్తమ అవార్డు

**నరసరావుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** మేజర్ బిఎస్ఆర్‌కె రాజుకు అత్యుత్తమ అవార్డు లభించింది. వివరాలను స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలో బుధవారం ఆయన తెలియజేశారు. తమ కళాశాల నుండి తల్‌సైనిక్ క్యాంప్‌కు ముగ్గురు ఎన్‌సిసి క్యాడెట్స్ న్యూఢిల్లీ వెళ్లడం జరిగిందన్నారు. అదే విధంగా 2022 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోనూ తమ కళాశాల విద్యార్థి పాల్గొన్నారని తెలియజేశారు. దీంతో పాటు రక్తదానం, ట్రీప్లాంటేషన్, క్లీన్ అండ్ గ్రీన్, స్వచ్ఛభారత్, ఫ్లాగ్ డే, స్వచ్ఛ పక్వాడ వంటి అద్భుతమైన కార్యక్రమాలను మేజర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రతిష్ఠాత్మకమైన అవార్డును అందుకోబోతున్న మేజర్ బిఎస్ఆర్‌కె రాజుకు కళాశాల అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా, కమిటీ సభ్యులు బత్తుల మురళి, శేషుకుమార్, పవన్ తదితరులు అభినందనలు తెలిపారు.



## ఎస్పీగా పదోన్నతి పొందిన జిల్లా అదనపు ఎస్పీ బిందుమాధవ్

**నరసరావుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**

పల్నాడు జిల్లా అదనపు ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న జి.బిందుమాధవ్ ఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్పీ కార్యాలయంలో బుధవారం ఆయనను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, పోలీస్ అధికారులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ అదనపు ఎస్పీగా బిందుమాధవ్ విశేష సేవలు అందించారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో తనకు ఎంతో సహకారం అందించారని తెలిపారు. యువ పోలీస్ అధికారి తోడు ఉంటే వారి సామర్థ్యాన్ని ఎంతో గొప్పగా వినియోగించుకోవచ్చని తెలిపారు.

ఆయన విధుల నిర్వహణలో ఎటువంటి శక్తివంచెన లేకుండా పని చేస్తారని తెలిపారు. భగవంతుని ఆశీస్సులు తోడుగా ఉండాలని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత బిందుమాధవ్ మాట్లాడుతూ తనకు సహకారం అందించిన అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామచంద్రరాజు, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, డిఎస్పీలు సి.హెచ్.విజయభాస్కర్, సి.ఐ.లు అశోక్‌కుమార్, భక్తవత్సలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## పేద ముస్లిం కుటుంబానికి ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆర్థిక సహాయం

**నరసరావుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** పేద ముస్లిం కుటుంబానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైందని తెలిపారు. ఈ మాసంలో విశ్వశాంతి కొరకు అల్లాను ప్రార్థించడం జరుగుతుందన్నారు. ఇస్లాంపేటలో షేక్.షర్ఫుద్దీన్ ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. పెద్దదిక్కు అయిన షర్ఫుద్దీన్ రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో ఆ కుటుంబం ఇల్లు గడవడం కష్టంగా ఉందన్నారు. పార్టీ మైనార్టీ సెల్ నాయకులు షేక్.ఖాదర్‌బాషా ఆర్థిక సహాయంతో నిత్యావసర సరుకులు అందించడం జరిగిందని తెలిపారు. ఖాదర్‌బాషాతో పాటు కార్యక్రమంలో పాల్గొన్న ధర్మారావు, పెద్దిరెడ్డి, జిలానీ తదితరులను అభినందిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.



## బిసి భవన్‌కు రూ.25 లక్షలు ఆర్థిక సహాయం అందజేత

**నరసరావుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** రాజ్యసభసభ్యులు బీద మస్తాన్‌రావు తన సొంత నిధుల నుండి నరసరావుపేటలో నిర్మిస్తున్న బిసి భవన్‌కు రూ.25 లక్షలు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిసి నాయకులు ఇ.ఎం.స్వామి, మాడిశెట్టి మోహన్, పి.పూర్ణచంద్రరావు, ఎం.రాంబాబు, వేముల శివ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు ఎం.పి.మస్తాన్‌రావును కలవడం జరిగిందన్నారు. బిసి భవన్‌కు 15 సెంట్ల స్థలాన్ని సాధించిన ఘనత ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి లభించిందన్నారు. అదే విధంగా భవన నిర్మాణానికి సైతం దాతలను స్వయంగా ఎమ్మెల్యేనే సహాయం కోరుతున్నారని వివరించారు. బిసి భవన్‌కు రూ.25 లక్షలు ప్రకటించిన ఎం.పి.మస్తాన్‌రావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



## అధికారపార్టీ ఆరోపణలు అవాస్తవాలు : టిడిపి

**నరసరావుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** అధికారపార్టీ నాయకుల ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలని తనపై వ్యక్తిగతంగా విమర్శలు చేయడం శోచనీయమని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతిపై ఏ రోజైనా తాము సిద్ధమన్నారు. పోలీస్‌శాఖ వద్ద అధికారపార్టీ అనుమతులు తీసుకోవాలన్నారు. సంస్కారం లేకుండా మరోసారి మాట్లాడితే సహించేది లేదని, తగిన బుద్ధి చెప్తామని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హెచ్చరించారు. గంజాయి ఆరోపణలు చేస్తున్న తమ పార్టీ నాయకురాలు జాహ్నవి కోర్టు నుండి బెయిల్ తీసుకొని బయటకు వచ్చిందని తెలిపారు. ఆమెపై ఉన్నవి కేవలం ఆరోపణలు మాత్రమేనని తెలిపారు. అదే విధంగా పేకాట క్లబ్‌లు నడిపే సంస్కృతి తమది కాదన్నారు. 2013 లో పెట్టిన కేసులు సైతం ఇప్పుడు బయటకు తీయడం విడ్డూరంగా ఉందన్నారు. కరోనా సమయంలో ప్రజలకు తాము సేవ చేశామని తెలిపారు. ఆక్సిజన్ సిలెండర్లు, రెమిడెక్స్ ఇంజక్షన్లు ఆ రోజు అక్రమ మార్గంలో బయటకు వెళ్ళాయనేది వాస్తవమన్నారు. అదే విధంగా పోలీసులను అడ్డుపెట్టుకొని సొంత పార్టీ నాయకులపైనా కేసులు పెడుతున్నరని వైకాపా పార్టీపై డాక్టర్ అరవింద్‌బాబు ఆరోపణలు చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు పులిమి రామిరెడ్డి, కడియం కోటి సుబ్బారావు, కుమ్మెత కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్ చేయూత

**నరసరావుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** అగ్ని ప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సహాయ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వివరాలను రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు. తమ ప్రతినిధులు బత్తుల మురళి, ఎంఎన్‌వి శ్రీనివాసగుప్తా, ఆంజనేయులు, చంద్రశేఖర్, కోటేశ్వరరావు, రత్నం, భుజంగరావు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారని తెలియజేశారు. రుద్రవరం గ్రామంలో సంభవించిన అగ్ని ప్రమాద బాధితులకు సంస్థ ప్రతినిధులు కలిసి పరామర్శించారని తెలిపారు. బాధితులకు అవసరమైన వంట పాత్రలు, దుప్పట్లు, నిత్యావసర సరుకులు, హైజీన్ కిట్స్, టార్పలిన్ పట్టలు అందజేశారని తెలియజేశారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ శివశంకర్‌తో పాటు తహశీల్దార్ భవానీశంకర్ అభినందించారు.



## మాట తప్పి దీక్షకు దిగితే ప్రజలు నమ్ముతారా..?

### జనసేన జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

**పిడుగురాళ్ల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** మాట తప్పం మడమ తిప్పం అని ప్రగల్భాలు పలికి రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అదోగతి పాలు చేశారని, ఆరు నెలల్లో బైపాస్ పూర్తి చేస్తామని ఉత్తరకుమారుడు మాటలు పలికిన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి దొంగ దీక్షలకు దిగారని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు ఘాటుగా విమర్శించారు. బుధవారం జనసేన పార్టీ నేతలతో కలిసి ఆయన బైపాస్ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దశబ్దకాలంగా పూర్తి చేయలేని పిడుగురాళ్ల బైపాస్ పనులను అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పూర్తచేస్తామని ప్రజలను నమ్మించి 45 నెలలు గడుస్తున్నా కూడా పూర్తి చేయలేని నిస్సాహాయ స్థితిలో ఉన్నారని విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించే విషయంలో చిత్తశుద్ధి ఉండాలని హితవు చెప్పారు. ఎక్కడైనా అధికార పార్టీ దీక్ష చేస్తుందా.. అధికారంలో ఉంది మీ ప్రభుత్వం.. ముఖ్యమంత్రిగా ఉంది మీ జగన్‌మోహన్‌రెడ్డి.. రోజుకో బటన్ నొక్కే జగన్‌మోహన్‌రెడ్డి పిడుగురాళ్ల బైపాస్‌కు నిధులకు ఎందుకు బటన్ నొక్కడం లేదని ఎద్దేవా చేశారు. ప్రతి శనివారం, ఆదివారం వచ్చి ఆదాయ లెక్కలు చూసుకొని సూట్ కేసులు నింపుకోవడంపై ఉన్న శ్రద్ధ బైపాస్ విషయంలో ఎందుకు లేదని ఎమ్మెల్యే కాసును ప్రశ్నించారు. తాము వచ్చేలోపే దీక్ష విరమించి ఎమ్మెల్యే కాసు వెళ్లిపోయారని, ఇదంతా తూతూ మంత్రమేనంటూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పిడగురాళ్ల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల కాశీం సైదా, ఉపాధ్యక్షుడు పెదకొలిమి కిరణ్, ప్రధాన కార్యదర్శ గుర్రం కోటేశ్వరరావు, షేక్ మదీనా, జిల్లా ప్రోగ్రాం కమిటి సభ్యుడు సలీం, రామాయణం రాము, బేతంచర్ల ప్రసాద్, జానపాడు గ్రామాధ్యక్షుడు పసుపులేటి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి అంబటి సాయి తదితరులు పాల్గొన్నారు.



## వినుకొండ ప్రజలకు ఆజన్మాంతం రుణపడి ఉంటా

### మాజీ ఎమ్మెల్యే మక్కెన

**వినుకొండ, ఏప్రిల్12, ప్రభాతవార్త:** వినుకొండ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం ఆ దేవుడు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని ప్రజలకు ఆజన్మాంతం రుణపడి ఉంటానని మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లిఖార్జునరావు అన్నారు. మండలంలోని మదమంచిపాడు వీరాంజనేయస్వామి తిరునాళ్ల పుర్కరించుకొని ప్రతి సంవత్సరం జాతీయ ఎడ్ల బల ప్రదర్శన పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ పోటీల్లో పాల్గొనేందుకు రెండు తెలుగు రాష్ట్రాలలోని ఔత్సాహిక రైతులు పెద్ద ఎత్తునే పాల్గొంటారు. ఈ పోటీలు చూడటానికి ప్రజలు పెద్ద సంఖ్యలోనే వస్తుంటారు. ప్రజల సౌకర్యార్థం, పెదకంచర్ల గ్రామం దివంగత మాజీ సర్పంచ్ మక్కెన చిన్న రామయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మక్కెన మల్లిఖార్జునరావు 2006 నుంచి ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమం కొనసాగిస్తున్నారు. బుధవారం అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మక్కెన మాట్లాడుతూ తన తండ్రి మక్కెన చిన్నరామయ్య ఆశయాలకు అనుగుణంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీలు చూసేందుకు వచ్చే రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. రైతులు, ప్రజలు తప్పనిసరిగా అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోటప్పనగర్ సర్పంచ్ నంబూరు, శ్రీనివాసరెడ్డి, జంగాలపల్లె సర్పంచ్ బుడ్డయా, గుడివాడ గురునాథం, రెడ్డి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



## వినుకొండ రూరల్ సీఐగా సుధాకర్ బాధ్యతలు

**వినుకొండ, ఏప్రిల్12, ప్రభాతవార్త:** వినుకొండ రూరల్ సీఐగా యు. సుధాకర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. కాగా ఇప్పటి వరకు రూరల్ సీఐగా బాధ్యతలు నిర్వహించిన రమేష్‌బాబు వీఆర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల సబ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది నూతన సీఐ సుధాకర్‌ను కలిసి పూలమాలలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ సుధాకర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.



## వైకాపా అరాచక పాలనకు ముగింపు పలికే రోజులు దగ్గరపడ్డాయి

### ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**వినుకొండ, ఏప్రిల్12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైకాపా అరాచక పాలనకు ప్రజలు ముగింపు పలికే రోజులు దగ్గరపడ్డాయని ఎమ్మెల్సీ ఫలితాలతో అది తేటతెల్లమైందని తూర్పురాయలసీమ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. మార్కాపురంలో జరిగే పార్టీ సమావేశానికి వెళ్తు వినుకొండలో తెదేపా నాయకులను కలిశారు. జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్‌ను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన వైకాపా పాలనపై పలు విమర్శలు చేశారు. రానున్న ఎన్నికల్లో తెదేపా ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు షమీమ్, పి.వి సురేష్‌బాబు, పత్తి పూర్ణ, వి. పేరయ్య, ఎం. సుబ్బారావు, సుధాకర్, జానీ, మురళీకృష్ణయాదవ్, రోడ్డా వీరాంజనేయరెడ్డి, రావుల మల్లేశ్వరరావు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.



## సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

**వినుకొండ, ఏప్రిల్12, ప్రభాతవార్త:** సీఎం సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు అన్నారు. నియోజకవర్గ పరిది లో అర్హులైన 22 మందికి రూ. 18.81 లక్షలు చెక్కులను అందజేశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ ప్రభుత్వం పేదల పక్షపాతి అన్నారు. పేదల ఆర్యోగంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి ఆధ్వర్యంలో ధర్నా

**సత్తెనపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర ్యంలో ధర్నా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ధర్నా సందర్భంగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిరసనను విరమించాలని అధికారులు టిడిపి నాయకులను కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కోడెల శివరామ్ మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. రైతులు ఎన్నో ఇబ్బందులతో వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. ధర్నా కార్యక్రమానికి మద్దతు తెలిపేందుకు తాను వస్తే ఎందుకు అడ్డుకుంటున్నారని పోలీసులను ప్రశ్నించారు. సాగునీటిని వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



## న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన

**సత్తెనపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం చట్టాలపై అవగాహన కల్పించారు. కమిటీ ఛైర్మన్ బి.నాగ వెంకటలక్ష్మి సూచనల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. సుగాలి కాలనీలో జరిగిన కార్యక్రమంలో షెడ్యూల్ తెగలు, వెనుకబడిన తరగతుల వారికి చట్టాలపై అవగాహన కల్పించారు. లీగల్ సెల్ కమిటీ మెంబర్ వెలుగూరి సుబ్బరాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరికీ చట్టాలపై అవగాహన అవసరం ఎంతైనా ఉందన్నారు. పారా లీగల్ వాలంటీర్ షేక్.సుభాని మాట్లాడుతూ సమాజంలో అందరూ తమ హక్కులతో పాటు విధులను గుర్తు పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు దివ్వెల శ్రీనివాసరావు, మహిళా పోలీస్ విజయలక్ష్మి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కోడెల శివరామ్ వాహనాన్ని అడ్డుకున్న పోలీసులు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ నాయకులు కోడెల శివరామ్‌ను బుధవారం పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శివరామ్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఆయకట్టు కింద సాగునీరు నిలిపివేశారని తెలిపారు. అకస్మాత్తుగా పంటలకు సాగునీరు నిలిపివేయడం దుర్మార్గమన్నారు. పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. వారికి అండగా తాను నిలుస్తానని తెలిపారు. రైతులకు సంఘీభావం తెలుపుతూ నిరసన తెలిపితే పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమని డాక్టర్ కోడెల శివరామ్ తెలియజేశారు.



## కుల నిర్మూలన పోరాటసమితి సమావేశం

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** కుల నిర్మూలన పోరాటసమితి జిల్లా సమావేశం బుధవారం నిర్వహించారు. స్థానిక ఎన్‌జిఓహోంలో ఈ కార్యక్రమం జరిగింది. మహాత్మ జ్యోతిరావుపూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జరిగే సభలను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ కోరారు. ఈ నెల 14న రొంపిచర్ల మండలం గోగులపాడు ఎస్టీ కాలనీలో పూలే, అంబేద్కర్ జయంతి సభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, బ్రహ్మయ్య, సతీష్, కోటి, అంజి, శ్రీను, రామారావు, కంభాల ఏడుకొండలు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ తప్పిదాలతోనే బైపాస్ పనులు ఆలస్యం

**పిడుగురాళ్ల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** గత ప్రభుత్వ తప్పిదాలతోనే బైపాస్ పనులు ఆలస్యమయ్యాయని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మండిపడ్డారు. తుమ్మలచెరువు టోల్‌ప్లాజా వద్ద బుధవారం నిర్వహించిన దీక్షలో ఆయన మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వంలో కమిషన్లు దండుకోవడమే సరిపోయిందని, ప్రజలకు అవసరమైన పనులపై దృష్టి పెట్టలేదని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజల ఇబ్బందులను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్లామని, జగనన్న సానుకూలంగా స్పందించి పెండింగ్లో ఉన్న బిల్లులతోపాటు అనుమతులు మంజూరు చేయించారని చెప్పారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి నాటికి బైపాస్ పనులు పూర్తి చేసి ప్రజలకు అంకితమిస్తానని హామీనిచ్చానని, పనులు పూర్తి కాకపోవడం



వలన దీక్షకు దిగానని చెప్పారు. నిర్ణీత సమయానికి క్యాబ్ సంస్థపనులు పూర్తి చేయలేదని అన్నారు. ప్రజలకిచ్చిన మాటకు కట్టుబడి ఉన్నందునే అధికారపక్షంలో ఉన్నప్పటికీ దీక్షకు కూర్చున్నానని వివరించారు. అలాగే మెడికల్ కళాశాల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు.

**జూన్ 30 నాటికి బైపాస్ పనులు పూర్తి : క్యాబ్ సంస్థ ప్రతినిధులు**

జూన్ 30వ తేదీ నాటికి బైపాస్ పనులు పూర్తి చేస్తామని క్యాబ్ సంస్థ ప్రతినిధుల తెలిపారు. గత ప్రభుత్వంలో తమ సంస్థకు రావాల్సిన నిధులు మంజూరు కాకపోవడంతో బైపాస్ పనులు ఆలస్యమయ్యాయని వివరణ ఇచ్చారు. గతంలో ల్యాండ్ అక్రియేషన్‌కు సంబంధించిన అధికారులు స్పదించలేదన్నారు. బైపాస్ పనులపై ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తమతో చర్చించారన్నారు. పెండింగ్ అనుమతులు ఇప్పించడంతోపాటు నిధులు మంజూరులో తమకు సహకరించారని చెప్పారు. రైల్వే అనుమతులు మంజూరులో జాప్యం జరిగిందని, ఇప్పుడు వాటికి సంబంధించిన అనుమతులు కూడా మంజూరయ్యాయని చెప్పారు. వచ్చే నెల నుంచి పిల్లుట్ల రోడ్డు నంచి కొన్ని వాహనాలను మరల్చుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# అక్కాచెల్లెమ్మలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## ఎమ్మెల్యే పీఆర్కే

**వెల్దుర్తి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** అక్కా చెల్లెమ్మలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో బుధవారం నిర్వహించిన వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలోని 640 మహిళా సంఘాలకు రూ. 3.76 కోట్లు మంజూరయ్యాయన్నారు. మహిళలు ఆర్థికంగా రాణించేందుకు ప్రభుత్వం ఆసరా పథకం ప్రవేశపెట్టిందన్నారు. త్వరలోనే మండలంలో వరికపూడిశెల ప్రాజెక్ట్‌కు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భూమిపూజ చేయనున్నట్లు చెప్పారు. అనంతరం ఆసరా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి బోరును ఆయన ప్రారంభించారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ చింతా శివరామయ్య, ఉపాధ్యక్షుడు రాయంకుల గోపాలరావ, అలుగుమల్లి సంజీవరెడ్డి పాల్గొన్నారు.



# భూసార పరీక్షలతో రైతులకు ఎంతో మేలు

**రెంటచింతల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** భూసార పరీక్షలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఏవో బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన రెంటచింతలలోని పొలాల్లో మట్టి సేకరణ కార్యక్రమం నిర్వహించారు. భూసార పరీక్షలతో భూమిలోని ఎరువుల మోతాదును తెలుసుకోవచ్చన్నారు. దీని ద్వారా ఎరువుల వాడకంలో ఖర్చు తగ్గించుకోవచ్చన్నారు. పోషకాలను తగిన మోతాదులో అందించి పంటలో అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. అనంతరం దీనిపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు రైతు భరోసా కేంద్రాల ద్వారా సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు.



# ముస్లింల పాలనకు సజీవసాక్ష్యం

## నేడు శిథిలావస్థకు చేరువ - నిధుల కోసం ఎదురుచూపు

**రెంటచింతల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** పల్నాట ముస్లింల పాలనకు సజీవ సాక్ష్యమది.. ఔరంగజేబు పాలనలో నిత్యం ప్రార్థనలతో సిరి సంపదతో తులతూగిన నిర్మాణమది.. కాలం గడిచింది.. రాజులు గతించారు.. కానీ సాక్ష్యాలు సజీవంగా మిగిలాయి.. నాటి చరిత్రను పదిలంగా దాచుకోవాలనే ఆలోచన ఎవరికీ పట్టడం లేదు.. కొద్ది కొద్దిగా ఆ నాటి కట్టడాలు కనుమరుగవుతున్నాయి.. బావి తరాలకు అందాల్సిన చరిత్ర ఒక చరిత్రగానే పుస్తకాల్లో మిగిలేలా అనిపిస్తోంది..



1667 కాలంలో మహమ్మదీయ రాజు ఔరంగజేబు మండలంలోని తుమృకోటలో అలంఘీర్ మసీదును నిర్మించారు. ఈ ప్రాంతాన్ని ఆయన రాజధానిగా చేసుకొని 26 సంవత్సరాలపాటు పాలించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. నాటి చరిత్ర ఆధారాలు కనుమరుగైనప్పటికీ అలంఘీర్ మసీదు సజీవ సాక్ష్యంగా మిగిలింది. అయితే ప్రస్తుతమది శిథిలస్థితికి చేరుకుంది. దీన్ని కాపాడుకునేందుకు ముస్లిం పెద్దలు ఎంతగానో శ్రమిస్తున్నారు. మండల పరిధిలో 12 మసీదులు దాకా ఉన్నాయి. ఈనెల 23వ తేదీన రంజాన్ పర్వదినం రాబోతోంది. మసీదు మరమ్మతులకు నిధులు లేకపోవడంతో ఏం చేయాలో పాలుపోక ఆవేదన చెందుతున్నారు.

ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు

గత టీడీపీ హయాంలో రంజాన్ పండుగ వచ్చిందంటే జిల్లాకు రూ. కోటి వరకు కేటాయించే వారు. ఆ నగదుతో మసీదులకు రంగులు, సున్నాలు వేసుకొని తగిన స్థాయిలో మసీదులను సుందరంగా తీర్చిదిద్దుకునే వారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని టీడీపీ ముస్లిం మైనార్టీ నేతలు షేక్ బుజ్జి, మీరా, మాజీ కోఆప్షన్ సభ్యుడు సైసావలి అన్నారు. మసీదు గాలి గోపురమైతే పతన స్థితికి చేరిందని ఆవేదన చెందారు. ప్రజాప్రతినిధులు దృష్టి సారించి ఎంతో చరిత్ర కలిగిన మసీదును కాపాడుకునేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

**అమృతలూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**

మహాత్మాజ్యోతిరావు ఫూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబూ జగజ్జీవన్‌రామ్ వంటి మహనీయులు ఏప్రిల్ నెలలో జన్మించారని, పేద కుటుంబాలు అయినా కష్టపడి చదువుకుని దేశంలో ఎందరికో ఆదర్శంగా నిలిచారని మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ అన్నారు. బుధవారం అమృతలూరు జడ్పి ఉన్నతపాఠశాల విద్యార్థులు నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపికయ్యారు. అమృతలూరు ఉన్నత పాఠశాలలో హెచ్ఎం పి నిరంజన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను అభినందించారు. నలుగురు విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి రూ.1116ల చొప్పున మైనేని రత్నప్రసాద్, నాదెళ్ల దివాకర్, క్రొత్తపల్లి భాస్కరావు, గుత్తికొండ శాంతకుమారిలు ప్రోత్సాహక బహుమతి అందించగా స్వర్గీయ ఎన్‌టిరామారావు శత జయంతి సందర్భంగా 100 సేవా కార్యక్రమాల్లో భాగంగా ఎన్‌టిఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో పావులూరి మధుసూధనరావు, గుత్తికొండ శాంతకుమారిల చేతులమీదుగా అందజేశామన్నారు. కేంద్రం ఇచ్చే ఈ ప్రతిష్టాత్మక స్కాలర్‌షిప్ సాధించటానికి కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయులకు పెన్నులు, కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పావులూరి సాంబశివరావు, పెరికల విజయకుమార్, అమర్తలూరి వెంకయ్య, ఉపాధ్యాయులు గిరి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణంలోని 10వ వార్డులో ఇఫ్తార్ విందు

**చిలకలూరిపేటటౌన్, ఏప్రిల్12, ప్రభాతవార్త:** పట్టణంలోని 10వ వార్డుకు చెందిన జిల్లా టిడిపి నాయకుడు షేక్ అబ్దుల్ మజీద్ తన నివాసం వద్ద రంజాన్ పండుగను పురస్కరించుకొని తన నివాసం వద్ద రంజాన్ ఉపవాస దీక్షలు పాటిస్తున్న వెయ్యిమందికి ఇఫ్తార్ విందును మంగళవారం రాత్రి ఏర్పాటుచేశారు. ఈ విందులో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, జిల్లా టిడపి మైనారిటి సెల్ నాయకులు షేక్ రసూల్, ఆల్లాభక్షు, స్దానిక పార్టీ నాయకులు జిసి యూత్ షేక్ కరిముల్లా, అజారుద్దిన్, మహ్మద్ రఫీ, మహ్మద్ మాలిక్ పాల్గొన్నారు.



## తనను ఎన్నుకున్న ప్రజలకు, గ్రామానికి ఏమిచేయలేక సర్పంచ్ పదవికి రాజీనామా చేసిన రవికుమార్

**నాదెండ్ల, ఏప్రిల్12, ప్రభాతవార్త:** మండలంలోని బుక్కాపురం గ్రామ సర్పంచ్‌గా పనిచేస్తున్న అల్లడి రవికుమార్ బుధవారం సర్పంచ్ పదవికి రాజీనామా చేశారు. ఈ రాజీనామా పత్రాన్ని జిల్లా పంచాయితి అదికారి విజయభాస్కర్‌రెడ్డికి అందచేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తాను సర్పంచ్‌గా గెలిచిన రెండు సంవత్సరాల కాలంలో తన గ్రామానికి, గ్రామంలోని ప్రజలకు ఏమి చేయలేకపోయానని తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధులు ఏమి రావటంలేదని, అందువలనే తన సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తున్నానని, ఇది ఏంతో సంతోషంగా ఉందని తెలిపారు.



# ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మామ మల్లారెడ్డికి యడ్లపాడు వద్ద రోడ్డు ప్రమాదం

**యడ్లపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**

యడ్లపాడు గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై బుధవారం కారు అదుపుతప్పి ప్రమాదానికి గురైన సంఘటన చోటుచేసు కుంది. నెల్లూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మామ మల్లారెడ్డి ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారానికి వెళ్లి తిగిరి వస్తుండగా జాతీయ రహదారిపై యడ్లపాడు వద్ద అకస్మాత్తుగా కుక్క అడ్డు రాగా దానిని తప్పించే క్రమంలో వాహనం అదుపుతప్పి సర్వీస్ రోడ్డులోకి దూసుకెళ్లటం జరిగిందని స్దానికులు తెలుపుతున్నారు. మల్లారెడ్డి తలకు గాయం కావడంతో చిలకలూరిపేట వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మల్లారెడ్డి తలకు పది కుట్లు వరకు పడ్డాయని, కారులో మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారని తెలుపుతున్నారు.



# స్ఫూర్తిదాయకం తుమ్మలపాలెం అమరుల త్యాగాలు

## ..భారీ బహిరంగ సభ..నేడు

**యడ్లపాడు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**

కమ్యూనిస్టు అమరవీరుల విప్లవ చరిత్రలో తుమ్మలపాలెం మృతవీరుల చరిత్ర తలమానికంలాంటిదని, స్ఫూర్తిదాయకం అ అమరుల త్యాగాలు అని నాటి కార్యక్రమాలలో పాల్గొన్న కొందరు వ్యక్తపరుస్తున్న భావాలు. ప్రతిసంవత్సరం ఏప్రిల్ 13వ తేది మండల పరిధిలోని బోయపాలెం సమీపంలో ఉన్న మృతవీరుల సంస్మరణ సభ జరుగునున్నది.

.. భూమికోసం, వెట్టిచాకిరి నిర్మూలన కోసం 1950 ప్రాంతములో తెలంగాణాలో జరిగిన చారిత్రాత్మక రైతాంగ పోరాటానికి మద్దతుగా పాత గుంటూరు జిల్లాలో రైతుకూలీ ఉద్యమాలు నిర్మించి పాలకుల తుపాకీ గుళ్ళకు బలైన 17 మంది కమ్యునిస్టుల స్మారక చిహ్నం తుమ్మలపాలెం వద్ద అమర్‌నగర్‌లో సమాధులు నిర్మించారు. 16వ నంబర్ జాతీయ రహదారి ప్రక్కన మండల పరిధిలోని మద్రిపాలెం వద్ద ఈ సమాధులు ఉన్నాయి.



.. కమ్యూనిస్టు ఉద్యమ మహారధులు కీశే పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, చండ్ర రాజేశ్వరరావు, కొల్లావెంకయ్య, కరణం రంగారావు, ఎం బి సుబ్రహ్మణ్యం అమరువీరుల స్తూపాలను అవిష్కరించినట్లు వారు తెలుపుతున్నారు. 1951 ఏప్రిల్ 13వ తేదిన తొలి స్మారక సభ జరిగిందని, 1919 జలియన్‌వాలా బాగ్ దురంతరం కూడా ఏప్రిల్ 13వ తేదిన జరిగిందని, అరోజన దేశ స్వాతంత్ర్యం కోసం ప్రదర్శన జరిపి బహిరంగ సభలో పాల్గొన్న దేశభుక్తులను బ్రిటీష్ డయ్యర్ సైన్యం కాల్చి చంపిందన్నారు. అప్పటి నుండి క్రమం తప్పకుండా ఏప్రిల్ 13న జాతీయ మృతవీరుల దినోత్సవంగా ప్రకటించారన్నారు. స్వాతంత్ర్యానంతరం ప్రజల కోసం ప్రాణాలర్పించిన యువకమ్యూనిస్టులు కూడా 13నే జరుపుకోవటం జరుగుతుందన్నారు.

చిలకలూరిపేట మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన కట్టా దామోదరం, దండా అంకమ్మ, అళ్ల వెంకయ్య, పెదనందిపాడు మండల పరిధిలోని పాలపర్రుకు చెందిన బండారు వెంకటప్పయ్య, ప్రకాశం జిల్లా మండల కేంద్రమైన యద్ధనపూడికి చెందిన దమ్ము పోతురాజు, పురుషోత్తమ పట్నానికి చెందిన మూకిరి మోషేలను 1960 ఏప్రిల్ మద్రిపాలెం మరియు తుమ్మలపాలెం సమీపంలో పోలీసులు చిత్ర హింసలు పెట్టి చంపివేశారన్నారు. మృతదేహాలను చూసిన గోర్రల కాపరులు సమాచారం అందించటంతో మరణించిన వారి అచూకీ ప్రజలకు తెలిసిందన్నారు. అనంతరం వీరిని అక్కడే కమ్యూనిస్టులు సమాధులు ఏర్పాటు చేసారన్నారు.

అదే సమయంలో జిల్లాలో పలుచోట్ల 11మందిని వివిధ రకాలుగా కాల్చి చంపారని వారిలో గోరంట్లపాలెంకు చెందిన రైతు నాయకుడు దండా నారాయణస్వామి, చిలకలూరిపేటకు చెందిన కార్మికనాయకుడు పిల్లి అంకమ్మ, వేలూరుకు చెందిన కొండ్రగుంట రాములు, గడ్డం మోషే, కాకాని చెందిన రైతుకూలీ ఏనుగుపాలెం కోటయ్య, దొంగపాడుకు చెందిన నెలకుదిటి సత్యనారాయణ, తల్లం శ్రీమన్నారాయణ, యద్ధనపూడి వాసి దీపం గంశయ్య, యడ్లపాడు చెందిన కోనేటి బ్రహ్మయ్య ఉన్నారని, వీరందరి స్మృత్యర్థం ఇక్కడ సమాధులు నిర్మించారన్నారు. ఈ సందర్భంగా జరిగే మృతవీరుల సంస్మరణ సభకు వామపక్ష ఐక్యవేదిక అధ్వర్యాన సన్నాహాలు చేస్తున్నారన్నారు.

# మంగళగిరి ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టులో అగ్నిప్రమాదం

**మంగళగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** మంగళగిరి బైపాస్ రోడ్డులోని ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టులో బుధవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం మంగళగిరి బైపాస్‌రోడ్డులోని ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టు కార్యాలయంలో బ్యాటరీల నుండి గ్యాస్ లీకై కార్యాలయంలో భారీగా పొగ అవరించింది. దీనితో ఉద్యోగుల సందర శ్శకులు దట్టమైన పొగలు ఆవరించడంతో ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. సమాచారం తెలుసుకున్న మంగళగిరి అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన ప్రాంతానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. అగ్నిమాపక సిబ్బంది కార్యాలయంలో భారీగా పొగ చేరుకుపోవడంతో చేసేది లేక పొగ బయటకు వెళ్ళేలా కార్యాలయ అద్దాల పగలగొట్టి ఎటువంటి ప్రమాదం జరగకుండా నివారించారు. ఎలక్ట్రానిక్ పరికరాలు షార్టు సర్క్యూట్ కావడం వల్లనే ఈ భారీ పొగ ఏర్పడినట్లు తెలుస్తుంది.



# యర్రబాలెంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

## -ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి

**తాడేపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**

మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని యర్రబాలెం గ్రామం 3వ సచివాలయం ఇండ స్ట్రీయల్ ఏరియా పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు--"మా నమ్మకం నువ్వే జగన్" కార్యక్రమాన్ని ఆప్కో చైర్మన్, వైసీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి ప్రారంభించారు. జగనన్న అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరుగుతూ వివరిస్తూ జగనన్నకు మద్దతు తెలియజేస్తూ స్టిక్కర్లు అంటిస్తున్నారు. కార్యక్రమంలో షేక్ గౌస్ (సోషల్ మీడియా నియోజకవర్గ కో–కన్వీనర్), పఠాన్ భాషా, గాలి జాను, దానబోయిన నాగయ్య, మెరుగ నాగేశ్వరరావు, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గృహసారధులు పాల్గొన్నారు.



# మోదీ ప్రధాని అయ్యాక పత్రికా స్వేచ్ఛ దిగజారుతుంది

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**తెనాలి, ఏఫ్రియల్ 12, ప్రభాత వార్త :** అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను కట్టడి చేసే విధంగా నిబంధనల్లో మార్పులు చేసుకున్నారని మోదీ ప్రధాని అయ్యాక పత్రికా స్వేచ్ఛ దిగజారుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాలకుల తీరును ఎండగట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో పట్టణ



కళాకారుల సంఘ భవనంలో ఏర్పాటు చేసిన కళాకారుల శిక్షణా శిబిరంలో బుధవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర నాయకులు ముప్పాళ్ళ నాగేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ ఫేస్ అస్త్రం పేరుతో పత్రికా స్వేచ్ఛను నిషేదించడం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్రికా స్వేచ్ఛను తమ చేతుల్లోకి తీసుకుంటున్నాయన్నారు. రాబోయే రోజుల్లో సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వచ్చే వార్తలను రాకుండా అడ్డుకునే కుతంతాలకు పాల్పడబోతున్నారన్నారు. పత్రికా స్వేచ్ఛపై ఉక్కుపాదం మోపడంలో ప్రపంచ దేశాల్లో భారతదేశం 150వ స్థానంలో ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్రికా స్వేచ్ఛను తమ గుప్పెట్లో పెట్టుకోవాలని చూస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ నియంతను తలపిస్తున్నారని, రాష్ట్రంలో ఉన్న పత్రికల్లో వ్యతిరేక వార్తలు రాయకూడదు, కాని సాక్షిలో మాత్రం ఎలాంటి వార్తలు అయినా వ్రాసుకోవచ్చునని విధానం కొనసాగిస్తున్నారన్నారు. వ్యతిరేక వార్తలు వస్తే సిఐడి అధికారులను పంపి దాడులు చేయడం, తప్పుడు కేసుల్లో ఇరికించే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దుర్మార్గంగా పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నాయని రామకృష్ణ ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకునే ప్రతి పోరుడు అంశాలను ఖండించాలన్నారు. స్వేచ్ఛగా వార్తలు వ్రాయడానికి ఆ అంశాలను ప్రజలకు తెలియజేయడానికి ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ అవసరం అన్నారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న దాఖలాలు లేని కొంత మంది రాజకీయాల్లోకి వచ్చారన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల దుశ్చర్యలను నిరశిస్తూ వాడవాడల సభల ద్వారా వామపక్ష పార్టీలు ప్రచారం చేస్తున్నాయన్నారు. తమ నినాదం దేశంలో నరేంద్రమోదీ, రాష్ట్రంలో జగన్ పదవుల నుండి దిగిపోవాలనేది తమ లక్ష్యంగా తెలిపారు. మోదీ ప్రభుత్వాన్ని దించడానికి దేశంలో 21ప్రతిపక్ష పార్టీలు ఒకే వేదికపై ఏకమవుతున్నాయని, మేము కూడా వారితో కలసి పోరాటం చేస్తామన్నారు. జగన్ ప్రభుత్వం అరాచక విధానాలను నిరశిస్తున్నామన్నారు. జగన్ ముందస్తు ఎన్నికలకు వెళితే ముందుగానే ఇంటికి వెళతారని జోస్యం చెప్పారు. జగన్ పోవాలన్నదే తమ ఆకాంక్షగా రామకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఐ నాయకులు, ప్రజానాట్య మండలి నాయకులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

## : సమీక్షా సమావేశంలో ప్రత్తిపాటి పిలుపు

**చిలకలూరిపేట, ఏప్రిల్12, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బుధవారం తన నివాసంలో జరిగిన నియోజకవర్గ క్లస్టర్, యూనిట్‌ఇన్‌చార్జిలు, బూత్‌లెవల్ కన్వీనర్ల సమీక్షా సమావేశంలో పాల్గొన్న పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలలో టిడిపి కన్వీనర్లు ఉత్సాహంగా ఉండాలని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండాలని, ప్రతి బూత్ కన్వీనర్ తమ పరిధిలోని ఓట్లను



ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, ఏదైనా ఓటు తొలగించిన ఎడల అధికారులకు పిర్యాదుచేసి ఆ ఓట్లను మరలా అదే పోలింగ్‌బూత్‌లోకి వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇప్పటికే ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం క్రింద ఎవరెవరు ఏ స్దాయిలో నిర్వహించారో తెలుసుకొని, ఒటర్ల పరిశీలన, హౌస్ మ్యాపింగ్‌తో సహ ఇతర కార్యక్రమాలలో పుంజుకోవాలని పిలుపునిచ్చారు. 2022 ఒటర్లు జాబితాలనే కాకుండా దానిని 2023 జాబితాతో సరిచూసుకోవాలన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత ప్రజలలో స్పష్టంగా కనిపిస్తుందని ఈ సందర్భంగా వివరించారు. కొంతమంది తమకు వస్తున్న ప్రభుత్వ పథకాలు కట్‌చేస్తారేమోనని భయపడుతునా న్నరని, ఎన్నికలు దగ్గరకు వచ్చేకొద్ది వారు నేరుగా బయటకు వచ్చి జగన్ సర్కారుపై తిరగబడేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రత్తిపాటి వివరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, పార్టీ నాయకులు మద్దిబోయిన శివ, ఆరె మల్లిఖార్జునరావు, మురకొండ మల్లిబాబు, షేక్ రసూల్, షేక్ అబ్దుల్‌భాష, ఎంబిటి వహబ్, వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# షేక్ మీరాసా భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, ఏప్రిల్12, ప్రభాతవార్త:**

పట్టణంలోని 10వ వార్డుకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు షేక్ మీరాసా బుధవారం మృతిచెందారు. కాగా ఆయన బౌతికకాయాన్ని మీరాసా నివాసం వద్ద మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, మద్దూరి వీరారెడ్డి, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, షేక్ అజారుద్దిన్, షేక్ రసూల్, షేక్ కమాల్‌భాషా, షేక్ అబ్దుల్ మజీద్, షేక్ దరియావలి, షేక్ జానీభాషా, బెజ్జం రవి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



# నందిగం కోటేశ్వరమ్మ భౌతికకాయానికి ఘననివాళి

**నాదెండ్ల, ఏప్రిల్12, ప్రభాతవార్త:** మండలంలోని ఎండుగుంపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకురాలు నందిగం కోటేశ్వరమ్మ బుధవారం మృతిచెందారు. కాగా వారి నివాసానికి మాజీమంత్రి ప్రత్తిపాటి వెళ్లి కోటేశ్వరమ్మ బౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కొక్కిరాల నాసరయ్య ఇటీవల మృతిచెందారు. కాగా వారి నివాసానికి మాజీమంత్రి ప్రత్తిపాటి వెళ్లి నాసరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, మద్దూరి వీరారెడ్డి, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, గట్టినేని రమేష్, నందిగం నాగబాబు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.



# టి ఆంథోనమ్మ భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, ఏప్రిల్12, ప్రభాతవార్త:**

పట్టణంలోని 12వ వార్డుకు చెందిన టిడిపి నాయకురాలు తెలగతోటి ఆంథోనమ్మ బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి వారి నివాసానికి వెళ్లి ఆంథోనమ్మ బౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, మద్దూరి వీరారెడ్డి, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, జరుగుమల్లి చిన్నయ్య, వడ్డాని సుబ్బారావు, మాణిక్యరావు, పిల్లి లెనిన్, షేక్ అజారుద్దిన్, బెజ్జం రవి, షేక్ రసూల్, షేక్ అబ్దుల్ మజీద్, పిల్లి కోటి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



# మాకు సాయం చేయండి: భారత్ ప్రధానికి జెలెన్‌స్కీ లేఖ

**ఢిల్లీ, ఏప్రిల్ 12:** అదనపు మానవతా సాయం కోరుతూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ భారత్ ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు.



రష్యా దాడితో సంక్షోభంలో చిక్కుకుపోయిన ఉక్రెయిన్ ఈ మేరకు అభ్యర్థన చేసింది. ఈ లేఖ గురించి భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. యేడాదికిపైగా ఉక్రెయిన్ దేశం రష్యా దురాక్రమణను ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో ఆ దేశ విదేశాంగ ఉపమంత్రి ఎమినే జపరోవా భారత్‌లో పర్యటిస్తున్నారు. ప్రధాని మోడీని ఉద్దేశించి జెలెన్‌స్కీ రాసిన లేఖను ఆమె విదేశాంగ శాఖకు అందించారు. వైద్య సామాగ్రి వంటి అదనపు మానవతా సాయం అందించాలని అందులో కోరాఉ. అందుకు భారత్ ముందుకు వచ్చిందని వెల్లడిస్తూ మన విదేశాంగ సహాయ మంత్రి మీనాక్షి లేః ట్విట్టర్‌లో స్పందించారు. అలాగే ఉక్రెయిన్ పునర్నిర్మాణం భారత సంస్థలకు ఓ అవకాశమని జపరోవా తెలిపారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించేందుకు సోమవారం భారత్ నుంచి ఆమె మరింత సహకారాన్ని కోరారు. మోడీ, ఇతర ఉన్నతాధికారులు తమ దేశంలో పర్యటించాలని అభ్యర్థించారు. అయితే ఇతర దేశాలతో భారత్‌కున్న సంబంధాల విషయంలో సూచనలు చేసే స్థితిలో తమ దేశం లేదన్నారు.
రష్యా నుంచి భారత్ భారీ స్థాయిలో చమురు దిగుమతి చేసుకుంటోన్న విషయం విదితమే. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఈ దిగుమతులు పెరిగాయి. యుద్ధం తర్వాత మొదటిసారి భారత్‌లో పర్యటిస్తోన్న ఆమె, మనదేశంపై ప్రశంసలు కురిపించారు. భారత్ ఒక గ్లోబల్ ప్లేయర్, విశ్వ గురువు అని నేను భావిస్తున్నాను అని అన్నారు.

## సవాళ్లు ఎదురవుతున్నా నా కార్యక్రమంలో పాల్గొన్నారు
## రాజస్థాన్ సిఎం గెహ్లాత్‌కు ప్రధాని మోడీ ప్రశంసలు

**జైపూర్, ఏప్రిల్ 12:** రాష్ట్రంలో రాజకీయ సమస్యలు సవాళ్లు ఎదుర్కొంటున్నా రాజస్థాన్‌ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాత్ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారని ప్రధానిమోడీ ప్రశంసలు కురిపించారు. ఒక కాంగ్రెస్ ముఖ్యమంత్రిని ఎన్‌డిఎ ప్రధాని మోడీ ప్రశంసించడం ఇపుడు దేశ వ్యాప్తంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎన్నో సవాళ్లు, సమస్యలు ఎదుర వుతున్నప్పటికీ ముఖ్యమంత్రి గెహ్లాత్‌జీ అభివృద్ధి కార్య క్రమాల్లో పాల్గొన్నారని, తాను ప్రారంభిస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారని, హృదయపూర్వకంగా స్వాగిస్తున్నట్లు మోడీ వెల్లడించారు. జైపూర్ జంక్షన్ రైల్వేస్టేషన్‌లో రాజస్థాన్‌కు కేటాయించినమొట్టమొదటి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, రాజస్థాన్ గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రా తదితరులుకూడా హాజరయ్యారు. రైల్వేబోర్డుఛైర్మన్; రైల్వే మంత్రి ఇద్దరూ కూడా రాజస్థాన్‌నుంచి వచ్చినవారేనని, గెహ్లాత్‌జీచేతుల్లో రెండు లడ్డూలు ఉన్నాయని వీరిద్దరినీ ప్రస్తావిస్తూ సంభోదించారు. ఒకరు రైల్వే మంత్రి అయితే మరొకరు రైల్వేబోర్డుఛైర్మన్ ఇద్దరూ మీరాష్ట్రం వారేనని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత వేగంగా జరగని పనులు ఇపుడు సత్వరమే జరుగుతున్నాయని, మీకు నాపై ఎంతో నమ్మకం ఉందని, అందువల్లనే ఆపనులను నాముందు ప్రస్తావించారన్నారు. మీనమ్మకం, మీ విశ్వాసం మీతోనా స్నేహానికిశక్తినిచ్చిందన్నారు. మీస్నేహంలో నాపై ఉన్న నమ్మకానికి ఎంతో కృతజ్ఞుడనని మోడీ ప్రశంసించారు. రాజస్థాన్‌లో సచిన్‌పైలట్ నుంచి అశోక్‌గెహ్లాత్ మళ్లీ అంతర్గత పోరును ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. వసుంధరరాజే సింధియా ప్రభుత్వంలో వెల్లువెత్తిన అవినీతిపై విచారణకు గెహ్లాత్‌జీ జంకుతున్నారంటూ పైలట్ ఒకరోజు నిరసనదీక్షను నిర్వహించి హైకమాండ్ ఆగ్రహానికి కూడా గురయ్యారు. ఈనేపథ్యంలోనే బుధవారం రాజస్థాన్‌లో ప్రారంభించిన వందేభారత్‌రైల్ ప్రారంభోత్సవంలో ప్రధానిమోడీ ముఖ్యమంత్రి గెహ్లాత్‌ను ప్రశంసలతో ముంచెత్తారు.

## ప్రపంచదేశాల్లో 68.52కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు
## 68.39 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, ఏప్రిల్ 12:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూ పోతున్నాయి. బుధవారం నాటికిప్రపంచ వ్యాప్తంగా 68.52కోట్లమందికికరోనాసోకి వారిలో 68.39 లక్షలమందిచనిపోయారు. మరో 39,613మందిపరిస్థితి విష మించింది. రికవరీలు 65.78 కోట్లకుపైగా ఉన్నా మరో 2.03 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.82 కోట్లమందికి కరోనాసోకి 20.33 లక్షలమందిచనిపోయారు. మరో 6416 మందిపరిస్థితి ఆందో ళనగా ఉంది. రికవరీలు 24.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.94 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 16.24 లక్షలమందిచనిపోయారు. మరో 6880 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.08 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 21.58 కోట్లకుపైగా నమోదుకాగా 15.42 లక్షలమందిచనిపోయారు. మరో 15,526 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.01 కోట్లకుపైగా నమోదుకాగామరో 1.41 కోట్లమంది ఇప్పటికీ ఆందోళనకరపరిస్థితుల్లో కొట్టు మిట్టాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,170 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6,67,769 మందిపరిస్థితి విషమించినట్లు తెలుస్తోంది. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కేసులుకాగా 2,58,672 మరణాలు సంభవించాయి. రికవరీలు 1.21కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,73,817 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 26,824 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా ఉన్నాయి. వీరుకాకుండా 1,50,408 మందిఇప్పటికీ ఆసుపత్రుల్లో చేరి వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ఆదేశాల హెల్త్ బులిటెన్లు వెలువరించాయి.

## వచ్చేవారమే బైడెన్ సునాక్‌ల భేటీ - ఉత్తర ఐర్లాండ్ సరిహద్దుల్లో పర్యటన



లండన్, ఏప్రిల్ 12: బ్రిటన్‌ప్రధానమంత్రి రిషిసునక్, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌లు వచ్చేవారం భేటీ కానున్నారు. ఉత్తర ఐర్లాండ్‌లో వీరి భేటీ జరుగుతుందని, ఐరిష్ సరిహద్దును వీరిద్దరూ కలిసి సందర్శిస్తారని అంచనా. ప్రస్తుతం ఉత్తర ఐర్లాండ్‌లోనెలకొన్న రాజకీయ అనిశ్చితిని సర్దుబాటుచేసుకునేందుకు కూడా వీరి భేటీ మేలుచేస్తుందని పరిశీలకులు చెపుతున్నారు. గుడ్‌ఫ్రైడే శాంతి ఒప్పందంలోభాగంగా 25వ వార్షికోత్సవంలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పాల్గొంటారని అంచనా. ఆనాడు అమెరికా దౌత్యంతోనే 1998లో ఒప్పందం జరిగింది. ఉత్తర ఐర్లాండ్ రాజకీయాల్లో శాంతిని నెలకొల్పడంతోపాటు బ్రిటన్‌యూరోపియన్ యూనియన్‌నుంచి వైదొలగడంపై వచ్చిన ఉద్రిక్తతలు బైడెన్ రాకతో సద్దుమణుగుతాయని అంచనా. సునక్ బైడెన్‌ను ఎయిర్‌ఫోర్స్ వన్‌లో వచ్చే బైడెన్‌ను గ్రీట్‌చేస్తారు. ఇద్దరూ కలిసి ఐర్లాండ్ సరిహద్దుల్లో పర్యటిస్తారు. బైడెన్ తరచూ తన ఐరిష్‌మూలాలగురించి ప్రస్తావిస్తూ ఉంటారు ఐరిష్ రిపబ్లిక్‌లో తన పర్యటనలో కొంత సమయం వెచ్చిస్తారని అంచనా. తమ కుటుంబీకులు ఉన్న ప్రాచీన ఇళ్లను కూడా సందర్శించడంతోపాటు రాజధాని డబ్లిన్‌నగరంలో కూడా ఎక్కువసేపు గడుపుతారు. ఆనాడు యుద్ధవాతావరణం నెలకొన్నప్రాంతాల్లో అమెరిక ఆజోక్యంతోనే శాంతి ఒప్పందం జరిగింది. తదనంతరం మళ్లీ బ్రెగ్జిట్ సందర్భంగా ఉత్తర ఐర్లాండ్ ఐర్లాండ్ బ్రిటన్‌ను వ్యతిరేకించింది. ఒకదశలో జోబైడెన్‌సైతంబ్రిటన్ బ్రెగ్జిట్ వాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చారు. అయినా కూడా రిఫరెండమ్ కారణంగా బ్రెగ్జిట్ అమోదం జరపాల్సి వచ్చింది. ఫలితంగానే ముగ్గురుప్రధానమంత్రులు మారారు. ప్రస్తుతం రిషిసునక్ ఆధ్వర్యంలో అయినా ఐర్లాండ్‌లోశాంతిభద్రతలు నెలకొని బ్రిటన్‌తో సహవాసం చేస్తుందన్న ఆశలు అక్కడ నెలకొంటున్నాయి.

## ఐసిస్ ఉగ్రవాదులకంటే హీనంగా రష్యా దళాలు
## కత్తితో ఉక్రెయిన్ యుద్ధఖైదీల తలలు తెగనరుకుతున్న విడియోల విడుదల

**క్కీవ్, ఏప్రిల్ 12:** రష్యా దళాల్లోని సైనికులు యుద్ధ నేరాలకు పాల్పడుతున్నారని, పట్టు బడిన ఉక్రెయిన్ సైనికుల తలలను నరికివేయడంచూస్తుంటే వారు ఐసిస్ ఉగ్రవాదులకంటే హీనంగా ఉన్నారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్‌జెలెన్‌స్కీ ఆరోపించారు. రష్యా అనుసరిస్తున్న యుద్ధనేరాలపై విచారణ తప్పదని, ఎప్పటికైనా ఉగ్రవాదాన్ని నిర్మూలించాల్సిం దేనని ఆయన పేర్కొన్నారు. రెండురోజుల నుంచి ఇంటర్నెట్‌లో రష్యాసైనికులు ఒక వ్యక్తిని పట్టుకుని కత్తితో కోసి ఒక సైనికుడి తలను వేరుచేస్తున్నట్లు విడియో విడుదలయింది. ఆ సైనికుడి చేతికి పసుపురంగు బ్యాండ్ ఉంది. వాటిని కేవలం ఉక్రెయిన్‌సైనికులు మాత్రమే ధరిస్తారు. దీన్నిబట్టిచూస్తే రష్యా సైనికబలగాలు తాము ఆక్రమించుకున్న ప్రాంతాల్లో యుద్ధనేరాలకు పాల్పడుతు న్నారని ఆయన ఆరోపించారు. ఈ మృగాలు ఉక్రెయిన్‌పౌరులను ఎలా చంపుతున్నారనడానికి ఇదే నిదర్శనమని ఉక్రెయిన్ అధ్యక్షుడుపేర్కొన్నారు. చట్ట బద్ధమైన బాధ్యత వహించి తీరాల్సిం దేనని, ఉగ్రవాదాన్ని జయిస్తామని తెలిపారు. ఉక్రెయిన్ విదేశాంగమంత్రి డిమిత్రో కులేబా మాట్లాడుతూ రష్యాదళాలు ఉక్రెయిన్ యుద్ధఖైదీని ఎలా చంపుతున్నదీ ప్రత్యక్షంగా విడియో పంపించి ప్రజలను, ఉక్రెయిన్‌సైనికులను మరింతగా భయభ్రాంతులకు గురిచేసే కుట్రలకు తెరతీసారని ఆరోపించారు. ఐసిస్ కంటే అధ్వానంగా రష్యా మారిందని అందులోనూ ఇపుడు ఐక్యరాజ్యసమితి భద్రతామండలికి అధ్యక్షస్థానంలో ఉందని రష్యా ఉగ్రవాదులను ఉక్రెయిన్‌నుంచి పారద్రోలుతామని, ఐక్యరాజ్యసమితి ఈ యుద్ధనేరాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని జెలెన్‌స్కీ తెలిపారు. 2014:2017 మధ్యకాలంలో ఐసిస్ మిలిటెంట్లు ఇలాంటి అకృత్యాలకు పాల్పడుతున్న విడియోలను విడుదల చేస్తుండే వారు. ఇపుడు రష్యా దళాలు ఈ దుశ్చర్యలకు పాల్పడుతున్నాయని ఉక్రెయిన్ నేతలు ఆరోపిస్తున్నారు. ఆదేశ సెక్యూ రిటీ ఏజెన్సీ ఈ విడియోపై విచారణ జరుపుతున్నామని యుద్ధనేరం కిందనే పరిగణిస్తున్నట్లు వెలలడించింది. ఉక్రెయిన్‌లో రష్యా ఆక్రమిత ప్రాంతాల్లో ఆ దళాలు మృగాల్లాగా వ్యవహరిస్తున్నాయని జెలెన్‌స్కీ ధ్వజమెత్తారు.

# విపక్ష ఐక్యకూటమి కోసం కార్యాచరణ షురూ



## ఖర్గే రాహుల్‌తో బీహార్ సిఎం నితీష్, డిప్యూటీసిఎంల భేటీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తన డిప్యూటి తేజస్వియాదవ్‌తోకలిసి రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేలతో భేటీ కావడం దేశ రాజకీయాల్లో సంచలనం కలిగించింది. అంతేకాకుండా విపక్ష పార్టీలన్నింటినీ ఒకే వేదికపైకి తెచ్చి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేయాలని వారునిర్ణయించారు. భేటీ తర్వాత నిర్వహించిన మీడియా సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ ప్రతిపక్షం మొత్తం రాజ్యాంగపరిరక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని, దేశానికి సరికొత్త దిశా నిర్దేశంచేసేందుకు విపక్ష కూటమి గురుతర బాధ్యతతో పనిచేస్తుందన్నారు. రాహుల్‌గాంధీ మాట్లాడుతూ దేశానికి సరికొత్త దిక్సూచిని రూపొందించేందుకు ప్రతిపక్షాల ఐక్యకూటమి పటిష్టంగా పనిచేస్తుందని, వీటిని ప్రజలముందు ఉంచుతామని ప్రజలే నిర్ణయిస్తారని ఆయన అన్నారు. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మొట్టమొదటిసారి రెండు విపక్షాలు వచ్చి కాంగ్రెస్‌తో చేతులుకలిపాయి. మరిన్ని పార్టీలు ఈ వేదికపైకి ఖచ్చితంగా వస్తాయన్న ఆశాభావం వారు వ్యక్తంచేసారు. భేటీలో పాల్గొన్న నేతలందరూ కలిసి ఒకే లక్ష్యంతో పోరాడేందుకు సిద్ధం అయ్యారని ఆదిశగానే కార్యాచరణ షురూ అవుతుందని రాహుల్ వెల్లడించారు. అంతేకాకుండా విపక్ష ఐక్యతకు ఇదొక చారిత్రాత్మక అడుగు అని పేర్కొన్నారు. సంస్థలపైనా, రాజ్యాంగ వ్యవస్థపైనా, దేశంపైనా జరుగుతున్న దాడిని సమైక్యంగా ఎదుర్కొంటామని, అందులోభాగంగా ఒక కీలకమైన అడుగు ఈరోజు వేసినట్లు రాహుల్ అభివర్ణించారు. ఖర్గే నివాసంలోజరిగిన ఈ భేటీకి రానున్నరోజుల్లో మరికొందరు వస్తారన్న ఆశాభావం నాయకులు వ్యక్తంచేసారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ మాట్లాడుతూ మరిన్ని ప్రతిపక్ష పార్టీలను ఈ వేదికపైకి తెచ్చేందుకు నిరంతరం కృషిచేస్తామని అన్నారు. ఈరోజు జరిగిన చర్చల తర్వాత ముందు ప్రతిపక్షాల ఐక్యతపై ముందుకువెళుతున్నామని నితీష్‌కుమార్ చెప్పారు. ఖర్గే నివాసంలోనేనేతలందరూ విందులో పాల్గొన్నారు. జెడియు అధ్యక్షుడు లలన్‌సింగ్; బీహార్‌కాంగ్రెస్ చీఫ్ అఃలేష్‌ప్రసాద్‌సింగ్; కాంగ్రెస్‌నేత సల్మాన్‌ఖుర్షీద్, ఆర్జేడి నేత మనోజ్‌ఝూ తదితరులు పాల్గొన్నారు .జనతాదళ్‌యునైటెడ్, రాష్ట్రీయజనతాదళ్, కాంగ్రెస్ పార్టీలు ఇప్పటికే బీహార్‌లోసంకీర్ణ ప్రభుత్వం కొనసాగిస్తున్నాయి. ఈ మూడుపార్టీలే ఇపుడు ఇతర అన్ని పార్టీలను ఒకేవేదికపై తీసుకువచ్చే గురుతరబాధ్యతలను తీసుకున్నాయి. ముందురోజే బీహార్‌సిఎం ఢిల్లీకిచేరుకన్నారు. కాంగ్రెస్‌తోపాటు మరికొందరుప్రతిపక్ష పార్టీలనాయకులను కలుసుకునేందుకు చర్చలుజరుపుతున్నారు. ఆయనతోపాటే తేజస్వియాదవ్‌కూడా ఢిల్లీలోనే ఉన్నారు. ఉందురోజు ఆయనపై నమోదయిన మనీలాండరింగ్‌కేసుకు సంబంధించి తేజస్వి ఇడి విచారణకు హాజరయిన సంగతి తెలిసిందే. భేటీలోనే ఖర్గే అనేకమంది ప్రనతిపక్ష నాయకులతో మాట్లాడారు. తమిళనాడు సిఎం ఎంకెస్టాలిన్, శివసేన నేత ఉద్ధవ్‌థాకరేలతోకూడా చర్చలుజరిపారు. భావసారూప్యత కలిగిన పార్టీలన్నీ ఒకేవేదికపైకి వస్తే బిజెపికి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చెక్‌పెట్టవచ్చని చర్చల్లో వీరు పలు పార్టీలనాయకులకు సూచించినట్లు తెలిసింది. రానున్న రోజుల్లో మరికొందరు ప్రతిపక్ష ముఖ్యనేతలతో వీరు సంప్రదింపులు జరుపుతారని అంచనా.

## కర్ణాటక అభ్యర్థుల ఎంపికలో కొత్త ట్విస్ట్
## సీనియర్లను దూరం పెట్టిన బిజెపి!

**బెంగళూరు, ఏప్రిల్ 12:** కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల వేళ బిజెపి సంచలన నిర్ణయాలు తీసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎంపిక చేసిన లిస్టులో 52 మంది కొత్త అభ్యర్థులను బరిలోకి దించుతున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో కర్ణాటకలో పలువురు సీనియర్లకు బిజెపి అధిష్టానం హ్యాండిచ్చింది. కాగా 224 అసెంబ్లీ స్థానాలకు గాను 189 మంది అభ్యర్థులతో బిజెపి మొదటి జాబితాను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సిటి రవి అభ్యర్థుల ఎంపికపై కీలక ప్రకటన చేశారు. తాను చిక్‌మంగళూరు నుంచి బరిలోకి దిగుతున్నట్లు స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలో గ్రౌండ్ లెవల్ నుంచి పార్టీ బలంగా ఉందన్నారు. ఏప్రిల్ 20వ తేదీన రెండో లిస్టులో మిగతా అభ్యర్థులను ప్రకటించనున్నట్లు తెలిపారు. బిజెపి ఎప్పుడూ ప్రయోగాలు చేసేందుకు సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. అందులో భాగంగానే 52 మంది కొత్త అభ్యర్థులకు ఎన్నికల్లో అవకాశం ఇచ్చినట్లు వెల్లడించారు. తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించినందుకు పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇక, బిజెపి అభ్యర్థులపై అరుణ్ సింగ్‌స్పందించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ 52 మంది కొత్త అభ్యర్థులకు అవకాశం కల్పించాము. వారిలో8 మంది మహిళలు, 9 మంది డాక్టర్లు, అయిదుగురులాయర్లు, రిటైర్డ్ ఐపిఎస్‌అధికారి , ముగ్గురు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఎనిమిది మంది సామాజిక కార్యకర్తలు ఉన్నారని స్పష్టం చేశారు. కాగా కర్ణాటక మాజీ సిఎం యడియూరప్ప కుమారుడు బివై విజేంద్రన్‌కు టికెట్ ఇచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మాజీ బెంగుళూరు పోలీస్‌కమీషనర్ భాస్కర్‌రావు చామరాజ్‌పేట్ నుంచి పోటీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. మరోవైపు రాష్ట్ర మంత్రులైన శశికళజోలాయి, ఆర్‌అశోక్, ప్రభో చౌహాన్, శంకర్ మునియాకప్ప, మునిరత్న, ఎస్టీ సోమశేఖర్, విసి పాటిల్, వర్సిటీ వాసురాజ్, ముర్గేష్ నిరాణి, సిసిపాటిల్, సునీల్‌కుమార్, శివరామ్ హెబ్బార్‌లకు టిక్కెట్లు ఇచ్చారు. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ విశ్వసర్ హెగ్డేకు



కూడా టికెట్ దక్కింది. ఇక, మొదటిలిస్ట్ అభ్యర్థుల్లోలింగాయత్ 51, వొక్కలింగ 41, కుర్బా 7, ఎస్సీ30, ఎస్టీ 16, ఒబిసి సామాజికవర్గం నుంచి 32 మందికి టిక్కెట్లు ఇచ్చారు. ఇదిలా ఉండగా రాబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లోతనకు టికెట్ నిరాకరించడంతో బెలగావి నార్త్‌లోని సిట్టింగ్ బిజెపి ఎమ్మెల్యే అనిల్ బెనకే మద్దతు దారులు నిరసనకు దిగారు. అలాగే అలాగే ఎమ్మెల్యే మహదేవప్ప యాదవ్‌కు టిక్కెట్ నిరాకరించడంపై బెళగావిలోని రామ్‌దుర్గ్ నియోజకవర్గంలో ఆయన మద్దతుదారులు నిరసన తెలిపారు. ఈ నియోజకవర్గం నుంచి ఇటీవల బిజెపిలో చేరిన చిక్క రేవణ్ణకు టికెట్ దక్కింది. కర్ణాటక మాజీ ముఖ్యమంనరతి జగదీష్ షెట్లర్ తిరుగుబాటు ధోరణిని ప్రదర్శించడంతో బిజెపి అధిష్టానం ఆయనను ఢిల్లీకి పిలిచి మాట్లాతున్నట్లు సమాచారం.

## కెడి సినిమా షూటింగ్‌లో సంజయ్‌దత్‌కు గాయాలు



**బెంగళూరు, ఏప్రిల్ 12:** బాలివుడ్‌అగ్రశ్రేణి నటుడు సంజయ్‌దత్‌కు అనూహ్యంగా ప్రమాదం తప్పింది. కన్నడ చిత్రం కెడి షూటింగ్‌లో బాంబు పేలుడు దృశ్యాల్లో నటిస్తున్న సంజయ్‌దత్‌కు షూటింగ్‌లోనే గాయాల య్యాయి. బెంగ లూరులో ఈ చిత్రం షూటింగ్‌జరుగుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. సంజయ్‌దత్‌కు ముఖంపైనా, చేతులు, భుజంపైనా గాయాలయినట్లు సిబ్బంది తెలిపారు. బాంబుపేలుడుతో అద్దం ముక్కలు ఎగిరిపడి సంజయ్‌దత్‌కు గుచ్చుకోవడంతో ఈ గాయాలయ్యాయి. ప్రాథమిక చికిత్స అనంతరం ఆయన ముంబయికి తిరిగి వెళ్లిపోయారు. ఈ సంఘటనతో కొంతసేపు షూటింగ్ నిలిచిపోయింది. ప్రమాదానికి కల అసలు కారణం తెలియరాలేదు. బెంగళూరులోని మగదిరోడ్‌లో ఈ ప్రమాదంజరిగింది. గాయాలనుంచిసంజయ్‌దత్ కోలుకుంటున్నట్లు చిత్రం యూనిట్ తెలిపింది. హీరో పాత్రలతో విలన్లతోపోరాడే పాత్రలు ఎన్నింటిలో సంజయ్‌దత్‌చేసారు. నాలుగు దశాబ్దాల హిందీ సినిమా కెరీర్‌తర్వాత ఇపుడు కన్నడసినిమాల్లోనే విలన్ పాత్రలకు వచ్చారు. తాజాగా వస్తున్న కెడి సినిమాలో ఆయన విలన్‌పాత్రలో కనిపిస్తున్నారు. బెంగ లూరులో 1970లో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా ఈచిత్రా న్ని నిర్మిస్తున్నారు. యాక్షన్ హీరో ధ్రువల సర్జా .విరవి చంద్రన్, శిల్పాశెట్టికుంద్రా, సంజయ్‌దత్ వంటి అగ్రశ్రేణి నటులు నటిస్తున్నారు. కెజిఎఫ్ ఫ్రాంఛైజీ ఈ చిత్రాని నిర్మిస్తోంది. కెడి చిత్రాన్ని ప్రేమ్ దర్శకత్వం వహిస్తున్నారు. శిల్పాశెట్టి కూడా కీలక పాత్రపోషిస్తోంది. తమిళం, కన్నడ, తెలుగు, మలయాళం, హిం దీ భాషల్లో ఈ చిత్రం విడుదలవుతుంది. పాన్‌ఇండియా స్థాయి లో నిర్మిస్తుండటంతో సంజయ్‌దత్‌ను ఎంపికచేసినట్లు తెలుస్తోంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 7825, మృతులు 11
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,76,002

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7825కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,76,002కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,04,771మంది కోలుకోగా 40,215మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,016కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.72 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,51,176కి చేరగా,79,97,840మంది వరకు కోలుకున్నారు. 1,48,461మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,54,020కి చేరింది.అందులో 67,67,854మంది కోలుకున్నారు. 71,660మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,80,212కి చేరింది.
అందులో 40,38,308 మంది కోలుకున్నారు. 40,332మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,99,805కి చేరింది.అందులో 35,59,452 మంది కోలుకున్నారు. 38,052 మంది మర ణించారు.

# టికెట్ కోసం పెద్దల చుట్టూ తిరిగి అడుక్కోను!
## బిజెపి సీనియర్ నాయకుడు లక్ష్మణ్‌సవది రాజీనామా


**బెంగళూరు, ఏప్రిల్ 12:** ఎన్నికల్లో మంచి అనుభవం సీనియారిటీ ఉన్న తనకు టికెట్ తిరస్కరించారని, తానేమీ టికెట్‌కోసం పెద్దలచుట్టూ తిరుగుతూ అడుక్కొనేవాడినికాదని కర్ణాటక సీనియర్ నాయకుడులక్ష్మణ్ సవది పేర్కొన్నారు. బుధవారం ఆయన బిజెపికి రాజీనామాచేసారు. అంతేకాకుండా కాంగ్రెస్‌నుంచి ఆయనకు ఫోన్లు రావడంతో సంప్రదింపులు కూడా జరుపుతున్నారు. త్వరలోనే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఆయన సన్నిహితులు స్పష్టంచేసారు. టికెట్ల కేటాయింపుపై బిజెపిలో అంతర్గత ముసలం ముదిరింది. పార్టీ మొదటి జాబితాలో కొందరికి టికెట్లు కేటాయించకపోవడంపైనే రుసరుసలు పెరిగాయి. వచ్చేనెలలోనేజరగనున్న ఎన్నికలకు ఆశావహులంతా ఎంతో నమ్మకంతో ఉంటే పార్టీ హైకమాండ్ వారి ఆశలపై నీళ్ల చల్లుతోందన్న విమర్శలున్నాయి. బిజెపి మాజీ ఎమ్మెల్యే దొడ్డప్పగౌడ పాటిల్ నారిబోల్ కూడా తాను పార్టీనుంచి వైదొలుగుతున్నట్లు తెలిపారు. మరోమంత్రి ఎస్ అంగర కూడా రాజీనామా హెచ్చరికలుచేసారు. ఈ ముగ్గురికీ హైకమాండ్ టికెట్లు నిరాకరించింది. అడ్డుకునే చిప్పపట్టుకుని యాచించేవాడిని కాదని, అందువల్లనే పార్టీనుంచి దూరం కావాలని నిర్ణయించుకున్నట్లు సవది వెల్లడించారు. కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ డికె శివకుమార్ మాట్లాడుతూ తనతో ఎవ్వరూ బిజెపినేతలు ఇప్పటివరకూ సంప్రదింపులు జరపలేదని, నాకు టచ్‌లోకి కూడా రాలేదని స్పష్టంచేసారు. లక్ష్మణ్‌సవది మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యెడియూరప్పకు అత్యంత విధేయునిగా కొనసాగారు. అంతేకాకుండా లింగాయత్ నాయకుల్లో అత్యంతశక్తివంతమైన నాయకుడిగాపేరొంది. అలాగే సంస్థాగత నైపుణ్యంలో అందెవేసిన చేయి అని ఇప్పటికీ పార్టీనాయకులు చెపుతారు. 2018 ఎన్నికల్లో ఆయనపై పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి మహేష్ కుమాథహళ్లి గెలిచారు. అథని నియోజకవర్గంనుంచి లక్ష్మణ్‌పోటీచేసి ఓటమి చవిచూసారు. ఏడాది తర్వాత కాంగ్రెస్,.జనతాదళ్‌ఎస్ ప్రభుత్వంలో సామూహిక ఫిరాయింపులు జరిపిన సంఘటనలో లక్ష్మణ్ సవది పాత్రపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తాయి. 2012లో తీవ్రస్థాయి వివాదం చెలరేగినా ఆయన అసెంబ్లీలో పోర్న్‌విడియోచూస్తున్నట్లుకనిపించినా నెట్టుకుని రాగలిగారు. మహేశ్ కుమతహళ్లి కూడా ఆనాడు ఫిరాయింపు నేతల్లో ఒకరుగా



ఉన్నారు. ఆనాడు పార్టీ ఫిరాయించి వచ్చిన అనేకమందికి టికెట్లు ఇచ్చారు. వారంతా ఇపుడు ఎమ్మెల్యేలుగా కూడా కొనసాగుతున్నారని లక్ష్మణ్‌సవది చెపుతున్నారు. ఇప్పటికే మాజీ సిఎం జగదీష్‌షెట్టార్ కూడా టికెట్ కేటాయింపుల్లో తనకు రిక్తహస్తంచూపించడంపై మండిపడుతున్నారు. నాయకత్వంతో చర్చించేందుకు ఆయన ఢిల్లీలోనే మకాం వేసారు. అయితే ఆయనకు ఎంతమాత్రం ఫలితం ఉండదని కూడా చెపుతున్నారు. యెడియూరప్ప మాత్రం షెట్టార్‌కు 99శాతం టికెట్ లభించే అవకాశం ఉందన్నారు. టికెట్‌రానిపక్షంలో తాను స్వతంత్ర అభ్యర్థిగా కూడా పోటీచేస్తానని హైకమాండ్‌ను షెట్టార్ హెచ్చరించారు.జాబితా వెల్లడికాకముందే సీనియర్ నాయకుడు మంత్రి కెఎస్ ఈశ్వరప్ప తాను ఎన్నికల రాజకీయాలనుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. అంతకుముందే తనకు టికెట్ ఇవ్వకపోవచ్చన్న సంకేతాలు రావడంతో ముందే గౌరవప్రదంగా తప్పుకున్నారు. మొత్తం 189 మంది అభ్యర్థులతో తొలిజాబితాను బిజెపి ప్రకటించింది. ప్రస్తుతం ఉన్న అనేక మంది ఎమ్మెల్యేలను జాబితానుంచి తప్పించారు. కాంగ్రెస్‌నుంచి వచ్చి బిజెపిలో చేరినవారికి టికెట్లు ఇచ్చారని ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. మొదటిజాబితాలో 52 మంది కొత్త అభ్యర్థులున్నారు.

## సొంత పౌరులపై సైనిక ప్రభుత్వం వైమానిక దాడి - చిన్నారులు సహా 100 మంది మృతి

**మయన్మార్, ఏప్రిల్ 12:** మయన్మార్‌లో పాలక సైన్యం దారుణానికి తెగబడింది. సొంత పౌరులపై వైమానిక దాడి జరిపింది. సైనిక పాలనకు వ్యతిరేకించే ఓ వర్గంపై ఆర్మీ ఎయిర్ స్ట్రైక్ చేసింది. ఈ భీకర దాడిలో 100 మందికిపైగా చనిపోయారు. మృతుల్లో చిన్నారులు, మహిళలు కూడా ఉన్నారు. కాగా సగయింగ్ ప్రాంతంలోని పాజిగై గ్రామంలో సైనిక పాలనను వ్యతిరేకించే ప్రతిపక్షం పీపుల్స్ డిఫెన్స్ ఫోర్స్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది హాజరయ్యారు. సరిగ్గా అదే సమయంలో మయన్మార్ సైన్యం ఆ గ్రామంపై ఫైటర్ జెట్‌తో బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో 100 మందికిపైగా మరణించగా, మృతుల్లో మహిళలు, 20 నుంచి 30మంది చిన్నారులు, స్థానికంగా ఏర్పడిన ప్రభుత్వం వ్యతిరేక సాయుధ గ్రూపులు, ఇతర ప్రతిపక్ష సంస్థల నాయకులు కూడా ఉన్నారని ప్రత్యక్ష సాక్షి ఒకరు మీడియాతో వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని భావిస్తున్నారు. అయితే మయన్మార్ సైన్యం వివరాలను బయటకు పొక్కనీయకపోవడంతో కచ్చితమైన మృతుల సంఖ్య తెలియడం లేదు. ఇక ఈ దాడి తామే చేసినట్లు అక్కడి సైనిక



ప్రభుత్వం జుంటా ప్రకటించింది. ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తున్నందున పాజిగై గ్రామంపై అటాక్ చేశామని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ధృవీకరించారు. ఈ ఘటనను ఐక్యరాజ్యసమితి తీవ్రంగా ఖండించింది. మయన్మార్ మిలిటరీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ ప్రతినిధి స్టెఫాన్ దుజారిక్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా అమాయక పౌరులపై సాయుధ దళాల దాడిని ఉగ్రవాద సైన్యం జరిపిన హేయమైన చర్యగా ప్రతిపక్ష నేషనల్ యూనిటీ ప్రభుత్వం పేర్కొంది. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 2021లో ప్రజాస్వామ్య ప్రభుత్వం నుంచి సైన్యం దేశ అధికారాన్ని లాక్కుంది.

## ఈశాన్య రాష్ట్రాలపై ప్రధాని మోడీ ఫుల్ ఫోకస్
## అసోంలో రూ.14,300 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం

**డిస్పూర్, ఏప్రిల్ 12:** ఢిల్లీకి ఈశాన్య రాష్ట్రాలు భౌగోళికంగా దూరం కావొచ్చు. కానీ నా మనస్సుకు మాత్రం దగ్గరే అంటూ గతంలో వ్యాఖ్యానించిన ప్రధాని మోడీ వారి ఆశలను సాకారం చేసేందుకు ముందుకొచ్చారు. ఈ క్రమంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఏప్రిల్ 14న అస్సోంలో పర్యటించనుండడం, వేలాది కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనుండడం విశేషం. ఈ పర్యటనలో ప్రధాని మోడీ దాదాపు రూ.14,300 కోట్లతో నిర్మించిన ఎయిమ్స్, మూడు మెడికల్ కాలేజీలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారు. ఈ పర్యటనలో ఇతర ప్రాజెక్టులతో పాటు, పలాష్‌బరి-సువల్‌కుచిని కలుపుతూ బ్రహ్మపుత్ర నదిపై వంతెనకు శంకుస్థాపన చేయనున్నారు. దీంతో పాటు రంగ్‌ఘర్, శివసాగ సందరీకరణ కార్యక్రమాన్ని కూడా మోడీ ప్రారంభిస్తారని పిఎంఒ ప్రకటనలో తెలిపింది. 10వేల మందికిపైగా ప్రదర్శకులు పాల్గొనే మెగా బిహు నృత్య కార్యక్రమంలో కూడా ప్రధాని మోడీ పాల్గొననున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రధాన మంత్రి మోడీ, గౌహతిలోని ఎయిమ్స్‌కు చేరుకుని, కొత్తగా నిర్మించిన క్యాంపస్‌ని జాతికి అంకితం చేస్తారు.
అస్సోం అడ్వాన్స్‌డ్ హెల్త్ కేర్ ఇన్నోవేషన్ ఇన్‌స్టిట్యూట్‌కి శంకుస్థాపన చేస్తారు. అర్హులైన లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన కార్డులను పంపిణీ చేయనున్నారు.

# జోనల్ వ్యవస్థ, స్థానికత అంశాల రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణపై మంత్రుల బృందం సమావేశం

**సచివాలయం. ఏప్రిల్ 12. ప్రభాతవార్త.** రాష్ట్ర పునర్విభజన అనంతరం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన నేపథ్యంలో జోనల్ వ్యవస్థ, స్థానికత అంశాల్లో చేపట్టాల్సిన మార్పులకు సంబంధించి 1975 రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ అంశాలపై బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో మంత్రుల బృందం (జిఓయం) ప్రాధమికంగా సమావేశమై చర్చించింది. రాష్ట్ర విభజన నేపద్యంలో పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన దృష్ట్యా పాత జోనల్ విధానంలో మార్పులు, స్థానికత తదితర అంశాలపై మంత్రుల బృందం సమావేశమై చర్చించింది. విస్తృత స్థాయిలో వివిధ ఉద్యోగుల సంఘాలు, ఇతర వర్గాలతో చర్చించి వారి సూచనలు, సలహాలను తీసుకొని దీనిపై ఒక ముసాయిదాను రూపొందించి ప్రజల అభిప్రాయాలను కూడా తీసుకోవాల్సి ఉంది. అనంతరం పూర్తిస్థాయిలో కసరత్తు చేసిన దరిమిలా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదంతో కేంద్రానికి పంపి తద్వారా రాష్ట్రపతి ఉత్తర్వులు పొందాల్సి ఉంది. ఈ అంశంపై తొలి సమావేశం కావడంతో మంత్రుల బృంద ం ప్రాధమికంగా వివిధ అంశాలపై చర్చించడంతో పాటు సమీప రాష్ట్రాల్లో జోనల్ వ్యవస్థ, స్థానికత అంశాలు ఏవిధంగా అమలవుతున్నాదనేది మంత్రుల బృందం అధికారుల నుండి వివరాలు అడిగి తెలుకుంది. రాష్ట్ర సర్వీసెస్ శాఖ కార్యదర్శి పి.భాస్కర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రస్తుతం ఉన్న జోనల్ వ్యవస్థ, స్థానికత అంశాలతో పాటు 1975 రాష్ట్రపతి ఉత్తర్వులకు సంబంధించిన ముఖ్య అంశాలను వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ సలహాదారు (ఉద్యోగుల సంక్షేమం) చంద్రశేఖర్‌రెడ్డి, ఎక్సైజ్ మరియు సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్ ఆర్) చిరంజీవి చౌదరి, జిఎడి అదనపు కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్లపై ఐక్యంగా పోరాడుదాం
## -రౌండ్ టేబుల్ సమావేశంలో విపక్షాల గళం

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** టిడ్కో ఇళ్ళపై ఐక్యంగా పోరాడుదాం అంటూ రౌండ్ టేబుల్ సమావేశంలో విపక్షాల గళం విప్పాయి. జగనన్న ఇండ్లకు రూ.5 లక్షలు చెల్లించాలని నాయకులు డిమాండ్‌చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసి బస్‌డిపో కూడలి వద్దగల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సభలో పాల్గొన్న పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ సూచనలు సలహాలు ఇచ్చారు. సిపిఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్‌టిఆర్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ దోనేపూడి శంకర్, సిపిఎం నాయకులు కాకనబోయిన లింగారవు, సిపిఐ నాయకులు అంభోజి శివాజి, కాంగ్రెస్ నాయకులు దాచేపల్లి వీరభద్రరావు, బిఎస్‌పి నాయకులు కొదమల ప్రభుదాసు, ఏఐటియుసి నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ నాయకులు లంగా గోవిందరాజులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు భాను, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కొడాలి ఆనందరావు, నాయకులు భోగ్యం నాగులు, ఎం రమేష్‌బాబు, మెటికల శ్రీనివాసులు, కొండా సత్యనారాయణ, ఖాజా, పవన్, కార్తీక్ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.



జగ్గయ్యపేట రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రసంగిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్‌టిఆర్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ దోనేపూడి శంకర్.

లక్షలాది కోట్ల రూపాయల ప్రజల సొమ్ముతో నిర్మించిన టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు ఇవ్వటంలో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తోందని నాయకులు విమర్శించారు. కాగా ఈనెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలైన సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న మోడి హటావో-దేశ్ బచావో పేరుతో ప్రచార భేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఐ నేత దోనేపూడి శంకర్ తెలిపారు. ఈసందర్భంగా సిపిఐ నాయకులతో కలిసి ప్రచారభేరి గోడపత్రికలను విడుదలచేశారు.

# విజయవంతంగా కోస్ట్‌గార్డ్- కాలుష్య విపత్తు స్పందన మాక్‌డ్రిల్
## - ఇండియన్ కోస్ట్‌గార్డ్ కమాండెంట్ జీవి మాధవ్



**కాకినాడ సిటీ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** భారతీయ తీరప్రాంత రక్షణ దళం తూర్పు రీజియన్ ఆధ్వర్యంలో కాకినాడ సముద్రపు ఒడ్డు నుంచి 20 కిలోమీటర్ల దూరంలో నిర్వహించిన రీజనల్ పొల్యూషన్ రెస్పాన్స్ ఎక్సర్‌సైజ్ (ఆర్‌పీరెక్స్-2023) విజయవంతమైనట్లు కాకినాడ ఇండియన్ కోస్ట్‌గార్డ్ స్టేషన్ కమాండింగ్ ఆఫీసర్ కమాండెంట్ జీవీ మాధవ్ తెలిపారు. బుధవారం ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఆధ్వర్యంలో సముద్రంలో కాలుష్య విపత్తు స్పందనపై మాక్‌డ్రిల్ జరిగింది. ఒకవేళ ప్రమాదం కారణంగా ఆయిల్ ట్యాంకర్ నుంచి చమురు సముద్రంలోకి ఒలికిపోతే దాన్ని ప్రత్యేక సాంకేతికతతో తొలగించి, సురక్షితంగా ఒడ్డుకు చేర్చే విధానాన్ని మాక్‌డ్రిల్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా కోస్ట్‌గార్డ్ మానవ వనరులు చూపిన ధైర్య సాహసాలు, శక్తి సామర్థ్యాలకు ఈ మాక్‌డ్రిల్ ప్రతిబింబంగా నిలిచింది. అనంతరం కమాండెంట్ జీవీ మాధవ్ మీడియాతో మాట్లాడుతూ చమురు తెట్టును సముద్రపు జలాల నుంచి తొలగించడంలో కోస్ట్‌గార్డ్ యూనిట్లు, చమురు సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇతర భాగస్వామ్య సంస్థల శక్తి సామర్థ్యాలను పరీక్షించేందుకు ఈ ఎక్సర్‌సైజ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ నౌకతో సహా ఆరు ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకలు, ఐసీజీ డోర్నియర్ విమానం, హెలికాప్టర్ కూడా పాల్గొన్నట్లు వెల్లడించారు. అదేవిధంగా పెద్దఎత్తున చమురు వెలికితీత, ఉత్పత్తి కార్యకలాపాలకు నెలవుగా ఉన్నందున ఈ ఎక్సర్‌సైజ్‌కు కాకినాడ తీరాన్ని వేదికగా ఎంచుకున్నట్లు తెలిపారు. కాకినాడ జిల్లా పాలనా యంత్రాంగం, కాలుష్య నియంత్రణ మండలి, మత్స్యశాఖ, విపత్తు నిర్వహణశాఖ, మెరైన్ పోలీస్, పోర్టు తదితర విభాగాలు ఈ ఎక్సర్‌సైజ్‌లో భాగస్వాములైనట్లు వెల్లడించారు. ఇందుకు కోస్ట్‌గార్డ్ తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఓఎన్‌జీసీ, వేదాంత, కేఎస్‌పీఎల్, రిలయన్స్‌లకు కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కమాండెంట్ జీవీ మాధవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ కోస్ట్‌గార్డ్ అధికారులు డీఐజీ పోక్రియాల్, కమాండెంట్ టీఆర్‌కేరావు, కమాండెంట్ విజయ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు.

# ఉద్యోగం చేస్తూనే.. ఉన్నత విద్య
## ఎస్‌ఆర్‌ఎంలో ఎగ్జిక్యూటివ్ ఎంబిఎ ప్రారంభం



**మంగళగిరి (గుంటూరుజిల్లా), ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఉద్యోగంతోపాటు వివిధ వృత్తుల్లో రాణిస్తూ ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికోసం ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ సరికొత్త పీజీ కోర్సును అందుబాటులోనికి తీసుకొచ్చినట్లు ప్రఖ్యాత టైమ్స్ ప్రో పోర్టల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగేంద్ర వి చౌదరి పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో ఎగ్జిక్యూటివ్ మాస్టర్స్ బిజినెస్ కోరు్స(ఈఎంబిఏ)ను ఆయన ప్రారంభించారు. వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా అధ్యక్షతన జరిగిన ప్రారంభసభలో డాక్టర్ నాగేంద్ర ప్రసంగించారు. ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. వివిధ కారణాల వల్ల బిజినెస్ సెక్టార్లో ఉన్నత విద్యను చదువుకోలేని వారు ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ అందుబాటులోనికి తెచ్చిన ఈఎంబిఏ కోర్సు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. పారి బిజినెస్ స్కూల్ డీన్ డాక్టర్ భరద్వాజ్ మాట్లాడుతూ, తొలిసారిగా ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ ఈ తరహా పీజీ కోర్సును ప్రారంభించిందన్నారు. ఈ కోర్సులో మార్కెటింగ్, ఫైనాన్స్, హెచార్ వంటి ప్రాధాన్యత గల స్పెషలైజేషన్లు ఉంటాయన్నారు. అడ్మిషన్లు లభించిన వారు వారం మారి వారం తర్వాత వచ్చే శని, ఆదివారాల్లో నేరుగా తరగతులకు హాజరు కావాలని మిగతా రోజుల్లో ఆన్‌లైన్ క్లాసులకు హాజరైతే సరిపోతుందన్నారు. ఏపి ఎస్‌ఆర్‌ఎం వెబ్‌సైట్లో ధరకాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రెండు రోజులపాటు "అమేయ" పేరుతో జరిగే బిజినెస్ ఫెస్ట్ ను డాక్టర్ నాగేంద్ర ప్రారంభించారు. వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్ లు ముఖ్యఅతిధి డాక్టర్ నాగేంద్రను దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో డీన్ డాక్టర్ భరద్వాజ్ కోర్సు వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కంట్రోలర్ డాక్టర్ వినాయక్, సీఎపివో సుమ, కమ్యూనికేషన్స్ డైరెక్టర్ డాక్టర్ పంకజ్ పాల్గొన్నారు.

# ఆక్వారైతుల పోరుబాటలో పాల్గొన్నందుకు ప్రత్తిపాటికి పోలీసు నోటీసులు

**చిలకలూరిపేట (పల్నాడుజిల్లా), ఏప్రిల్12,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలో టిడిపి తరుపున ఆక్వారైతు పోరుబాట కార్య క్రమం నవంబర్ 14వ తేదీన జరిగింది. కాగా ఆ కార్య క్రమంలో పాల్గొన్న కారణంగా మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావుపై పోలీస్‌లు వివిధ సెక్షన్లక్రింద కేసులు నమోదు చేయడం జరిగింది. దీనిలో భాగంగా బుధవారం ప్రత్తిపాటి నివాసం వద్దకు వచ్చి నోటీసులు అందించి, తాము పిలిచినప్పుడు విచారణాధికారి ముందు హాజరు కావాలని ప్రత్తిపాటికి తెలియచేశారు. ప్రభుత్వం నిరంకుశ, నియంతృత్వ ధోరణి: 'ప్రత్తిపాటి' ధ్వజం రాష్ట్ర ఎగుమతుల రంగంలో అగ్రస్థానంలో ఉన్న ఆక్వా రంగం ఇటీవల పలు కారణాలతో తీవ్రంగా నష్టపోతున్నదని మాజీ మంత్రిప్రత్తిపాటి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జరిగిన ఆక్వారైతు పోరుబాటలో తాను పాల్గొనటం జరిగిందని, దానిని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నేరంగా తనపై కేసులు నమోదు చేయటం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ, నియంతృత్వ ధోరణికి నిదర్శనంగా అభివర్ణించారు. ప్రజలకు మంచినీళ్ల ఇవ్వమని అడిగిన నేరానికి గతంలో స్థానిక మంత్రి దళిత అధికారిని అడ్డుపెట్టుకొని ఎ ట్రాసిటి కేసు పెట్టించిందని, ఇప్పుడు రైతుల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే మరోకేసు నమోదు చేశారన్నారు. ఈ ప్రభుత్వం ఎన్ని అక్రమకేసులు తనపై నమోదుచేసినా, ప్రజా సమస్యలపై తన పోరాటం ఆగబోదని తెలిపారు. 25ఏళ్ల రాజకీయజీవితంలో ఇటువంటి కేసులకు, నోటీసులకు భజంత్రీగాళ్లకు భయపడితే తాను రాజకీయాలలో ఇన్నాళ్లు మనుగడ సాధించేవాడిని కాదని, ప్రజలకోసం నా ప్రస్థానం సాగుతూనే ఉంటుందన్నారు.

# 1800మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సొసైటీద్వారా మెరుగైన సౌకర్యాలు
## - గుర్తింపు,లడ్డూకార్డుల జారీ

**తిరుమల,ఏప్రిల్ 12 ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో వివిధ విభాగాల్లో లక్ష్మీశ్రీనివాస మ్యాన్‌పవర్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న 1800మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మెరుగైన వేతనం, ఇతర సౌకర్యాలు కల్పించడం జరిగిందని టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక శ్రద్ధతో కార్పొరేషన్ ఉద్యోగులకు మేలు చేసేందుకు మార్గదర్శకాలు రూపొందించినట్లు తెలిపారు. ఆర్జితసెలవులు వర్తింపజేశామని, ప్రమాదవశాత్తు ఉద్యోగి మరణిస్తే 5లక్షల రూపాయలు బీమాసదుపాయం కల్పించామన్నారు. బుధవారం మధ్యాహ్నం టిటిడి పరిపాలన భవనంలోని జెఇఒ కార్యాలయంలో స్విమ్స్ ఆస్పత్రిలో సొసైటీ ద్వారా విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గుర్తింపుకార్డులు, లడ్డూకార్డుల జారీని జెఇఒ సదాభార్గవి, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ, కార్పొరేషన్ సిఇఒ శేషశైలేంద్ర, జనరల్ మేనేజర్ ప్రసన్నలక్ష్మి, ఎడి(పిఆర్)రాజశేఖర్ పాల్గొన్నారు. స్విమ్స్ ఆస్పత్రికి వచ్చే రోగులకు మరింత మెరుగైన సేవలందించాలని జెఇఒ సదాభార్గవి కార్పొరేషన్ ఉద్యోగులను కోరారు.

ఉద్యోగులు గుర్తింపు కార్డుతో కుటుంబసమేతంగా సుపథం మార్గంలో శ్రీవారిని దర్శించుకునే అవకాశం కల్పించామన్నారు. 20రూపాయలు లెక్కన నెలకు 10లడ్డూలు సబ్సిడీపై పొందే అవకాశం ఇచ్చామని తెలియజేశారు. 17రకాల ప్రయోజనాలు వర్తింపజేశామన్నారు.

# జీతాలు పెంచితే ఆనందపడే ఉద్యోగులు ఇప్పుడు జీతాలు పడితే ఆనందపడుతున్నారు
## - మన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి



**సంబేపల్లె, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలనలో ఉద్యోగుల జీతాలు పెంచితే ఆనందపడే వారని ఇప్పటి జగన్ పరిపాలనలో సక్రమంగా జీతాలు పడితే ఆనందపడే రోజులు ఉద్యోగలకు వచ్చాయన్నారు. సీఎం జగన్ పరిపాలనలో ప్రజలు రైతులు నమ్మకం కోల్పోయారని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దుద్యాల గ్రామ పంచాయతీలో చిన్నకొడివాండ్లపల్లె, రెడ్డివారిపల్లె, కొండకింద హరిజనవాడ, మహ్మద్ నగర్, వడ్డిపల్లి, ఒదివీటివాండ్లపల్లె, వడ్డివాండ్లపల్లి, పూజారి వాండ్లపల్లె, బయనపల్లె, కోటకాడపల్లి, పల్లంవారిపల్లె, మోపురం పల్లి, బండివాళ్లపల్లెలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన మండల నాయకుల ఆధ్వర్యంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రమేష్‌కుమార్‌రెడ్డి ఇంటింటికి దిరుగుతూ జగన్ అవినీతి పాలనపై ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. పరిపాలన చేతకాని సీఎం వల్ల ప్రతి నిత్యావసర వస్తువుపై ధరలు అమాంతం పెంచి ప్రజల పొట్ట కొడుతున్నారన్నారు. బస్సు ఛార్జీలు, మద్యం రేట్లు, ఇంటి పన్ను, చెత్త పన్ను, కరెంటు ఛార్జీలు చేత కాని పరిపాలన వల్లనే పెరిగాయని ఆయన అన్నారు. ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే రాబోయే ఎన్నికల్లో మీరు చంద్రబాబుకు ఓటు వేసి సీఎం చేయాలని రమేష్‌రెడ్డి ప్రజలకు తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎక్కడ చూసినా అభివృద్ధి జరగలేదని సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను సీఎం మభ్యపెడుతున్నారన్నారు. ముస్లిం మైనార్టీలకు కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు దండుకున్న నాయకులు వారి సంక్షేమం మరిచారన్నారు. రంజాన్ పండగ సందర్భంగా చంద్రన్న కానుక ఇచ్చేవారని ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం వాటిని రద్దు చేయడం జరిగిందని ఇమాంలకు, మౌజంలకు వేతనాలు ఇచ్చిన ఘనత చంద్రబాబునాయుడిదన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు సీఎం కాగానే యువతకు నిరుద్యోగ ఉపాధి వ్యవసాయ ద్వారా తదితర సంక్షేమ పథకాలన్నీ కల్పిస్తామన్నారు. తెదేపా ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో విద్యుత్తు దీపాలు సిమెంటు రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించామని తద్వారా గ్రామాల అభివృద్ధి చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జి మల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు చిన్నరెడ్డి యాదవ్, దుద్యాల మద్దిరెడ్డి రమేష్‌రెడ్డి జయరెడ్డి, బడేపల్లి రమణారెడ్డి, నూరు ఎకరాల రంగారెడ్డి, సుబ్బరాజు యాదవ్, మహబూబ్‌బాషా, అలీ మహ్మద్, దిన్నెపల్లె కొండారెడ్డి, దేవపట్ల భాస్కర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, రవినాయుడు, గోపినాథ్‌రెడ్డి, సహదేవరెడ్డి, శివప్రసాద్, సిద్దు శ్రీను, గ్రామ ప్రజలు తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అర్థరాత్రి అలజడి - భయం గుప్పిట్లో మాచర్ల
## రథోత్సవం రోజున రణరంగం - కర్రలు, రాడ్లతో హల్ చల్
## - మరో ఘటనలో విద్యుత్ ఉద్యోగులకు గాయాలు

**మాచర్ల, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** ప్రశాంతంగా ఉన్న మాచర్ల పట్టణంలో అలజడి రేగింది.. అప్పటిదాకా భక్తి పారవశ్యంలో మునిగిన పట్టణ వాసులు ఒక్కసారిగా భయం గుప్పిటకు చేరారు.. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చీమ్మ చీకట్లు అలుముకున్నాయి.. ఈలలు, గోలలు, కేకలు, దుర్భాషలాడుతూ వందలాది మంది అంధకారంలో హల్‌చల్ చేస్తుంటే ఒక్కసారిగా వణుకుపుట్టింది.. తలుపులు మూసుకున్నాయి.. వెలుతురు, గాలి లేనప్పటికీ ఒక్కరూ కూడా ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు సాహసించలేదు.. రథోత్సవం రోజున పట్టణంలో రణరంగమే జరిగింది.. రెండు కుటుంబాల మధ్య ఘర్షణ రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది. పట్టణంలోని పాతూరుకు చెందిన ఖాదీర్‌బాషా, రైల్వేస్టేషన్ రోడ్డులో నివసిస్తున్న ఓ యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. దీంతో ఆ ఇరువురు కుటుంబాల మధ్య కొద్దిపాటి ఘర్షణ తలెత్తింది. అయితే ఖాదీర్‌బాషా తనతోపాటు కొందరు ఎస్సీ సామాజిక వర్గీయులతో కలిసి రైల్వేస్టేషన్ ప్రాంతానికి వెళ్లారు. ఈ క్రమంలో యువతి బంధువులకు, బాషాకు మధ్య మాటామాటా పెరగడంతో అతనితోపాటు అతని వెంట ఉన్న వారిని సదరు బంధువులు దాడి చేశారు. తరువాత మరికొందరు ఎస్సీ వర్గీయులు రైల్వే స్టేషన్ ప్రాంతానికి వెళ్లి గొడవకు దిగగా వారిపై కూడా దాడికి దిగారు. దీంతో రాత్రి 11 గంటల తరువాత వందలాది మంది ఎస్సీ వర్గీయులు రైల్వే స్టేషన్ ప్రాంతానికి వెళ్లి పైపులైన్లు పగులకొట్టి, బండరాళ్లు విసిరారు. కారును కూడా ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ జయరాం ప్రసాద్, సీఐలు బాలకృష్ణ, సమీవుల్లా, జయకుమారులు సిబ్బందితో అక్కడకు వెళ్లి దాడులకు దిగుతున్న వారిని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చి మాట్లాడారు. కాగా పాతూరులో రథోత్సవం సందర్భంగా విధుల్లో ఉన్న విద్యుత్ ఉద్యోగులపై కొందరు వ్యక్తులు మద్యం మత్తులో దాడి చేశారు. జూనియర్ లైన్‌మాన్ మణికంఠ, సిబ్బంది శివలపై దాడి చేసి గాయపరిచారు. దీంతో విద్యుత్ ఉద్యోగులు ఆందోళన జరిపారు. పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కాగా తనపై దాడి చేసి రూ. 2 లక్షల విలువైన బంగారు గొలుసు, లాకెట్‌ను లాక్కెళ్లారని విద్యుత్ శివ చెబుతున్నారు. ఈ సంఘటనలపై పట్టణ పోలీస్‌స్టేషన్లో కేసులు నమోదయ్యాయి.



గొడవలో ధ్వంసమైన కారు

# దర్గా అభివృద్ధికి లక్షమందితో వినతులు

**నెల్లూరు ఏప్రిల్ 12, ప్రభాతవార్త-టౌన్:** ప్రఖ్యాతిగాంచిన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని బారా షాహిద్ దర్గా అభివృద్ధికి గతంలో ఇచ్చిన హామీల మేరకు జగన్ నిధులు విడుదల చేయాలని కోరుతూ లక్షమందితో వివిధ రూపాల్లో వినతులకి మెసేజ్‌ల ఉద్యమాన్ని చేపట్టనున్నామని నెల్లూరు రూరల్ నియోజకవర్గ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బారాషాహిద్ దర్గా అభివృద్ధి కోసం నెలరోజుల్లో ఫోన్లతో టెక్స్ట్, వాట్సాప్, పోస్టు కార్డుల ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయం, సీఎం కార్యదర్శి ధనుంజయరెడ్డి ఫోన్‌కు మేసేజ్‌లు పెట్టించే పోరాటానికి నేటి నుండి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన వెల్లడించారు. బారాషాహిద్ దర్గా అభివృద్ధి కోసం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, దివంగత నేత ఆనం.వివేకానందరెడ్డి, మాజీమంత్రి పొంగూరు.నారాయణ, మాజీ మేయర్ అబ్దుల్‌అజీజ్‌లు దర్గాకి తమ వంతు తోడ్పాటు అందించారన్నారు. గత ఏడాది ఆగస్టు 8న రూ.15కోట్లుతో దర్గా అభివృద్ధికి సీఎం ఒక జీవోని కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. అయితే 9నెలలు గడచినా ఆర్థికశాఖ నుండి అనుమతి ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. పవిత్ర బారాషాహిద్ దర్గా అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా, అందమైన సుందరమైన మసీదు నిర్మాణానికి ఆర్థిక అనుమతి కోసం సీఎం దగ్గర నుండి అధికారుల దాక చెప్పులు అరిగేలా తిరిగానని తెలిపారు. దర్గా అభివృద్ధి కోసం ఎట్టి పరిస్థితుల్లో వెనుకడుగు వెయ్యబోమని ఎంత వరకైనా పోరాటానికి సిద్ధంగా ఉన్నానని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# దుష్టశక్తుల పన్నాగాలు అడ్డుకోవాలి
## -2024లోనూ మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలి :లక్ష్మీపార్వతి



**తిరుమల,ఏప్రిల్ 12 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రాన్ని నాశనం చేయాలని కంకణం కట్టుకుని ప్రతిపక్షాలు లేనిపోని అభాండాలు ప్రచారం చేస్తున్నాయని, దుష్టశక్తుల పన్నాగాలు అడ్డుకునే శక్తిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఇవ్వమని కోరానని తెలుగుసంస్కృత అకాడమీ ఛైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి తెలిపారు. నాలుగుసంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని పేదప్రజలకు సంక్షేమ పథకాలు అమలుచేస్తూ, వారి కుటుంబాల్లో సంతోషం చూస్తున్నారని అన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న జగన్‌పై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు ప్రజలు నమ్మడంలేదన్నారు. రానున్న రోజుల్లో ఇంకా మరిన్ని పథకాలు ప్రజలకు అందించే స్థాయికి జగన్ ఎదగడానికి 2024లో మళ్ళీ ఆయన ముఖ్యమంత్రి కావాలని తిరుమల శ్రీవేంకటేశ్వరుని ప్రార్థించానని తెలిపారు. రాష్ట్రప్రజలు అన్ని వర్గాల వాళ్ళు సంతోషంగా ఉన్నారని లక్ష్మీపార్వతి చెప్పారు. ఎన్నికల్లో నేను పోటీ చేయనని, గతంలోనే జగన్ పోటీ గురించి అడిగినా తాను విముఖత వ్యక్తం చేశానన్నారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శన సమయంలో శ్రీవేంకటేశ్వరస్వామిని ఆమె దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రామరాజ్యంలా జగన్ పాలన - పేదల బాగోగు కోసం సిఎం జగన్ అహర్నిశలు శ్రమిస్తున్నారు
## ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

**చిన్నమండెం, ఏప్రిల్ 12ప్రభాతవార్త:** రామ రాజ్యంలా జగన్‌పాలన సాగుతోందని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం చిన్నమండెం మండలం దేవగుడిపల్లె గ్రామంలోని రాజీవ్ కాలనీ, హరిజనవాడ, జల్లావాండ్లపల్లె, కొండమూలలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వంలో జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డితో కలసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, ప్రజా సమస్యలపై ఆరా తీస్తూ, పలకరిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడున్నర ఏళ్లలో మిగిలిపోయే సువర్ణఘట్టాన్ని సిఎం జగన్ ఆవిష్కరించారన్నారు. అర్హతే ఆధారంగా ప్రజల చెంతకే సంక్షేమం, అభివృద్ధి పథకాలను అందిస్తున్నారన్నారు. జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డి మాట్లాడుతూ జనరంజకంగా జగన్‌పాలన సాగుతోందన్నారు. అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందుతున్నా యన్నారు. దేవగుడిపల్లె కాలనీలో శ్మశాన వాటిక నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ అమృతమ్మ, బాబురెడ్డి, భాస్కర్‌రెడ్డి, జయశంకర్ రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సోమిరెడ్డి

# అరాచకాలకు మారుపేరు జగన్

**నెల్లూరు ఏప్రిల్ 12, ప్రభాతవార్త-వైద్యం** అరాచకాలకు మారుపేరు జగన్ అని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించాడు. బుధవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సోమిరెడ్డి పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఇంతవరకు ఎవరు కూడా పిర్యాదు చేయలేదని, మరి సీఐడీ పోలీసులు ఎందుకు రామోజీరావుని అరెస్టు చేయాలని చూస్తున్నారో అర్థం కావడంలేదన్నారు. వైసీపీ సర్పంచ్‌లు ఒక సభ పెట్టుకుని పంచాయతీలకి నిధులను ప్రభుత్వం లాగేసుకుంటున్నారని కనీసం మా అవయవాలను అమ్ముకునేందుకు అనుమతి కావాలని కోరుతున్నారని సోమిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉందాని చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. కాంట్రాక్టర్లు ఈఎంసీని కలిసి మార్చి ఎడింగ్ పూర్తి అయినా కొంతలో కొంతైనా మేము చేసిన పనులకు నగదు చెల్లింపులు చెయ్యాలని కోరారన్నారు. జగన్ ప్రభుత్వాన్ని రోడ్డు మీద పెట్టేశాడని ధ్వజమెత్తారు. సీఎఫ్ఎంఎస్-1 సిస్టమ్ తెచ్చింది చంద్రబాబునాయుడని ఆయన గుర్తుచేశారు. ఏ కాంట్రాక్టర్ అయితే మొదటసారి వర్క్ పూర్తిచేసి కంప్యూటర్లో ఎంటర్ చేస్తారో వారికి తొలిప్రాధాన్యతను ఇచ్చి తక్షణమే వారికి ఆ బిల్లులను టీడీపీ హయాంలో అందచేసేవారన్నారు. మార్చి ఎండింగ్‌లోపు బిల్లులను అందచేసేవారన్నారు. నేడు సిస్టమ్‌లోనే కాంట్రాక్టర్ పనులు పూర్తి చేసినట్లు అప్‌లోడ్ కాకపోతే, పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఎలా ఇస్తారని సోమిరెడ్డి ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితులు చూస్తూంటే సీఎం ఏమి చేస్తున్నాడో అర్థం కావడంలేదని చంద్రమోహన్ మండిపడ్డారు. వాస్తవాలు రాస్తే కక్షసాధింపులు చేపడతారాని ఆయన ప్రశ్నించారు. టీడీపీ ప్రతికైన చైతన్య రథంకి దానికి నోటీసులు ఇవ్వడం నియంత పాలనను తలపిస్తోందన్నారు. ఏపీ చరిత్రలో ఇలా నీచంగా ప్రవర్తించే సీఎంని ఇప్పటి వరకు ప్రజలు చూడలేదని, ఇకపై చూడబోరన్నారు. త్వరలోనే జగన్‌కి ప్రజలు తగిన బుద్ధి చెప్పనున్నారన్నారు. ఈ సమావేశంలో సోమిరెడ్డితోపాటు బొమ్మి.సురేంద్ర పాల్గొన్నారు.

## చిరుతపులి మృతి , నిబంధనల మేరకు ఖననం చేసిన అటవీ అధికారులు

**కర్నూలు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** శ్రీశైలం అటవీ రేంజ్‌లో ఒక చిరుత పులి మృతి. చిరుత మృతి పట్ల ప్రస్తుతానికి ఎలాంటి అనుమానాలు లేవు. కేవలం డిహైడ్రేషన్ కారణంగానే కేవలం చిరుత మృతి చెంది ఉంటుందని అంచనా. వివరాలు ఇలా ఉన్నాయి శ్రీశైలం అటవీ రేంజ్ పరిధిలో పెచ్చెరువు తూర్పు బీట్ దయ్యాలమడుగు ప్రదేశంలో మంగళవారం చిరుత పులి మృతదేహాన్ని గిరిజనులు గుర్తించారు. ఆ మేరకు అటవీ సిబ్బందికి సమాచారం అందించారు. టైగర్ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ అధికారులు చకచకా ముందుకు కదిలారు. ఆ మేరకు నిబంధనల మేరకు ఒక కమిటీని ఏర్పాటు చేసి చిరుత మృతదేహాన్ని పరిశీలించడంతోపాటు... సమీప ప్రదేశాలలో వేట జరిగిందా అన్న కోణంలో గాలింపు చేపట్టారు. చిరుతకు ఉచ్చు బిగించిన గాయాలు గాని, బుల్లెట్ల గాయాలు గాని ఎలాంటివి కనిపించలేదు. దీంతో చిరుత మృతికి గల కారణాలు తెలియ రాలేదు. అనంతరం పశు వైద్యాధికారులను పిలిపించి చిరుత పులికి పోస్టుమార్టం చేయించారు. శరీరంలోని కొన్ని అవయవాలకు సంబంధించిన నమూనాలు సేకరించారు. వాటిని లాబోరేటరీకి పంపించారు. నివేదికల మేరకు చిరుత మృతికి గల కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. పోస్టుమార్టం అనంతరం చిరుతను కమిటీ సభ్యుల సమక్షంలో ఫారెస్ట్ అధికారులు ఖననం చేశారు. అయితే స్థానికుల అభిప్రాయం ఇలా ఉంది. టైగర్ జోన్ ఏర్పాటు చేసినప్పటికీ పులులకు సంబంధించి అటవీ అధికారులు రక్షణ చర్యలు చేపట్టడంలో విఫలమవుతున్నారన్నారు. చాలా పులులు టైగర్ ప్రాజెక్టు రేంజ్ నుంచి తరచుగా బయటకు వస్తున్నాయని.. వాటికి ఆహారము, నీటి కొరత ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ముఖ్యంగా పులుల సంరక్షణకు సంబంధించి అటవీ అధికారులు సరైన చర్యలు చేపట్టడం లేదని, దీంతో తరచుగా పులులు మృత్యువాత పడుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా పులులు చనిపోవడం వాటికి సంబంధించి నివేదికలు తయారు చేసి రికార్డులలో రాయడం తప్ప ప్రాణాపాయంలో ఉన్న ఒక్క పులిని కూడా ఫారెస్ట్ అధికారులు సంరక్షించిన దాఖలాలు లేవని తెలుస్తోంది. ఇప్పటికైనా అటవీ అధికారులు పులుల సంరక్షణ విషయంలో చిత్తశుద్ధి కనపరచాల్సిన అవసరం ఉంది.

## టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమం

**విశాఖపట్నం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త** టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ముఖ్యఅతిధిగా బాలరాజు పరిశీలనలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గడప గడపకు జగనన్నే నీవే మా నమ్మకం కార్యక్రమం భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం గల ఆనందపురం గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వై విసుబ్బారెడ్డి, ముత్తంశెట్టి శ్రీనివాసరావుయ గడప గడపకు వెళ్ళి లబ్దిదారులను కలిసి నాలుగు ఏళ్ళలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై అవగాహన కల్పిస్తూ జగనన్నే అందించిన కిట్టును అనుసరిస్తూ ఆయన పాలన కోసం అడిగి తెలుసుకున్నారు. ఆయన పాలనపై మహిళలు చాలా సంతృప్తితో సంతోషంగా ఉన్నామని ప్రభుత్వ కార్యాలయాలకు కాళ్ళు అరిగేలా తిరిగకుండా నేరుగా వాలంటీర్లు ఇంటికి వస్తున్నారని అందుకు చాలా సంతోషంగా వుందన్నారు. గత కాలంలో నాయకులు సిఫారు స్లు గాని ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా గడప వద్దకే అందిస్తున్నారని మళ్ళీ జగనే రావాలి కావాలని కోరడంతో గడప గడపలో ప్రజలు నుంచి వస్తున్న మంచి స్పందనకు వారి నీరజనం పడుతున్నారని వైసీపీ శ్రేణులు ఆనందంతో సంతోషం వ్యక్తం చేశారు.

ఇటువంటి ప్రచారాన్ని ప్రజల వద్దకు వెళ్లి అడుగుతున్న నేపధ్యంలో ప్రతిపక్షాలు

అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు పార్టీ నాయకులు నేటి ప్రభుత్వం దగ్గరగా వుండాలని వారి సాదకబాధకాలను అవగాహన చేసుకుంటూ అర్హులైన వారికి జగనన్న సంక్షేమ పథకాలు అందేలా చేయడం ఈ ప్రభుత్వ లక్ష్యంగా వివరిస్తున్నామని తెలిపారు.

## చర్మకారుడికి గొడుగు పంపిణీ

**తెనాలి, ఏఫ్రియల్ 12, ప్రభాత వార్త :** స్థానిక శివాజీచౌక్‌లో ఎండనక, వాననక రోడ్డు ప్రక్కన కూర్చుని చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగించే చర్మకారుడు ఇబ్బందులను గుర్తించి సత్యం, శివం సుందరం సామాజిక సేవా కేంద్రం వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్ చర్మకారుడికి గొడుగును అందజేశారు. నటరాజ్ జ్యూయలర్స్ అదినేత కొత్తమాసు కుమార్ శివకుమార్ సేవా దృక్ఫదాన్ని అభినందించారు. 2500లు విలువ చేసే గొడుగును అందించడంలో సహకరించిన వారికి తన్నీరు శంకర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలేపాటి హేమకుమార్, రవికుమార్, ముద్దాబత్తుని రమణయ్య, చుక్కా భానుప్రసాద్, అడపా సంతప్‌రాయుడు తదితరులున్నారు.

## విద్యార్థులకు రాగి జావ అందజేసేందుకు గ్లాసులు పంపిణీ



**కొల్లిపర,ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** విద్యార్థులకు రాగి జావ పంపిణీ నిమిత్తం ప్రభుత్వం గ్లాసులు కూడా అందజేసిందని ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్ రమేష్ చెప్పారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర మండల విద్యావనరుల కేంద్రంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులకు గ్లాసులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. మండలంలో రాగి జావ పంపిణీకి 2 వేల 740 గ్లాసులు వచ్చాయని వాటిని ప్రధానోపాధ్యాయులకు అందజేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రధానోపాధ్యాయులు, విద్యావనరుల కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పిస్తాం..గృహ నిర్మాణాలు చేపట్టండి

**మండల ప్రత్యేక అధికారి కృష్ణారావు**



**కొల్లిపర,ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** ప్రభుత్వం జగనన్నకాలనీల్లో అనేక మౌళిక వసతులు కల్పిస్తుందని, కాబట్టి స్థలాలు పొందిన లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణాలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి కృష్ణారావు అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ గృహాలు నిర్మించుకున్న వెంటనే ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తుందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగించుకోవాలన్నారు. అధికారులు కూడా జగనన్నకాలనీల్లో గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, ఈఓపిఆర్‌డి సమతావాణి, డిఆర్‌డిఏ ఏపిఎం ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# మత్తుపై ఉక్కుపాదం

## మాదక ద్రవ్యాల అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు - రైలు, బస్‌స్టేషన్‌ల వద్ద గట్టి నిఘా - రాష్ట్రంలో 15 మాదక ద్రవ్యాల విమోచన కేంద్రాలు : సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మత్తు,మాదక ద్రవ్యాల రవాణా,అక్రమ విక్రయాల నియంత్రణపై ఏపీ ప్రభుత్వం దృష్టిని పెట్టింది. వీటి వాడకం దారులకు ఆ అలవాటు నుంచి విముక్తిని కలిగించే దిశలో కార్యచరణ చేపట్టింది. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల,గంజాయి విముక్త రాష్ట్రంగా రూపొందించాలన్న సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా ప్రభుత ్వం చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి సూచనలను అనుసరించి విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్, ఇతర సాంకేతిక కళాశాలల దగ్గర ప్రత్యేకంగా నిఘాను పెట్టారు. మత్తు,మాదక ద్రవ్యాలకు యువత బానిసలు కాకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన విమోచన కేంద్రాలను కచ్చితంగా పనిచేసే దిశలో చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని మత్తు పదార్ధాల ఉత్పాదక,రవాణా కేంద్రంగా విపక్షాలు చేస్తున్న విషప్రచారాలను తిప్పికొట్టండని సీఎం జగన్ ఆదేశించారు. మత్తు మాదక ద్రవ్యాల సరఫరా, ఉతా ్పదక శకులను ఉక్కుపాదంతో అణచివేయాలని ఆదేశించారు. సమాచారశాఖ అధికారుల నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి పలు మార్గదర్శకాలు జారీ చేసారు. అన్ని కీలక నగరాల్లో, పట్టణాల్లో డ్రగ్స్, గంజాయి వాడకం దారులను, వారికి వాటిని సరఫరా చేసే వారిపై ఏపీ ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుంది. ఇందు కోసం ప్రత్యేక చట్టాలను చేపట్టేందుకు చర్యలు చేపట్టింది. అంతేకాకుండా పలు అనుమానిత ప్రాంతాల్లో నిఘా పెట్టింది. జాతీయరహదారులపైన, రాష్ట్ర అంతర్గత దారుల్లో వెళ్ళే సరుకు రవాణా వాహనాలపైన దృష్టిపెట్టింది. ఆర్టీసీ బస్ స్టేషన్లు, రైల్వే స్టేషనుల్లోను రహస్య నిఘా ఏర్పాటు చేసింది. గంజాయి పెంపక ప్రదేశాల్లో మెరుపుదాడులను నిర్వహించి వాటిని తొలిగిస్తోంది. అంతే కాకుండా లిక్విడ్ గంజాయి తయారీ కేంద్రాలను తొలిగించేందుకు చర్యలు చేపట్టింది మాదక ద్రవ్యాల విమోచక కేంద్రాలను విజయనగరం, విశాఖపట్టణం, పాడేరు, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, శ్రీకాకుళంతిరుపతిల్లోని జీజీహెచ్‌లో వీటిని ఏర్పాటు చేసారు. గుర్తించిన డ్రగ్స్ వాడకం దారులను ఇక్కడ చేర్పించే దిశగా ప్రభుత ్వం చర్యలు తీసుకకుంటుంది.. మాదక ద్రవా ్యలకు అలవాటు పడిన వారిని సాధారణ జీవన విధానంలోకి తీసుకునిరావాలన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను క్రియాశీలకంగా అమలు చేయాలని అధికారులకు సీఎం జగన్ మార్గదర్శనం చేసారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 15 మాదక ద్రవ్య విమోచనా కేం ద్రాలు సాధిస్తున్న ఫలితాలపై సంబంధింత అధికారుల నుంచి ఆయన కీలక సమాచారాని ్న తీసుకున్నారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల రవాణను నియం త్రించడంతో పాటు, వీటికి ఆకర్షితులైన యువతను సామాన్యజీవితంలోకి తీసుకుని రావాలనా ్నరు. అందుకు అనుగుణంగా వారికి తగిన వైద ్యం, అవగాహన కల్పించడం అవసరమన్నారు. మత్తు పదార్ధాలు, మాదక ద్రవ్యాల విమోచకచర్యల విషయంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. మత్తు పద్దార్ధాల ఉత్పత్తి, రవాణా తదితరంశాలను తీవ్రంగా పరిగణించాలన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా. విక్రయంపై పోలీసులు, ఎక్సైజ్‌శాఖ పూర్తి స్థాయిలో నిఘాను అమలు చేయాలన్నారు. యువత మత్తు పదార్ధాలు,, మాదక ద్రవ్యాలకు బారిన పడుతున్న పరిస్థితులపై అప్రమత్తంగా వ్యవహరించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆయా శాఖల ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన అంశాలపై పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా విద్యాసంస్థలో డ్రగ్స్ వాడకం సమాచారం వస్తే స్పందించాలన్నారు. వెంటనే ఆ కాలేజి, విశ్వవిద్యాలయాన్ని మ్యాపింగ్ చేయాలన్నారు. విద్యాసంస్థల్లో మాదక ద్రవా ్యల ఆనవాళ్ళు ఉండకూడదన్నారు, పోలీసులు ఈ విషయాన్ని సవాల్‌గా స్వీకరించాలన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఏ కాలేజీలోనైనా డ్రగ్స్‌కు సంబంధించిన ఉదాంతాలు కన్పిస్తే. అక్కడ ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. అనుమానమున్న ప్రాంతాల్లో నిఘా పెంచి అక్రమరవాణాకు అడ్డకట్ట వేస్తోంది.

# 14న చంద్రబాబు నూజివీడు రాక



ఇన్‌చార్జ్ ముద్దరబోయినతో చేతులు కలిపిన రెబల్ గంగాధరరావు

**నూజివీడు, ఏప్రియల్ 12, ప్రభాతవార్త :** టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 14న శుక్రవారం ఏలూరు జిల్లా నూజివీడు రానున్నారు. నూజివీడు పట్టణంలోని చిన్నగాంధీ బొమ్మ సెంటర్‌లో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో రోడ్‌షో బహిరంగ సభలో పాల్గొంటారు. ఉమ్మడి కృష్ణాజిల్లా ఎన్‌టి రామారావు స్వగ్రామం నిమ్మకూరులో ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల్లో పాల్గొంటారు. గుడివాడ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చర్యలు అనంతరం సాయంత్రం 3 గంటలకు నూజివీడు రానున్నారు. టిడిపి తరపున పోటీ చేసేందుకు ప్రస్తుత నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావుతో పాటు ముసునూరు మండలం చింతపల్లి గ్రామానికి చెందిన మరో అభ్యర్థి పర్వతనేని గంగాధరరావు పోటీపడుతున్నారు. గత 6 నెలలుగా గంగాధరరావు నియోజకవర్గంలో వ్యక్తిగతంగా పట్టు పెంచుకునేందుకు తనదైన శైలిలో ముందుకు వెళుతున్నారు. నూజివీడు నియోజకవర్గంలో బిసి సామాజిక వర్గం ఎక్కువ బిసి అభ్యర్థికి టిడిపి తరపున సీటు ఇస్తే బిసిలు ఆ అభ్యర్థికి ఓట్లు వేస్తారనే ఆలోచనతో గత 3 పర్యాయాలుగా బిసి అభ్యర్థి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అధిష్టానం సీటు కేటాయించింది. కాని నియోజకవర్గంలో టిడిపిలో వర్గపోరు అధికంగా ఉండటంతో వైసిపి అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు సునాయాసంగా విజయం సాధిస్తున్నారు. ప్రస్తుతం ఇన్‌చార్జ్ ఇన్నప్పటికి ఆయన సంబందం లేకుండా కొంతమంది నాయకులు లోకేష్‌బాబు ఆశీస్సులు తమకు ఉన్నాయని ఈ సీటు ముద్దరబోయినకు రాదని, తాము సూచించినవారికే వస్తుందని ప్రచారం నిర్వహిస్తున్నారు. టిడిపి ఆవిర్భావం నుండి నియోజకవర్గ ప్రజలు టిడిపికే బ్రహ్మరథం పట్టారు. ఎక్కువ పర్యాయాలు టిడిపి అభ్యర్థులే విజయం సాధించారు. మాజీ మంత్రి పి పుల్లారావు మంగళవారం నూజివీడు వచ్చిన సందర్భంగా పర్వతనేని గంగాధరరావు ముద్దరబోయిన వెంకటేశ్వరరావును కలిసి ఉండాలని, పార్టీని గెలిపించాలని కోరారు. పార్టీ విజయానికి కృషి చేస్తామని మాజీ మంత్రి ముందు అన్నారు. నూజివీడు నియోజకవర్గం టిడిపిలో అంతర్గత విభేధాలకు చెక్‌పెట్టినట్లుగా నిర్ణయం. ముద్దరబోయిన వెంకటేశ్వరరావు గత కొన్నేళ్లుగా పార్టీ అభివృద్ధికి, కార్యకర్తలకు వెనుదన్నుగా నిలిచారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికి నాయకులకు కార్యకర్తలకు నిరుత్సాహం లేకుండా హై కమాండ్ ఆదేశాల మేరకు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. చంద్రబాబు బహిరంగ సభను జయప్రదం చేసేందుకు గంగాధరరావు, వెంకటేశ్వరరావులు చేతులు కలిపారు. దీనివల్ల శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టిడిపిలో వర్గ విభేధాలు సమసిపోయి కలిసినట్లుగా పనిచేస్తే రాబోయే 2024 ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టిక్కెట్లు

**- ఎన్నికల రణరంగానికి నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలి - జగ్గంపేట నుండి చంటిబాబే పోటీ - రీజనల్ కోఆర్డినేటర్ మిథున్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బోస్**



**గండేపల్లి, ఏప్రిల్ 12, (ప్రభాతవార్త):** వచ్చే ఎన్నికలలో సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టికెట ్లను కేటాయిసు ్తన్నట్లు ఇప్పటినుండి నాయకులు, కార్యకర్తలు ఎన్నికల రణరంగానికి సిద్ధం కావాలని ఉభయ గోదావరి జిల్లా ్లల రీజనల్ కోఆర్డినేటర్ పెద్ది రెడ్డి మిథున్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. జగ్గంపేటలోని వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, వాలంటీర్లతో ఏర్పాటు చేసిన సమావేశం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మిథున్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జిలుగా ఎమ్మెల్యేలు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని వారికి వచ్చే ఎన్నికల్లో సీట్లు కేటాయించేలా జగనన్న చూస్తున్నారని అన్నారు. ప్రతీ ఒక్కరూ పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయంతో చూస్తూ విజయానికి బాటలు వేయాలని సూచించారు. పార్టీలో అంతర్గత కలహాలు లేకుండా ప్రతీ ఒక్కరూ సమన్వయంతో మెలగాలని బోస్ సూచించారు. మిథున్ రెడ్డి జగ్గంపేట టికెట్ చంటిబాబుకే ఇస్తారని చెప్పడంతో కార్యకర్తలు, నాయకులు హర్షధ్వానాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, మాజీ మంత్రి కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు కురసాల కన్నబాబు, ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, పెద్దాపురం ఇంచార్జ్ దవులూరి దొరబాబు, గృహ సారథుల జిల్లా ఇంచార్జ్ ప్రతాపరెడ్డి, నియోజకవర్గంలోని ఎంపిపిలు, జడ్పీటిసిలు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, వార్డు సభ్యులు, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సంకల్పంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి



**కొల్లిపర,ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** స్వచ్ఛ సంకల్పంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సచివాలయ సిబ్బందికి జగనన్న స్వచ్ఛ సంకల్పంపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చిన అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛ సంకల్పంను అత్యంత ప్రాధాన్యత కార్యక్రమంగా పరిగణించి ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. గ్రామాల పరిశుభ్రతే జగనన్న స్వచ్ఛ సంకల్పం ధ్యేయమన్నారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి సమతావాణి, పరిపాలనాధికారి చంద్రమోహన్, సీనియర్ అసిస్టెంట్ భీమవరపు మధుసూధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ భద్రతా సూచనలు పాటించండి

**- సమస్యలపై 1912 కు కాల్ చేయండి**

**-ఎలక్ట్రికల్ సేఫ్టీ డైరెక్టర్, చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ జి.విజయలక్ష్మి**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి విద్యుత్ భద్రతా సూచనలను తప్పనిసరిగా



పాటించాలని ఎలక్ట్రికల్ సేఫ్టీ డైరెక్టర్, చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్‌పెక్టర్ జి. విజయలక్ష్మి సిబ్బందిని కోరారు. బుధవారం స్థానిక ఎపిఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో విద్యుత్ భద్రత-ప్రమాదాల నివారణ అంశంపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నివారణపై వినియోగదారులకు అవగాహనను పెంపొందించేందుకు విద్యుత్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. గృహాల్లో విద్యుత్ వైరింగ్ కోసం నాణ్యమైన పరికరాలను వినియోగించాలని, అలాగే నిష్ణాతులైన ఎలక్ట్రీషియన్లతో వైరింగ్ పనులు చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఎస్పీడిసిఎల్ పూర్వ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి. గోపాల్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విద్యుత్ సిబ్బంది స్తంభాలను ఏర్పాటు చేసే సందర్భాల్లో భద్రతా చర్యలను తు.చ తప్పకుండా పాటించే విధంగా అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే విద్యుత్ లైన్లను ఎప్పటికప్పుడు సరిచేయడం, విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు తొలగించడం, తదితర చర్యల ద్వారా విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చున్నారు. అనంతరం టెక్నికల్ అండ్ హెచ్‌ఆర్‌డి డైరెక్టర్ వి.ఎన్. సుబ్బరాజు, ప్రాజెక్ట్స్ డైరెక్టర్ కె. శివప్రసాద్‌రెడ్డి, డైరెక్టర్ జయభారత్‌రావులు మాట్లాడుతూ విద్యుత్ భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా విద్యుత్ లైన్లు వేలాడుతుండటం, లైన్లు తెగిపోవడం, విద్యుత్ స్తంభాలు దెబ్బతినడం వంటి అంశాలను వినియోగదారులు గుర్తించినట్లయితే వెంటనే 1912 నెంబరుకు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. తద్వారా విద్యుత్ సిబ్బంది అప్రమత్తమై ప్రమాదాలను నివారించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీడిసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్లు డివి. చలపతి, కె. గురవయ్య, పి. అయూబ్‌ఖాన్, జనరల్ మేనేజర్లు జానకిరామ్, రామచంద్రరావు, పద్మ, సూపరింటెండింగ్ ఇంజనీర్లు కృష్ణారెడ్డి, ఉమాపతి, సురేంద్ర, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే అత్యంత పెద్ద విద్యాకేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఏప్రిల్12, ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యంత పెద్ద విద్యాకేంద్రం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాల ప్లాటినమ్ జూబ్లీ ఈయర్ ఉత్సవాలను, కళాశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన మూడు బ్లాకులను బుధవారం ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రాధాన్యత్తో కూడిన విద్యాకేంద్రం ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. మూడు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 20 స్వయం ప్రతిపత్తి ఉన్నత విద్యాసంస్థలు, 25 రాష్ట్ర యూనివర్శిటీలున్నాయన్నారు. నాలుగు డీమ్డ్ విశ్వవిద్యాలయాలు, అయిదు ప్రైవేటు విశ్వవిద్యాలయాలున్నాయన్నారు. ఇంకా అనేక ఉన్నత విద్యాసంస్థలు తమ రాష్ట్రంలో ఉన్నాయన్నారు. వీటితో రాష్ట్రం విద్యారంగంలో దేశంలోనే అగ్రగామిగా అవతరించిందన్నారు. కురుపాంలో గిరిజన ఇంజినీరింగ కళాశాల, విజయనగరంల జెఎన్‌టీయు- గురజాడ. ఒంగోలని ఆంధ్రకేసరీ విశ్వవిద్యాలయాలు. కడపలోని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ విశ్వవిద్యాలయి. క్లస్టర్ విశ్వవిద్యాలయాలను తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పుడున్న వైద్యకళాశాలలకు తోడుగా 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు జరుగుతుందన్నారు. తదా ్వరా సమాజంలోని అన్న వర్గాలకు వారికి. ప్రధానంగా పేదలకు వైద్య, విద్య అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఏపీ పునర్వవస్ధీకరణ చట్టం, 2014 నిబంధనల ప్రకారం రాష్ట్ర విభజన తరువాత తిరుపతి ఐఐటి. తాడేపల్లిగూడెం ఐఐఎం, విశాఖ ఐఐఎం వంటి జాతీయ ప్రాముఖ్యత కలిగిన అనేక విద్యాసంస్థలను ఏరా ్పటు చేసేందుకు కేంద్రప్రభుత్వం తమకు సహకరించిందన్నారు. మనిషి జీవితంలో విద్య అత్యంత ప్రాధాన్యత్తో కూడిందన్నారు. ప్రతి పేదవానికి విద్యావకాశాలు అందాల్సిన అవసరం ఉందన్నారు. విద్యపరంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచే విధంగా తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని వివరించారు. విద్యావంతులు దేశ, రాష్ట్రాభ్యున్నతికి సహకరించాలనా ్నరు. లయోలా కళాశాల ప్లాటినమ్ జూబ్లీ ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో తాను పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఏపీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబుతో ఎందరో జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు కలిగిన విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, మేథావులు, ఆర్థికవేత్తలను ఈ కళాశాల తీర్చిదిద్దిందన్నారు. కళాశాల పూర్వ, ప్రస్తుత సీనియర్ అధ్యాపకులను ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఈ సభా వేదికపై సత్కరించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు మెడల్స్ అందించారు. లయోలా కళాశాల నిర్వాహక కమిటీ ప్రతినిధులు, కళాశాల ప్రధానాచార్యులు, అధ్యాపకులు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను ఈ సభావేదికపై ఘనంగా సత్కరించారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా పనితీరు ఉండాలి

**కలెక్టర్ హరినారాయణన్**

**తిరుమల,ఏప్రిల్ 12 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం ప్రజలకు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందేలా తనవంతు కృషి చేస్తానని నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. నెల్లూరు జిల్లాకలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత బుధవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## రైతులకు ప్రభుత్వం మంచి చేస్తోంది -వ్యవసాయకార్పోరేషన్ ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 12 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలుచేయడంతో రైతులు సంతోషంగా ఉన్నారని వ్యవసాయ కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి తెలిపారు. రైతులకు మరిన్ని పథకాలు అ వ ం ల ం జ ర ం గ ం త ం న్నా య ం న్నా ర ం. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శన సమయంలో ఆయన కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## శివయ్యను తాకిన సూర్యభగవానుని కిరణాలు

**కందుకూరు(నెల్లూరు),ఏప్రిల్12, ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కందుకూరు పట్టణంలోని స్కందపురి సోమేశ్వరాలయంలో బుధవారం ఒక అద్భుతం చోటుచేసుకుంది. ఆలయ గర్భగుడిలోని శివలింగానికి సూర్యభగవానుని కిరణాలు తాకాయి. శ్రీ శోభకృతనామ సంవత్సరం ఉత్తరాయణం, వసంతరుతువు, చైత్రమాసం, కృష్ణపక్షం, అందునా సప్తమి రోజు కావడం విశేషం. ఉదయం అమృత గడియల్లో శివలింగాన్ని సూర్యభగ వానుని కిరణాలు తాకడం గొప్ప విశేషమని పూజారులు పేర్కొన్నారు. ఈ దృశ్యాన్ని చూసిన భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## కాటేజీ డొనేషన్‌కు భారీ విరాళం

**తిరుమల,ఏప్రిల్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తులకు వసతి కోసం నిర్మించే కాటేజీ దొనేషన్ క్రింద తమిళనాడు చెన్నైకి చెందిన జీ స్క్వేర్ సంస్థ భారీ విరాళం ప్రకటించింది. కాటేజీ డొనేషన్ పథకం క్రింద 25.77కోట్ల రూపాయలు రికార్డుస్థాయిలో విరాళాలు ప్రకటించింది. తిరుమలలో హెచ్‌విడిసి కాటేజీల నిర్మాణం చేపట్టి ఆ కాటేజీలను టిటిడికి అందించనుంది. ఇందులో ఒక గదిని దాతకు కేటాయిస్తారు.





# సూర్య ఔట్.. రహానె ఇన్!

## ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్ జట్టుకు కసరత్తులు

**న్యూఢిల్లీ:** పేలవమైన ఫామ్‌తో ఫాన్స్‌ను, బిసిసిఐ అంచనాలను తల్లకిందులు చేస్తున్న సూర్యకుమార్‌యాదవ్‌కు ఈసారి ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ టోర్నీలో అవకాశం ఛాన్స్ కొనితెచ్చుకున్నాడని తెలుస్తోంది. పేలవమైన బ్యాటింగ్‌తో తీవ్రమైన ఒత్తిడితో సతమతం అవుతున్నట్లు కనిపిస్తోంది. అంతేకాకుండా నాలుగుసార్లు గోల్డెన్ డక్‌గా వెనుదిరగడాన్ని బిసిసిఐ తీవ్రంగాపరిగణిస్తోంది. ఈనేపథ్యంలోనే వరల్డ్‌టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌కు గాయంతో స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ దూరం కావడంతో ఆతనిస్థానంలో సూర్య తుదిజట్టులో ప్లేస్ దక్కించుకుంటాడని అందరూ అంచనావేసారు.
అయితే పేలవమైన ఫామ్‌తో ఆతడిని సెలక్టర్లు పక్కనపెట్టే అవకాశం లేకపోలేదు. ఇక వెటరన్ బ్యాటర్ అజింక్యా రహానె చెన్నై సూపర్‌కింగ్స్ తరపున చెలరేగుతుండటంతో ఆతడిని మళ్లీ జట్టులోకి తీసుకుంటారని అంచనా. బ్యాకప్‌గా తెలుగు ఆటగాడు హనుమ విహారీపేరుపరిశీ లస్తున్నారు. ఛతేశ్వర్‌పుజారా తన వైస్‌కెప్టెన్సీని నిలబెట్టుకోగలడని వాదనలున్నాయి. జస్‌ప్రీత్‌బుమ్రా, రిషబ్‌పంత్‌లు జట్టుకు దూరం అయిన క్రమంలో పుజారా వైస్‌గా జట్టులో ఉంటాడని బిసిసిఐ అధికారులు చెపుతున్నారు. సూర్యను పక్కనపెడతారని ఇప్పుడే చెప్పలేమని, సెలక్టర్లదే తుదినిర్ణయమని చెపుతున్నారు. 15 మంది ఆటగాల్లతోకూడిన జట్టుతోపాటు ఇద్దరురిజర్వ్‌ప్లేయర్లను మాత్రమే డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం ఎంపికచేయాల్సి ఉంటుంది. జట్టులో పెద్దగా మార్పులుండే అవకాశం లేదు. మయాంక్, సర్ఫరాజ్, అజింకాయ రహానె అద్భుతంగా రాణించినా ఎవరిని ఆడించాల న్నది సెలక్టర్లనిర్ణయం అని బిసిసిఐ అధికారి చెప్పారు. ఐసిసి డెడ్‌లైన్‌ప్రకారంమే ఏడో తేదీలోపు జట్లనుప్రకటించాలి.
మార్పులుచేర్పులకు మే 22వరకూ అవకాశం ఉంది. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆడిన జట్టునే బిసిసిఐ దాదాపు కొనసాగిస్తుంది. ఐపిఎల్ సీజన్‌ముగిసిన వెంటనే టీమిండియా ఇంగ్లండ్ వెళుతుంది. లండన్‌లోని ఓవల్‌వేదికగాజరిగే ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ఫైన ల్‌లో ఆస్ట్రేలియాతోభారత్‌తలపడుతుంది. తుదిజట్టు అంచనాగా రోహిత్‌శర్మ, కెఎల్‌రా హుల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, శుభ్‌మన్‌గిల్, రవీంద్రజడేజా, శ్రీకర్‌భరత్, అక్షర్‌ప టేల్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌సిరాజ్, మహ్మద్‌షమీ, ఉమేష్‌యాదవ్, ఇషాన్‌కిషన్, జయదేవ్‌ఉనద్కత్, సూర్యకుమార్‌యాదవ్/హనుమ విహారిలు ఉంటారని అంచనా.

## పేసర్లకు తరచూ గాయాలేంటి?

### మాజీ చీఫ్‌కోచ్ రవిశాస్త్రి



**న్యూఢిల్లీ:** టీమిండియా పేసర్లపై మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసాడు. వరుసగా గాయాల పాలుకావడం సరైన పద్ధతి కాదన్నాడు. గత సెప్టెంబరునుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు దూరం అయిన జస్‌ప్రీత్‌బుమ్రా ఐపిఎల్ 16వ సీజన్లోనూ ఆడటంలేదు. చెన్నై జట్టు సూపర్ ఫాస్ట్‌బౌలర్ దీపక్‌చాహర్‌కూడా గాయంతో దూరం అయ్యాడు. భారత పేస్‌దళం తరచూ గాయాలు పాలుకావడం భవిష్యత్తులో తీవ్ర ప్రభావం చూపుతుందని రవిశాస్త్రి అన్నాడు. బిసిసిఐ, ఐపిఎల్‌ఫ్రాంచైజీలు తప్పనిసరిగా దృష్టిసారించాలనిసూచించారు. లేకపోతే ఇరువురికీ నష్టమని అన్నాడు. గడచిన మూడునాలుగేళ్లుగా కొంతమంద ఇజాతీయ క్రికెట్ అకాడమీలో శాశ్వత నివాసితులుగా ఉన్నారని, వారికి త్వరలోనే రెసిడెంట్‌పర్మిట్‌కూడా వస్తుందేమోనని ఛలోక్తులు విసిరాడు. ఇది భారత క్రికెట్‌కు మంచిది కాదని, వరుసగా గాయపడుతుంటే ఎక్కువ క్రికెట్ ఆడటం కష్టం అన్నాడు. కనీసం నాలుగు మ్యాచ్లఉ కూడా ఆడలేకపోతే ఎన్సీఎకు వెళ్లి లాభం ఏమిటన్నాడు. ఐపిఎల్‌లోనూ గాయాల బెడద ఎక్కువైందని దీనివల్ల అందరికీ నష్టంచేకూరుతుందని, ప్రతిమూడు మ్యా చ్‌లకు ఎన్‌సిఎకువెళ్లి వస్తుంటే ఇంకేం ఆడతారని ప్రశ్నించాడు. బౌలర్లు ఫిట్‌గా ఉన్నట్లు భావిస్తేనే ఆడాలని, లేనిపక్షంలో జట్టుకు, బిసిసిఐ, ఫ్రాంచైజీలకు తీవ్ర నిరాశను కలిగిస్తుందని రవిశాస్త్రి అన్నాడు.

## ఓటమిలోనూ డేవిడ్ వార్నర్ అరుదైన రికార్డు



**న్యూఢిల్లీ:** ముంబయి ఇండియన్స్‌తో ఢిల్లీస్టేడియంలోజరిగిన మ్యాచ్‌లో ఢిల్లీకేపిటల్స్ ఓటమి పాలయినప్పటికీ కెప్టెన్ డేవిడ్ వార్నర్ అరుదైన రికార్డుసాధించాడు. ఐపిఎల్‌లో మొత్తం 600 ఫోర్లు బాదిన రికార్డుసాధించాడు. ముంబయి ఇండియన్స్‌పై మ్యాచ్‌లో 47 బంతుల్లో ఆరుఫోర్లతో 51 పరుగులుచేసాడు ఈ ఆరు ఫోర్లతో ఆతడు 600 బౌండరీల మార్క్‌ను దాటేసాడు. ఐపిఎల్‌మ్యాచ్‌ల్లో ఇప్పటివరకూ ఆతడు చేసిన బౌండరీలసంఖ్య 604కు చేరింది. అక్కడితో ఆగేది కాదని కూడా ఆతడు చెపుతున్నాడు. ముున్ముందు మరిన్న భౌండరీలు కురిపిస్తాడని ఫ్యాన్స్ జోస్యం చెపుతున్నారు. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరును ఢీకొట్టాల్సి ఉంది. ఢిల్లీకేపిటల్స్‌కు పరాజయాల బాట పట్టిన నేపథ్యంలో ఈమ్యాచ్ అటు ఆర్సీబీకి కూడా అత్యంతకీలకమైనదే. తొలిమ్యాచ్‌లో గెలిచిన తర్వాత ఆర్సీబీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలయింది. ఈమ్యాచ్‌ను గెలిచి తీరాల్సిన పరిస్థితిలో ఉంది. ఢిల్లీకిప్రతిష్టాత్మకమైనదే. నాలుగు మ్యాచ్‌లు ఆడినా ఇంకా ఢిల్లీజట్టు బోణీకొట్టలేదు. దీనికితోడు కెప్టెన్సీ తీసుకున్నాక వార్నర్ మ్యాచ్ గెలవాల్సిన అవసరం కూడా ఎంతో ఉంది.




## మీరు కర్మను నమ్మితే మేం శర్మను నమ్మాం!

### ఆర్సీబీపై ముంబయి ఫ్రాంచైజీ ట్వీట్ వైరల్

**ముంబయి:** ఢిల్లీకేపిటల్స్‌పై ముంబయి ఇండియన్స్ విజయం సాధించి ఐపిఎల్ 16వ సీజన్లఓ తొలి విజయం నమోదుచేసింది. మ్యాచ్ గెలిచాక స్వయంగా ముంబయి ఫ్రాంచైజీ తన ట్విట్టర్‌లోఆర్సీబీని ట్రోల్‌చేస్తూ ఒక పోస్టు పెట్టింది. మీరు కర్మను నమ్ముకున్నారు. మేం మాత్రం శర్మని నమ్మాం అని ట్వీట్‌చేసింది. ముంబయి ఇండియన్స్ ఇంత ఆవేశంగా పోస్టుచేయడానికి వెనుక ఒక కారణం కూడా లేకపోలేదు. సీజన్‌లో తొలిమ్యాచ్ ఆర్సీబీతో ఆడింది. ఆమ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ 8 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. కోహ్లీ డుప్లెసిస్‌లు చెలరేగడంతో ఆర్సీబి 172 పరుగుల లక్ష్యాన్ని 17 ఓవర్లలోనే అందుకుంది. ఈమ్యాచ్‌ఆర్సీబీ హోంగ్రౌండ్ బెంగళూరులోజరిగింది. మ్యాచ్‌లో అభిమానులు హద్దుమీరి ప్రవర్తించారు. ముంబయి ఇండియన్స్ ఇన్నింగ్ సమయంలో రోహిత్ బ్యాటింగ్‌చేస్తుంటే రోహిత్ వడాపావ్ అంటూ హేళనచేసారు. పలు మార్లు ముంబయి ఆటగాల్లను కించపరిచేలా నినాదాలుచేసారు. ఇవన్నీ ముంబయి ఫ్రాంచైజీకి నచ్చలేదు. తాజాగా ముంబయి గెలవడంతో ఫ్రాంచైజీ ఆర్సీబీకి వార్నింగ్ ఇస్తూ ఈపోస్టుపెట్టింది. ముంబయి ఇండియన్స్‌పై గెలిచిన ఆర్సీబీ తర్వాత వరసగా రెండుమ్యాచ్లట్ల ఓడింది. ఇకలక్నోతో జరిగిన మ్యాచ్‌లో అయితేఆర్సీబీ ఓడిన తీరు అందరికి తెలిసిందే. చివరి ఓవర్‌వరకూ థ్రిల్లింగ్‌గా సాగి మ్యాచ్‌లో ఆర్సీబీ ఓటమి పాలయింది. మొదట నికొలస్‌పూరన్, మార్కస్ స్టొయినిస్‌లు ఆర్సీబీనుంచి మ్యా చ్‌నులాగేసుకునే విధంగా ఆడారు. చివరి ఓవర్‌లో ఆర్సీబీ పుంజుకుంది. కర్మఫలితం ఇలాగే రాసి ఉంటే ఓటమిని మాత్రం ఎవరూ తప్పించలేదు. ఆరోజు లక్నోచేతిలో ఆర్సీబీ ఓడిపోవాలని రాసి ఉన్నట్లుంది. ఇక హర్షల్‌పటేల్‌వేసిన చివరి ఓవర్‌లో రెండు వికెట్లు పడినప్పటికీ మన్కడింగ్‌చేసినప్పటికీఆర్సీబీకి కలిసి రాలేదు. అందుకే మ్యాచ్ ఓడిపోయింది. అందులోభాగంగానే ముంబయి ఇండియన్స్ ఈరోజు ఆర్సీబీని హెచ్చరిస్తూ తనశైలిలో ట్వీట్‌చేసింది. ఇపుడు ఈ ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది.

## ఆరు ఇన్నింగ్స్‌లో నాలుగుసార్లు డకౌట్

### నిరాశపరుస్తున్న సూర్య ఫామ్



**ముంబయి:** టి20ల్లో అత్యధిక పరుగులుచేసిన ఆటగాడిగానిలిచిన సూర్యకుమార్ యాదవ్ ఐసిసి ర్యాంకింగ్స్‌లోకూడా టాప్‌లో ఉన్నాడు. కానీ 2023లో సీన్‌పూర్తిగా రివర్స్ అయింది. ఎవరూ ఊహించనిరీతిలో ఆరు ఇన్నింగ్స్‌లోసూర్య నాలుగుసార్లు గోల్డెన్‌డక్‌గా పెవిలియన్‌చేరాడు. ఆస్ట్రేలియాతోజరిగిన మూడు వన్డేల్లో వరుసగా గోల్డెన్‌డక్ అయిన సూర్య తనకు ఎంతో ఇష్టమైన టి20 ఫార్మాట్‌లో సత్తా చాటతాడని అందరూ భావించారు. కానీ ఐపిఎల్ తొలిమ్యాచ్‌లో ఆర్సీబీపై 15 పరుగులుచేసిన సూర్యచెన్నైతో జరిగిన మ్యాచ్‌లో ఒక్కపరుగు మాత్రమేచేసి ఔట్ అయ్యాడు. ఢిల్లీఓజరిగినమ్యాచ్‌లో ఎదుర్కొన్న తొలిబంతికే మిస్టర్ 360 ఔట్ అయ్యాడు. ఒకప్పుడు జట్టును ఒంటిచేత్తో గెలిపించిన సూర్య పేలవమైన రీతిలో ఐట్ అవుతుండటం ఫ్యాన్స్‌నునిరాశపరుస్తోంది. వరుసగా విఫలం అవుతున్న సూర్యకు మాజీక్రికెటర్లు అండగా ఉన్నారు. ఢిల్లీ, ముంబై మ్యాచ్ తర్వాత ఢిల్లీక్యాపిటల్స్‌కోచ్ రిక్కీపాంటింగ్ సూర్యతో మాట్లాడాడు. భారత వరల్డ్‌కప్‌జట్టులో సూర్యకు స్థానం కల్పించాలని పాంటింగ్‌సూచించాడు. ఢిల్లీతోమ్యాచ్‌లోమూడు వికెట్లు తీసి ముంబయి విజయంలో కీలకపాత్రపోషించిన పియూష్‌చావ్లా సైతం సూర్యకు అండగా నిలిచాడు. సూర్య మళ్లీ టచ్‌లోకి రావడానికి పెద్ద సమయం పట్టదన్నాడు. సూర్య ఫామ్ మాకు ఎప్పటికీ ఆందోళనకరంకాదు. ఈ ఫార్మాట్‌లో మళ్లీ లయను అందుకోడానికి పది బంతులు చాలు. నాలుగు ఫోర్లు కొడితేచాలు ఫామ్‌లోకి వస్తాం. సూర్య ఫస్ట్‌బాల్‌కే ఔట్ అయ్యాడు. కొన్నిసార్లు జరుగుతుంది. సూర్యకు విశ్వాసం మెండు. ఆతడు ఫామ్‌లోకిరావడానికి పదిబంతులు చాలు అని చావ్లా అన్నాడు. టీమిండియా మాజీ కోచ్‌కూడా సూర్యకు అండగా నిలిచాడు. త్వరలోనే ఛాన్సులు అందుకుంటాడని, ఇది టి20 క్రికెట్ అయిన ఆకుదురుకో డానికి కొంతసమయం తీసుకో అని రవిశాస్త్రి సలహా ఇచ్చాడు.

## వాణిజ్యం

## బులియన్ మార్కెట్ కళకళ



**ముంబై, ఏప్రిల్ 12:** బులియన్ మార్కెట్లో ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్న విషయం విదితమే. తాజాగా బంగారం, వెండి ధరలు పెరిగాయి. బుధవారం దేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.300 పెరిగి హైదరాబాద్‌లో రూ.55,700లుగా ఉండగా, 24 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.330 పెరిగి రూ.60,760గా ఉంది. వెండి కిలో రూ.80,400లుగా ఉంది. అదేవిధంగా కిలో వెండి ధర కూడా రూ.300 మేర పెరిగి రూ.76,600లుగా కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,850గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.60,910గా ఉంది. కిలో వెండి రూ.76,600లుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10గ్రాముల బంగారంధర రూ.55,700లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.60,760లుగా ఉంది. వెండి కిలోకు రూ.76,600. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 56,300లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.61,420లుగా ఉంది. కిలో వెండి ధర రూ.80,400లుగా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.56,300, 24 క్యారెట్లు రూ.60,760లుగా ఉండగా, కిలో వెండి ధర రూ.76,600లుగా కొనసాగుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,750, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.60,810లుగా ఉంది. కిలో వెండి ధర రూ.80,400లుగా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,700, 24 క్యారెట్లు 10 గ్రాములు రూ.60,760గా ఉండగా, కిలో వెండి ధర రూ.80,400లుగా ఉంది. విశాఖపట్నంలో22 క్యారెట్ల బంగారం ధర రూ.55,700, 24 క్యారెట్లు 10 గ్రాములు రూ.60,760గా ఉండగా, కిలోవెండి ధర రూ. 80,400లుగా ఉంది.

## ఎంఅండ్ఎం మాజీ చైర్మన్ కన్నుమూత


**ముంబై, ఏప్రిల్ 12:** మహీంద్రా అండ్ మహీంద్రా ఎమెరిటస్ చైర్మన్ కేషుబ్ మహీంద్రా (99)బుధవారం కన్నుమూశారు. ఇన్‌స్పేస్ చైర్మన్ పవన్ కె.గోయెంకా తన ట్విట్టర్ ద్వారా ఈ విషయాన్ని ధృవీకరించారు. పారిశ్రామిక ప్రపంచం నేడు అత్యంత ఉన్నతమైన వ్యక్తిని కోల్పోయింది. వ్యాపారం, ఆర్థిక శాస్త్రం, సామాజిక విషయాల్లో స్ఫూర్తి దాయకమైన వ్యక్తి అంటూ సంతాపాన్ని ప్రకటించారు. 1947లో మహీంద్రా గ్రూప్‌లో చేరిన కేషుబ్ 48 సంవత్సరాల పాటు కంపెనీకి చైర్మన్‌గా నాయకత్వం వహించారు. కేషుబ్ మహీంద్రా పరోపకారి. దేశంలో నైతిక సంస్థలను నిర్మించడంలో దోహదపడ్డారు. అనేక



ప్రతిష్టాత్మక సంస్థలు, కమిటీల్లో భాగమై తన వంతు సేవలను అందించారు. కంపెనీ లా అండ్ ఎంఆర్‌టిపిపై సచార్ కమిషన్, పరిశ్రమల సెంట్రల్ అడ్వైజరీ కౌన్సిల్ వంటి కమిటీల్లో పనిచేయడానికి ఆయనను ప్రభుత్వం నియమించింది. 2004-2012 మధ్య కాలంలో న్యూఢిల్లీలోని వాణిజ్యం అండ్ పరిశ్రమల ప్రధాన మంత్రి మండలిలో సభ్యుడిగా ఉన్నారు. ఆయన సెయిల్, టాటా స్టీల్, టాటా కెమికల్స్, ఇండియన్ హోటల్స్, ఐఎఫ్‌సి, ఐసిఐసిఐతో సహా ప్రైవేట్ అండ్ పబ్లిక్ డొమైన్‌లో అనేక బోర్డులు, కౌన్సిల్‌లలో కూడా పనిచేశారు. పరిశ్రమకు చేసిన కృషిని గుర్తించిన ఫ్రెంచ్ ప్రభుత్వం 1987లో అవార్డుతో సత్కరించింది. ప్రస్తుత ఎంఅండ్ఎం చైర్మన్ ఆనంద్ మహీంద్రాకి మేనమామ కేషుబ్. తన తండ్రి స్థాపించిన మహీంద్రా గ్రూప్‌లో 1963 నుంచి 2012 వరకు చైర్మన్‌గా విశేష సేవలందించారు. ఆయన పదవీ విరమణ తర్వాత, వారసుడిగా మేనల్లుడు ఆనంద్ మహీంద్రాను గ్రూప్ చైర్మన్‌గా ఎంపికయ్యారు.

## ఇన్వెస్టర్లకు ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి గైడ్‌లైన్స్

**ముంబై, ఏప్రిల్ 12:** దేశంలోని యువ ఎంటర్ ప్రెన్యూర్స్, స్టార్టప్ వ్యవస్థాపకులతో ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి తన అనుభవాలను పంచుకుంటారు. దీనికి తోడు విద్యార్థులతో కూడా కలుస్తుంటారు. ఈ క్రమంలో వారికి కొన్ని చిట్కాలు, సూచనలు ఇస్తుంటారు. కంపెనీల వ్యవస్థాపకులకు ఇటీవల ఎఆర్ నారాయణ మూర్తి ఒక విలువైన సలహాను ఇచ్చారు. వ్యాపార ఆలోచనలో వైఫల్యాలను ప్రారంభంలోనే గుర్తించడం చాలా ముఖ్యమని అన్నారు. ఎల్లప్పుడూ ఒకే ఆలోచనకు అతుక్కుని ఉండకూడదని నొక్కి చెప్పారు. స్నాప్‌డీల్ సహ వ్యవస్థాపకుడు కునాల్ బహ్ల్ మాట్లాడుతూ, వ్యవస్థాపకులు తమ ఆలోచనలో 'నిర్మాణ బలహీనత' అని కనుగొంటే, ఆ ఆలోచనను వదులుకోవాల్సిన సమయం ఆసన్నమైందని గుర్తించాలని అన్నారు. అయితే దానిని ఎప్పుడు వదులుకోవాలి లేదా ఎలాంటి పరిస్థితుల్లో పోరాడాలనేది ఎలా నిర్ణయించుకోవాలని కునాల్ ప్రశ్నించారు. దీనికి బదులిస్తూ నారాయణ మూర్తి 1976లో సాఫ్ట్రానిక్స్ అనే కంపెనీని స్థాపించిన సమయాన్ని గుర్తుచేసుకున్నారు.



సాఫ్ట్రానిక్స్‌లో తన వైఫల్యానికి కారణాలను, తొమ్మిది నెలల్లో దానిని ఎందుకు మూసేసిన కాలానికి వెళ్లారు. ఆ సమయంలో దేశంలో ఐటి సర్వీసెస్ మార్కెట్ లేదని తాను గుర్తించానని గ్రహించినట్లు మూర్తి తెలిపారు. చాలా తక్కువ మంది వద్ద, కొన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద కంప్యూటర్లు ఉండడం అదుకు కారణమని వెల్లడించారు.

## పెరిగిన విమాన ప్రయాణికుల రద్దీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** గత ఆర్థిక సంవత్సరంలో దేశీయ విమానయాన పరిశ్రమ రికవరీ బాటలో పయనించిందని ప్రముఖ పరిశోధనా సంస్థ ఇక్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. గత యేడాది 60 శాతం వృద్ధితో పరిశ్రమలో ప్రయాణికుల రద్దీ 13.60 కోట్లకు పెరిగింది. అయినప్పటికీ, 14.15 కోట్లతో కరోనాకు ముందు నాటి కంటే 4శాతం కంటే తక్కువగా ఉందిన ఇక్రా వెల్లడించింది. ఇక్రా తాజా గణాంకాల ప్రకారం, గత యేడాది మార్చితో ముగిసిన సంవత్సరంలో మొత్తం 8.52 కోట్ల మంది ప్రయాణికులు దేశీయ రూట్లలో ప్రయాణించారని భారత విమానయాన సంస్థలు తెలిపాయి. అలాగే ఈ యేడాది మార్చిలో దేశీయ విమాన ప్రయాణికుల రద్దీ 1.30 కోట్లుగా ఉంది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే ఇది 22శాతం అధికమని ఇక్రా వైస్ ప్రెసిడెంట్ సుప్రియో బెనర్జీ చెప్పారు. దేశీయ విమానయాన ప్రయాణికుల రద్దీ విషయంలో పరిశ్రమ మెరుగైన వృద్ధిని చూసినప్పటికీ, ఏవియేషన్ టర్బైన్ ఇంధనం ధరలుపెరగడం, అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి మారకం బలహీనపడడం వంటి సవాళ్లు పరిశ్రమను వెంటాడుతున్నాయని ఇక్రా అభిప్రాయపడింది. తమ ఇన్‌పుట్ ఖర్చుల పెరుగుదలకు అనుగుణంగా ఛార్జీల పెంపు ఉండేలా విమానయాన సంస్థలు చేస్తున్న ప్రయత్నాలు లాభదాయకతను పెంచేందుకు దోహదపడవచ్చని సుప్రియో బెనర్జీ పేర్కొన్నారు.

## గీతా గోపీనాథ్‌తో నిర్మలా సీతారామన్ భేటీ

**వాషింగ్టన్, ఏప్రిల్ 12:** అమెరికా పర్యటనలో ఉన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఐఎంఎఫ్ ప్రపంచబ్యాంకు వార్షిక సదస్సులో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పెరుగుతున్న వడ్డీరేట్లు, పెరిగిన రుణాలు, ఆర్థిక రంగానికి ఉన్న ప్రతికూల పరిస్థితులు, ద్రవ్యోల్బణం, భౌగోళిక, రాజకీయ అంశాలు, చైనాలో ఆర్థిక క్షీణత వంటి అంశాలపై చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ఐఎంఎఫ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథ్‌తో సీతారామన్ మంగళవారం భేటీఅయ్యారు. ఈ భేటీలో రుణ సమస్యలు, ఇతర అంశాలపై చర్చించారు. ఆర్థిక మంత్రితో మంచి చర్చలు జరిగాయి. జి20కి ప్రాతినిధ్యం వహిసుతన్న భారతదేశం రుణ సమస్యలు, క్రిప్టో సంబంధిత సవాళ్లపై పురోగతిని సాధిస్తోంది అని గోపీనాథ్ ట్వీట్ చేశారు.



## ఆండ్రాయిడ్ యూజర్లకు కొత్త ఫీచర్

**ముంబై, ఏప్రిల్ 12:** ఆండ్రాయిడ్ పరికరాల కోసం గూగుల్ సరికొత్త ఫీచర్‌ను తీసుకొస్తోంది. ఫోన్లలో స్టోరేజ్ సమస్యకు పరిష్కారంగా 'ఆటో ఆర్కైవ్' అనే ఫీచర్‌ను తీసుకొస్తున్నట్లు తన బ్లాగ్ పోస్ట్‌లో గూగుల్ పేర్కొంది. ఈ ఫీచర్ వల్ల యూజర్లకు సంబంధించిన ఎలాంటి డేటా తొలగిపోదు. ఇది కేవలం తక్కువగా వాడిన యాప్‌ల డేటాను మాత్రమే ఆర్కైవ్ చేస్తుంది. ఆ యాప్‌లకు సంబంధించిన క్లౌడ్ ఐకాన్ ఫోన్‌లలో అలాగే ఉంటుంది. ఆటో ఆర్కైవ్ అనేది యాప్‌ను పూర్తిగా అన్‌ఇన్‌స్టాల్ చేయాల్సిన అవసరం లేకుండానే ఆండ్రాయిడ్ యూజర్లు తమ ఫోన్లు, ఇతర పరికరాల్లో స్టోరేజ్ స్పేస్‌ను ఖాళీ చేయడానికి రూపొందించిన కొత్త ఫీచర్. ఈ ఫీచర్‌ను యూజర్లు ఎంచుకుంటే వారి ఫోన్లు, ఇతర ఆండ్రాయిడ్ పరికరాల్లో



తక్కువగా వినియోగించే యాప్‌లు పాక్షికంగా తొలగిపోతాయి. దీంతో ఈ మేరకు స్టోరేజ్ స్పేస్ ఖాళీ అవుతుంది. అయితే తమకు సంబంధించిన ముఖ్యమైన డేటా తొలగిపోతుందని యూజర్లు కంగారు పడాల్సిన పనిలేదు. యూజర్ల డేటా, పాక్షికంగా తొలగించిన యాప్ ఐకాన్‌లు కూడా ఫోన్‌లో అలాగే ఉంటాయి. కాబట్టి ఒకవేళ యూజర్లు తొలగించిన యాప్‌ను మళ్లీ ఉపయోగించాలనుకున్నప్పుడు దాన్ని మరోసారి డౌన్‌లోడ్ చేసుకుని ఎక్కడి నుంచి యాప్ డేటా తొలగిపోయిందో తిరిగి అక్కడి నుంచి కొనసాగించవచ్చు. అయితే ఆ యాప్ గూగుల్ ప్లేస్టోర్ అందుబాటులో ఉన్నంతవరకే.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఎనిమిదో రోజూ లాభాల్లోనే ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ఔషధ, ఆరోగ్య సంరక్షణ




రంగ షేర్లు రాణించాయి. ఉదయం సెన్సెక్స్ 60,180.20 వద్ద లాభాల్లో ప్రారంభమై, చివరికి 235.05 పాయింట్లు పెరిగి 60,392.77 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,759.55 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 90.10 పాయింట్లు పెరిగి 17,812.40 పాయింట్ల వద్ద నిలిచింది. ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి, టిసిఎస్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎస్‌బిఐ, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, ఎల్‌అండ్‌టి, భారతీఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మ్యాక్స్ హెల్త్‌కేర్ లిమిటెడ్ షేరు బుధవారం 5.87 శాతం పెరిగివ రూ.477.35 వద్ద నిలిచింది. నెస్లే ఇండియా 10 రూపాయల ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై 27 రూపాయల మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. దీంతో ఈ షేరు 1.09 శాతం క్షీణించి 19,460 రూపాయల వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14